# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 10

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 10:1 ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులతో యుద్ధముచేయగా ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులయెదుట నిలువలేక పారిపోయి హతులై గిల్బోవ పర్వతమందు పడిరి.

1dina 10:1 philishteeyulu iSraayaeleeyulatO yuddhamuchaeyagaa iSraayaeleeyulu philishteeyulayeduTa niluvalaeka paaripOyi hatulai gilbOva parvatamaMdu paDiri.

1దిన 10:2 ఫిలిష్తీయులు సౌలును అతని కుమారులను తరిమి సౌలు కుమారులైన యోనాతానును, అబీనాదాబును మల్కీషూవను హతముచేసిరి.

1dina 10:2 philishteeyulu saulunu atani kumaarulanu tarimi saulu kumaarulaina yOnaataanunu, abeenaadaabunu malkeeshoovanu hatamuchaesiri.

1దిన 10:3 యుద్ధములో సౌలు ఓడిపోవుచుండెను. అతడు అంబులు వేయువారి కంటబడి వారిచేత బహు గాయములనొందెను.

1dina 10:3 yuddhamulO saulu ODipOvuchuMDenu. ataDu aMbulu vaeyuvaari kaMTabaDi vaarichaeta bahu gaayamulanoMdenu.

1దిన 10:4 అప్పుడు సౌలుఈ సున్నతిలేని జనులు వచ్చి నాకు మానభంగము చేయకుండ నీవు నీ కత్తిదూసి నన్ను పొడిచివేయుమని తన ఆయుధములను మోయువానితోననగా, వాడు బహుగా భయపడి ఆలాగు చేయుటకు ఒప్పలేదు గనుక సౌలు తన కత్తిమీదపడెను.

1dina 10:4 appuDu sauluee sunnatilaeni janulu vachchi naaku maanabhaMgamu chaeyakuMDa neevu nee kattidoosi nannu poDichivaeyumani tana aayudhamulanu mOyuvaanitOnanagaa, vaaDu bahugaa bhayapaDi aalaagu chaeyuTaku oppalaedu ganuka saulu tana kattimeedapaDenu.

1దిన 10:5 సౌలు చనిపోయెనని ఆయుధములను మోయువాడు తెలిసికొని తానును కత్తిని పట్టుకొని దానిమీదపడి చచ్చెను.

1dina 10:5 saulu chanipOyenani aayudhamulanu mOyuvaaDu telisikoni taanunu kattini paTTukoni daanimeedapaDi chachchenu.

1దిన 10:6 ఆ ప్రకారమే సౌలును అతని ముగ్గురు కుమారులును చచ్చిరి. మరియు అతని యింటివారందరును చచ్చిరి.

1dina 10:6 aa prakaaramae saulunu atani mugguru kumaarulunu chachchiri. mariyu atani yiMTivaaraMdarunu chachchiri.

1దిన 10:7 జనులు పారిపోయిరనియు, సౌలును అతని కుమారులును చనిపోయిరనియు, లోయలోని ఇశ్రాయేలీయులందరు తెలిసికొని తమ పట్టణములు విడిచి పారిపోగా ఫిలిష్తీయులు వచ్చి వాటిలో కాపురముండిరి.

1dina 10:7 janulu paaripOyiraniyu, saulunu atani kumaarulunu chanipOyiraniyu, lOyalOni iSraayaeleeyulaMdaru telisikoni tama paTTaNamulu viDichi paaripOgaa philishteeyulu vachchi vaaTilO kaapuramuMDiri.

1దిన 10:8 హతులైనవారిని దోచుకొనుటకై ఫిలిష్తీయులు మరునాడు వచ్చినప్పుడు వారు సౌలును అతని కుమారులును గిల్బోవ పర్వతమందు చచ్చి పడియుండుట చూచి

1dina 10:8 hatulainavaarini dOchukonuTakai philishteeyulu marunaaDu vachchinappuDu vaaru saulunu atani kumaarulunu gilbOva parvatamaMdu chachchi paDiyuMDuTa choochi

1దిన 10:9 అతని కవచమును దోచుకొని, అతని తలను అతని ఆయుధములను తీసికొనిపోయి ఫిలిష్తీయుల దేశమంతట వాటిని త్రిప్పి, జరిగినదానిని విగ్రహములకును జనులకును చాటించిరి.

1dina 10:9 atani kavachamunu dOchukoni, atani talanu atani aayudhamulanu teesikonipOyi philishteeyula daeSamaMtaTa vaaTini trippi, jariginadaanini vigrahamulakunu janulakunu chaaTiMchiri.

1దిన 10:10 వారు అతని ఆయుధములను తమ దేవుని గుడిలో పెట్టి అతని తలను దాగోను గుడిలో తగిలించిరి.

1dina 10:10 vaaru atani aayudhamulanu tama daevuni guDilO peTTi atani talanu daagOnu guDilO tagiliMchiri.

1దిన 10:11 ఫిలిష్తీయులు సౌలునకు చేసినదంతయు యాబేష్గిలాదువారు వినినప్పుడు పరాక్రమశాలులైన వారందరును లేచిపోయి,

1dina 10:11 philishteeyulu saulunaku chaesinadaMtayu yaabaeshgilaaduvaaru vininappuDu paraakramaSaalulaina vaaraMdarunu laechipOyi,

1దిన 10:12 సౌలు శవమును అతని కుమారుల శవములను తీసికొని యాబేషునకువచ్చి వారి యెముకలను యాబేషునందలి సింధూరవృక్షము క్రింద పాతిపెట్టి యేడుదినములు ఉపవాసముండిరి.

1dina 10:12 saulu Savamunu atani kumaarula Savamulanu teesikoni yaabaeshunakuvachchi vaari yemukalanu yaabaeshunaMdali

siMdooravRkshamu kriMda paatipeTTi yaeDudinamulu upavaasamuMDiri.

1దిన 10:13 ఈ ప్రకారము యెహోవా ఆజ్ఞ గైకొనక ఆయన దృష్టి యెదుట ద్రోహము చేసినందుకును, యెహోవాయొద్ద విచారణచేయక కర్ణపిశాచములయొద్ద విచారణచేయుదానిని వెదకినందుకును సౌలు హతమాయెను.

1dina 10:13 ee prakaaramu yehOvaa aaj~na gaikonaka aayana dRshTi yeduTa drOhamu chaesinaMdukunu, yehOvaayodda vichaaraNachaeyaka karNapiSaachamulayodda vichaaraNachaeyudaanini vedakinaMdukunu saulu hatamaayenu.

1దిన 10:14 అందునిమిత్తము యెహోవా అతనికి మరణశిక్ష విధించి రాజ్యమును యెష్షయి కుమారుడైన దావీదు వశము చేసెను.

1dina 10:14 aMdunimittamu yehOvaa ataniki maraNaSiksha vidhiMchi raajyamunu yeshshayi kumaaruDaina daaveedu vaSamu chaesenu.

BIBLE Nestam
*Disciples of JESUS*

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 11

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 11:1 అప్పుడు ఇశ్రాయేలీయులందరును హెబ్రోనులోనుండు దావీదునొద్దకు కూడి వచ్చి చిత్తగించుము, మేము నీకు ఎముకనంటినవారము రక్తసంబంధులము.

1dina 11:1 appuDu iSraayaeleeyulaMdarunu hebrOnulOnuMDu daaveedunoddaku kooDi vachchi chittagiMchumu, maemu neeku emukanaMTinavaaramu raktasaMbaMdhulamu.

1దిన 11:2 ఇంతకుముందు సౌలు రాజైయున్నప్పుడు నీవు ఇశ్రాయేలీయులను నడిపించువాడవై యుంటివి నా జనులగు ఇశ్రాయేలీయులను నీవు ఏలి వారిమీద అధిపతిగా ఉందువని నీ దేవుడైన యెహోవా నీకు సెలవిచ్చెను అని మనవిచేసిరి.

1dina 11:2 iMtakumuMdu saulu raajaiyunnappuDu neevu iSraayaeleeyulanu naDipiMchuvaaDavai yuMTivi naa janulagu iSraayaeleeyulanu neevu aeli vaarimeeda adhipatigaa uMduvani nee daevuDaina yehOvaa neeku selavichchenu ani manavichaesiri.

1దిన 11:3 ఇశ్రాయేలీయుల పెద్దలందరును హెబ్రోనులోనున్న రాజు నొద్దకు రాగా దావీదు హెబ్రోనులో యెహోవా సన్నిధిని వారితో నిబంధనచేసెను; అప్పుడు వారు సమూయేలుద్వారా యెహోవా సెలవిచ్చిన ప్రకారము దావీదును ఇశ్రాయేలీయులమీద రాజుగా అభిషేకము చేసిరి.

1dina 11:3 iSraayaeleeyula peddalaMdarunu hebrOnulOnunna raaju noddaku raagaa daaveedu hebrOnulO yehOvaa sannidhini vaaritO nibaMdhanachaesenu; appuDu vaaru samooyaeludvaaraa yehOvaa selavichchina prakaaramu daaveedunu iSraayaeleeyulameeda raajugaa abhishaekamu chaesiri.

1దిన 11:4 తరువాత దావీదును ఇశ్రాయేలీయులందరును యెరూషలేమనబడిన యెబూసునకు పోయిరి; ఆ దేశవాసులైన యెబూసీయులు అచ్చట ఉండిరి.

1dina 11:4 taruvaata daaveedunu iSraayaeleeyulaMdarunu yerooshalaemanabaDina yeboosunaku pOyiri; aa daeSavaasulaina yebooseeyulu achchaTa uMDiri.

1దిన 11:5 అప్పుడు నీవు వీనియందు ప్రవేశింపకూడదని యెబూసు కాపురస్థులు దావీదుతో అనగా దావీదు దావీదు పట్టణమనబడిన సీయోను కోటను పట్టుకొనెను.

1dina 11:5 appuDu neevu veeniyaMdu pravaeSiMpakooDadani yeboosu kaapurasthulu daaveedutO anagaa daaveedu daaveedu paTTaNamanabaDina seeyOnu kOTanu paTTukonenu.

1దిన 11:6 ఎవడు మొదట యెబూసీయులను హతముచేయునో వాడు ముఖ్యుడును సైన్యాధిపతియునగునని దావీదు సెలవియ్యగా సెరూయా కుమారుడైన యోవాబు అందరికంటె ముందుగా ఎక్కి ఆ యాధిపత్యమును పొందెను.

1dina 11:6 evaDu modaTa yebooseeyulanu hatamuchaeyunO vaaDu mukhyuDunu sainyaadhipatiyunagunani daaveedu selaviyyagaa serooyaa kumaaruDaina yOvaabu aMdarikaMTe muMdugaa ekki aa yaadhipatyamunu poMdenu.

1దిన 11:7 తరువాత దావీదు ఆ కోటయందు నివాసము చేసినందున దానికి దావీదుపురమను పేరు కలిగెను.

1dina 11:7 taruvaata daaveedu aa kOTayaMdu nivaasamu chaesinaMduna daaniki daaveedupuramanu paeru kaligenu.

1దిన 11:8 దావీదు మిల్లో మొదలుకొని చుట్టును పట్టణమును కట్టించెను; యోవాబు పట్టణములో మిగిలిన భాగములను బాగుచేసెను.

1dina 11:8 daaveedu millO modalukoni chuTTunu paTTaNamunu kaTTiMchenu; yOvaabu paTTaNamulO migilina bhaagamulanu baaguchaesenu.

1దిన 11:9 సైన్యముల కధిపతియగు యెహోవా అతనికి తోడైయుండగా దావీదు ఈ ప్రకారము అంతకంతకు అధికుడగుచుండెను.

1dina 11:9 sainyamula kadhipatiyagu yehOvaa ataniki tODaiyuMDagaa daaveedu ee prakaaramu aMtakaMtaku adhikuDaguchuMDenu.

1దిన 11:10 ఇశ్రాయేలీయులకు యెహోవా సెలవిచ్చిన ప్రకారము దావీదును పట్టాభిషేకము చేయుటకై అతని రాజ్యమునందు అతనితోను ఇశ్రాయేలీయులందరితోను కూడి సహాయముచేసిన దావీదునొద్దనున్న పరాక్రమశాలులైన వారిలో ప్రధానులు వీరు.

1dina 11:10 iSraayaeleeyulaku yehOvaa selavichchina prakaaramu daaveedunu paTTaabhishaekamu chaeyuTakai atani raajyamunaMdu atanitOnu iSraayaeleeyulaMdaritOnu kooDi sahaayamuchaesina daaveedunoddanunna paraakramaSaalulaina vaarilO pradhaanulu veeru.

1దిన 11:11 దావీదు నొద్దనుండిన ఆ పరాక్రమశాలుల పట్టీలోనివారు ముప్పదిమంది; వారిలో హక్మోనీ కుమారుడైన యాషాబాము ముఖ్యుడు; ఇతడు ఒక యుద్ధమందు మూడు వందలమందిని చంపి వారిమీద ఈటె ఆడించినవాడు.

1dina 11:11 daaveedu noddanuMDina aa paraakramaSaalula paTTeelOnivaaru muppadimaMdi; vaarilO hakmOnee kumaaruDaina yaashaabaamu mukhyuDu; itaDu oka yuddhamaMdu mooDu vaMdalamaMdini chaMpi vaarimeeda eeTe aaDiMchinavaaDu.

1దిన 11:12 ఇతని తరువాతివాడు అహోహీయుడగు దోదోకుమారుడైన ఎలియాజరు; ఇతడు పరాక్రమశాలులని పేరుపొందిన ముగ్గురిలో ఒకడు.

1dina 11:12 itani taruvaativaaDu ahOheeyuDagu dOdOkumaaruDaina eliyaajaru; itaDu paraakramaSaalulani paerupoMdina muggurilO okaDu.

1దిన 11:13 ఫిలిష్తీయులు దానినిండ యవలుగల చేను ఉన్న పస్దమ్మీములో యుద్ధము చేయుటకై కూడిరాగా జనులు ఫిలిష్తీయులను చూచి పారిపోయినప్పుడు ఇతడు దావీదుతోకూడ అచ్చట ఉండెను.

1dina 11:13 philishteeyulu daaniniMDa yavalugala chaenu unna pasdammeemulO yuddhamu chaeyuTakai kooDiraagaa janulu philishteeyulanu choochi paaripOyinappuDu itaDu daaveedutOkooDa achchaTa uMDenu.

1దిన 11:14 వీరు ఆ చేనిలో నిలిచి దాని కాపాడి ఫిలిష్తీయులను హతముచేయగా యెహోవా జనులకు గొప్ప రక్షణ కలుగజేసెను.

1dina 11:14 veeru aa chaenilO nilichi daani kaapaaDi philishteeyulanu hatamuchaeyagaa yehOvaa janulaku goppa rakshaNa kalugajaesenu.

1దిన 11:15 ముప్పదిమంది పరాక్రమశాలులలో ముఖ్యులగు ఈ ముగ్గురు అదుల్లాము అను చట్టురాతికొండ గుహలోనుండు దావీదు నొద్దకు వచ్చిరి, ఫిలిష్తీయుల సమూహము రెఫాయీయుల లోయలో దిగియుండెను.

1dina 11:15 muppadimaMdi paraakramaSaalulalO mukhyulagu ee mugguru adullaamu anu chaTTuraatikoMDa guhalOnuMDu daaveedu noddaku vachchiri, philishteeyula samoohamu rephaayeeyula lOyalO digiyuMDenu.

1దిన 11:16 దావీదు మరుగు స్థలమందుండగా ఫిలిష్తీయుల దండు బేత్లెహేమునందుండెను.

1dina 11:16 daaveedu marugu sthalamaMduMDagaa philishteeyula daMDu baetlehaemunaMduMDenu.

1దిన 11:17 దావీదు ఆశపడి బేత్లెహేమునందలి ఊరి గవినియొద్ది బావినీళ్లు కొంచెము నాకు దాహమునకు ఎవడు తెచ్చియిచ్చునని అనగా

1dina 11:17 daaveedu aaSapaDi baetlehaemunaMdali oori gaviniyoddi baavineeLlu koMchemu naaku daahamunaku evaDu techchiyichchunani anagaa

1దిన 11:18 ఆ ముగ్గురును ఫిలిష్తీయుల దండులోనికి చొరబడిపోయి బేత్లెహేము ఊరి గవినియొద్ది బావినీళ్లు చేదుకొని దావీదునొద్దకు తీసికొనివచ్చిరి. అయితే దావీదు ఆ నీళ్లు త్రాగుటకు మనస్సులేక యెహోవాకు అర్పితముగా వాటిని పారబోసి

1dina 11:18 aa muggurunu philishteeyula daMDulOniki chorabaDipOyi baetlehaemu oori gaviniyoddi baavineeLlu chaedukoni daaveedunoddaku teesikonivachchiri. ayitae daaveedu aa neeLlu traaguTaku manassulaeka yehOvaaku arpitamugaa vaaTini paarabOsi

1దిన 11:19 నేను ఈలాగు చేయకుండ నా దేవుడు నన్ను కాచునుగాక; ప్రాణమునకు తెగించి యీ నీళ్లు తెచ్చిన యీ మనుష్యుల రక్తమును నేను త్రాగుదునా అని చెప్పి త్రాగకపోయెను; ఈ ముగ్గురు పరాక్రమశాలులు ఇట్టి పనులు చేసిరి.

1dina 11:19 naenu eelaagu chaeyakuMDa naa daevuDu nannu kaachunugaaka; praaNamunaku tegiMchi yee neeLlu techchina yee manushyula raktamunu naenu traagudunaa ani cheppi traagakapOyenu; ee mugguru paraakramaSaalulu iTTi panulu chaesiri.

1దిన 11:20 యోవాబు సహోదరుడైన అబీషై ముగ్గురిలో ప్రధానుడు; ఇతడు ఒక యుద్ధమందు మూడువందలమందిని హతముచేసి తన యీటె వారిమీద ఆడించినవాడై యీ ముగ్గురిలోను పేరుపొందిన వాడాయెను.

1dina 11:20 yOvaabu sahOdaruDaina abeeshai muggurilO pradhaanuDu; itaDu oka yuddhamaMdu mooDuvaMdalamaMdini hatamuchaesi tana yeeTe vaarimeeda aaDiMchinavaaDai yee muggurilOnu paerupoMdina vaaDaayenu.

1దిన 11:21 ఈ ముగ్గురిలోను కడమ యిద్దరికంటె అతడు ఘనతనొందినవాడై వారికి అధిపతియాయెను గాని ఆ మొదటి ముగ్గురిలో ఎవరికిని అతడు సాటివాడు కాలేదు.

1dina 11:21 ee muggurilOnu kaDama yiddarikaMTe ataDu ghanatanoMdinavaaDai vaariki adhipatiyaayenu gaani aa modaTi muggurilO evarikini ataDu saaTivaaDu kaalaedu.

1దిన 11:22 మరియు కబ్సెయేలు సంబంధుడును పరాక్రమవంతుడునైన యొకనికి పుట్టిన యెహోయాదా కుమారుడైన బెనాయాయును విక్రమక్రియలవలన గొప్పవాడాయెను. ఇతడు మోయాబీయుడగు అరీయేలు కుమారుల నిద్దరిని చంపెను; మరియు ఇతడు బయలుదేరి హిమము పడిన కాలమున ఒక సింహమును ఒక గుహయందు చంపివేసెను.

1dina 11:22 mariyu kabseyaelu saMbaMdhuDunu paraakramavaMtuDunaina yokaniki puTTina yehOyaadaa kumaaruDaina benaayaayunu vikramakriyalavalana goppavaaDaayenu. itaDu mOyaabeeyuDagu areeyaelu kumaarula niddarini chaMpenu; mariyu itaDu bayaludaeri himamu paDina kaalamuna oka siMhamunu oka guhayaMdu chaMpivaesenu.

1దిన 11:23 అయిదు మూరల పొడవుగల మంచి యెత్తరియైన ఐగుప్తీయుని ఒకని అతడు చావగొట్టెను; ఆ ఐగుప్తీయుని చేతిలో నేతగాని దోనెవంటి యీటె యొకటి యుండగా ఇతడు ఒక దుడ్డుకఱ్ఱచేత పట్టుకొని వానిమీదికిపోయి ఆ యీటెను ఐగుప్తీయుని చేతిలోనుండి ఊడలాగి దానితో వానిని చంపెను.

1dina 11:23 ayidu moorala poDavugala maMchi yettariyaina aigupteeyuni okani ataDu chaavagoTTenu; aa aigupteeyuni chaetilO naetagaani dOnevaMTi yeeTe yokaTi yuMDagaa itaDu oka duDDuka~r~rachaeta paTTukoni vaanimeedikipOyi aa yeeTenu aigupteeyuni chaetilOnuMDi ooDalaagi daanitO vaanini chaMpenu.

1దిన 11:24 యెహోయాదా కుమారుడైన బెనాయా యిట్టి పనులు చేసినందున ఆ ముగ్గురు పరాక్రమశాలులలో ఘనతనొందిన వాడాయెను.

1dina 11:24 yehOyaadaa kumaaruDaina benaayaa yiTTi panulu chaesinaMduna aa mugguru paraakramaSaalulalO ghanatanoMdina vaaDaayenu.

1దిన 11:25 ముప్పదిమందిలోను ఇతడు వాసికెక్కెను గాని ఆ ముగ్గురిలో ఎవరికిని సాటివాడు కాలేదు; దావీదు ఇతనిని తన దేహసంరక్షకుల కధిపతిగా ఉంచెను.

1dina 11:25 muppadimaMdilOnu itaDu vaasikekkenu gaani aa muggurilO evarikini saaTivaaDu kaalaedu; daaveedu itanini tana daehasaMrakshakula kadhipatigaa uMchenu.

1దిన 11:26 మరియు సైన్యములకు చేరిన వేరు పరాక్రమశాలు లెవరనగా యోవాబు తమ్ముడైన అశాహేలు; బేత్లెహేము ఊరివాడైన దోదో కుమారుడగు ఎల్హానాను,

1dina 11:26 mariyu sainyamulaku chaerina vaeru paraakramaSaalu levaranagaa yOvaabu tammuDaina aSaahaelu; baetlehaemu oorivaaDaina dOdO kumaaruDagu elhaanaanu,

1దిన 11:27 హరోరీయుడైన షమ్మోతు, పెలోనీయుడైన హేలెస్సు,

1dina 11:27 harOreeyuDaina shammOtu, pelOneeyuDaina haelessu,

1దిన 11:28 తెకోవీయుడైన ఇక్కేషు కుమారుడగు ఈరా, అన్నేతోతీయుడైన అబీయెజెరు,

1dina 11:28 tekOveeyuDaina ikkaeshu kumaaruDagu eeraa, annaetOteeyuDaina abeeyejeru,

1దిన 11:29 హుషాతీయుడైన సిబ్బెకై, అహోహీయుడైన ఈలై,

1dina 11:29 hushaateeyuDaina sibbekai, ahOheeyuDaina eelai,

1దిన 11:30 నెటోపాతీయుడైన మహరై, నెటోపాతీయుడైన బయనా కుమారుడగు హేలెదు,

1dina 11:30 neTOpaateeyuDaina maharai, neTOpaateeyuDaina bayanaa kumaaruDagu haeledu,

1దిన 11:31 బెన్యామీనీయుల స్థానములోని గిబియా ఊరివాడును రీబైకి కుమారుడునగు ఈతయి, పిరాతోనీయుడైన బెనాయా,

1dina 11:31 benyaameeneeyula sthaanamulOni gibiyaa oorivaaDunu reebaiki kumaaruDunagu eetayi, piraatOneeyuDaina benaayaa,

1దిన 11:32 గాయషుతోయవాడైన హూరై, అర్బాతీయుడైన అబీయేలు,

1dina 11:32 gaayashutOyavaaDaina hoorai, arbaateeyuDaina abeeyaelu,

1దిన 11:33 బహరూమీయుడైన అజ్మావెతు, షయిల్బోనీయుడైన ఎల్యాహ్బా,

1dina 11:33 baharoomeeyuDaina ajmaavetu, shayilbOneeyuDaina elyaahbaa,

1దిన 11:34 గిజోనీయుడైన హాషేము కుమారులు, హరారీయుడైన షాగే కుమారుడగు యోనాతాను,

1dina 11:34 gijOneeyuDaina haashaemu kumaarulu, haraareeyuDaina shaagae kumaaruDagu yOnaataanu,

1దిన 11:35 హరారీయుడైన శాకారు కుమారుడగు అహీయాము, ఊరు కుమారుడైన ఎలీపాలు,

1dina 11:35 haraareeyuDaina Saakaaru kumaaruDagu aheeyaamu, ooru kumaaruDaina eleepaalu,

1దిన 11:36 మెకేరాతీయుడైన హెపెరు, పెలోనీయుడైన అహీయా,

1dina 11:36 mekaeraateeyuDaina heperu, pelOneeyuDaina aheeyaa,

1దిన 11:37 కర్మెలీయుడైన హెజ్రో, ఎజ్బయి కుమారుడైన నయరై,

1dina 11:37 karmeleeyuDaina hejrO, ejbayi kumaaruDaina nayarai,

1దిన 11:38 నాతాను సహోదరుడైన యోవేలు, హగ్రీయుడైన మిబ్హారు,

1dina 11:38 naataanu sahOdaruDaina yOvaelu, hagreeyuDaina mibhaaru,

1దిన 11:39 అమ్మోనీయుడైన జెలెకు,సెరూయా కుమారుడై యోవాబు యొక్క ఆయుధములు మోయువాడును బెరోతీయుడునగు నహరై,

1dina 11:39 ammOneeyuDaina jeleku,serooyaa kumaaruDai yOvaabu yokka aayudhamulu mOyuvaaDunu berOteeyuDunagu naharai,

1దిన 11:40 ఇత్రీయుడైన ఈరా, ఇత్రీయుడైన గారేబు,

1dina 11:40 itreeyuDaina eeraa, itreeyuDaina gaaraebu,

1దిన 11:41 హిత్తీయుడైన ఊరియా, అహ్లయి కుమారుడైన జాబాదు,

1dina 11:41 hitteeyuDaina ooriyaa, ahlayi kumaaruDaina jaabaadu,

1దిన 11:42 రూబేనీయుడైన షీజా కుమారుడును రూబేనీయులకు పెద్దయునైన అదీనా, అతని తోటివారగు ముప్పదిమంది,

1dina 11:42 roobaeneeyuDaina sheejaa kumaaruDunu roobaeneeyulaku peddayunaina adeenaa, atani tOTivaaragu muppadimaMdi,

1దిన 11:43 మయకా కుమారుడైన హానాను, మిత్నీయుడైన యెహోషాపాతు,

1dina 11:43 mayakaa kumaaruDaina haanaanu, mitneeyuDaina yehOshaapaatu,

1దిన 11:44 ఆష్తెరాతీయుడైన ఉజ్జీయా, అరొయేరీయుడైన హోతాను కుమారులగు షామా యెహీయేలు,

1dina 11:44 aashteraateeyuDaina ujjeeyaa, aroyaereeyuDaina hOtaanu kumaarulagu shaamaa yeheeyaelu,

1దిన 11:45 షిమీ కుమారుడైన యెదీయవేలు, తిజీయుడైన వాని సహోదరుడగు యోహా,

1dina 11:45 shimee kumaaruDaina yedeeyavaelu, tijeeyuDaina vaani sahOdaruDagu yOhaa,

1దిన 11:46 మహవీయుడైన ఎలీయేలు, ఎల్నయము కుమారులైన యెరీబై యోషవ్యా, మోయాబీయుడైన ఇత్మా,

1dina 11:46 mahaveeyuDaina eleeyaelu, elnayamu kumaarulaina yereebai yOshavyaa, mOyaabeeyuDaina itmaa,

1దిన 11:47 ఎలీయేలు ఓబేదు, మెజోబాయా ఊరివాడైన యహశీయేలు.

1dina 11:47 eleeyaelu Obaedu, mejObaayaa oorivaaDaina yahaSeeyaelu.

BIBLE Nestam
*Disciples of JESUS*

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 12

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 12:1 దావీదు కీషు కుమారుడైన సౌలునకు భయపడి యింకను దాగియుండగా సౌలు బంధువులగు బెన్యామీనీయులలో పరాక్రమశాలులు కొందరు దావీదునకు యుద్ధ సహాయము చేయుటకై అతనియొద్దకు సిక్లగునకు వచ్చిరి.

1dina 12:1 daaveedu keeshu kumaaruDaina saulunaku bhayapaDi yiMkanu daagiyuMDagaa saulu baMdhuvulagu benyaameeneeyulalO paraakramaSaalulu koMdaru daaveedunaku yuddha sahaayamu chaeyuTakai ataniyoddaku siklagunaku vachchiri.

1దిన 12:2 వీరు విలుకాండ్రయి కుడి యెడమ చేతులతో వడిసెలచేత రాళ్లు రువ్వుటకును వింటిచేత అంబులు విడుచుటకును సమర్థులైనవారు.

1dina 12:2 veeru vilukaaMDrayi kuDi yeDama chaetulatO vaDiselachaeta raaLlu ruvvuTakunu viMTichaeta aMbulu viDuchuTakunu samarthulainavaaru.

1దిన 12:3 వారెవరనగా గిబియావాడైన షెమాయా కుమారులైన అహీయెజెరు, ఇతడు అధిపతి; ఇతని తరువాతివాడగు యోవాషు, అజ్మావెతు కుమారులైన యెజీయేలు, పెలెటు, బెరాకా, అనెతోతీయుడైన యెహూ,

1dina 12:3 vaarevaranagaa gibiyaavaaDaina shemaayaa kumaarulaina aheeyejeru, itaDu adhipati; itani taruvaativaaDagu yOvaashu, ajmaavetu kumaarulaina yejeeyaelu, peleTu, beraakaa, anetOteeyuDaina yehoo,

1దిన 12:4 ముప్పదిమందిలో పరాక్రమశాలియు ముప్పది మందికి పెద్దయునైన ఇష్మయా అను గిబియోనీయుడు, యిర్మీయా, యహజీయేలు, యోహానాను, గెదేరాతీయుడైన యోజాబాదు,

1dina 12:4 muppadimaMdilO paraakramaSaaliyu muppadi maMdiki peddayunaina ishmayaa anu gibiyOneeyuDu, yirmeeyaa, yahajeeyaelu, yOhaanaanu, gedaeraateeyuDaina yOjaabaadu,

1దిన 12:5 ఎలూజై, యెరీమోతు, బెయల్యా, షెమర్యా, హరీపీయుడైన షెఫటయా,

1dina 12:5 eloojai, yereemOtu, beyalyaa, shemaryaa, hareepeeyuDaina shephaTayaa,

1దిన 12:6 కోరహీయులగు ఎల్కానా, యెష్షీయా, అజరేలు, యోహెజెరు, యాషాబాము,

1dina 12:6 kOraheeyulagu elkaanaa, yeshsheeyaa, ajaraelu, yOhejeru, yaashaabaamu,

1దిన 12:7 గెదోరు ఊరివాడైన యెరోహాము కుమారులగు యోహేలా, జెబద్యా అనువారును.

1dina 12:7 gedOru oorivaaDaina yerOhaamu kumaarulagu yOhaelaa, jebadyaa anuvaarunu.

1దిన 12:8 మరియు గాదీయులలో పరాక్రమశాలులు కొందరు అరణ్యమందు దాగియున్న దావీదునొద్ద చేరిరి; వీరు డాలును ఈటెను వాడుకచేయగల యుద్ధప్రవీణులు, సింహముఖమువంటి ముఖములు గలవారు, కొండలలోనుండు జింకలంత పాదవేగము గలవారు.

1dina 12:8 mariyu gaadeeyulalO paraakramaSaalulu koMdaru araNyamaMdu daagiyunna daaveedunodda chaeriri; veeru Daalunu eeTenu vaaDukachaeyagala yuddhapraveeNulu, siMhamukhamuvaMTi mukhamulu galavaaru, koMDalalOnuMDu jiMkalaMta paadavaegamu galavaaru.

1దిన 12:9 వారెవరనగా మొదటివాడు ఏజెరు, రెండవవాడు ఓబద్యా, మూడవవాడు ఏలీయాబు,

1dina 12:9 vaarevaranagaa modaTivaaDu aejeru, reMDavavaaDu Obadyaa, mooDavavaaDu aeleeyaabu,

1దిన 12:10 నాల్గవవాడు దుష్మన్నా, అయిదవవాడు యిర్మీయా,

1dina 12:10 naalgavavaaDu dushmannaa, ayidavavaaDu yirmeeyaa,

1దిన 12:11 ఆరవవాడు అత్తయి, యేడవవాడు ఎలీయేలు,

1dina 12:11 aaravavaaDu attayi, yaeDavavaaDu eleeyaelu,

1దిన 12:12 ఎనిమిదవవాడు యోహానాను, తొమ్మిదవవాడు ఎల్జాబాదు,

1dina 12:12 enimidavavaaDu yOhaanaanu, tommidavavaaDu eljaabaadu,

1దిన 12:13 పదియవవాడు యిర్మీయా, పదకొండవవాడు మక్బన్నయి.

1dina 12:13 padiyavavaaDu yirmeeyaa, padakoMDavavaaDu makbannayi.

1దిన 12:14 గాదీయులగు వీరు సైన్యమునకు అధిపతులై యుండిరి; వారిలో అత్యల్పుడైనవాడు నూరుమందికి అధిపతి, అత్యధికుడైనవాడు వెయ్యిమందికి అధిపతి,

1dina 12:14 gaadeeyulagu veeru sainyamunaku adhipatulai yuMDiri; vaarilO atyalpuDainavaaDu noorumaMdiki adhipati, atyadhikuDainavaaDu veyyimaMdiki adhipati,

1దిన 12:15 యొర్దాను గట్టులమీదుగా పొర్లి పారుచుండు మొదటి నెలయందు దానిని దాటిపోయి తూర్పులోయలలోను పడమటిలోయలలోను ఉన్న వారినందరిని తరిమివేసినవారు వీరే.

1dina 12:15 yordaanu gaTTulameedugaa porli paaruchuMDu modaTi nelayaMdu daanini daaTipOyi toorpulOyalalOnu paDamaTilOyalalOnu unna vaarinaMdarini tarimivaesinavaaru veerae.

1దిన 12:16 మరియు బెన్యామీనీయులలో కొందరును యూదావారిలో కొందరును దావీదు దాగియున్న స్థలమునకు వచ్చిరి.

1dina 12:16 mariyu benyaameeneeyulalO koMdarunu yoodaavaarilO koMdarunu daaveedu daagiyunna sthalamunaku vachchiri.

1దిన 12:17 దావీదు బయలుదేరి వారికి ఎదురుగాపోయి వారితో ఇట్లనెను మీరు సమాధానము కలిగి నాకు సహాయము చేయుటకై నాయొద్దకు వచ్చియున్నయెడల నా హృదయము మీతో అతికియుండును; అట్లుగాక నావలన మీకు అపకారమేదియు కలుగలేదని యెరిగియుండియు, నన్ను నా శత్రువులచేతికి అప్పగింపవలెనని మీరు వచ్చియున్నయెడల మన పితరులయొక్క దేవుడు దీనిని చూచి మిమ్మును గద్దించును గాక.

1dina 12:17 daaveedu bayaludaeri vaariki edurugaapOyi vaaritO iTlanenu meeru samaadhaanamu kaligi naaku sahaayamu chaeyuTakai naayoddaku vachchiyunnayeDala naa hRdayamu meetO atikiyuMDunu; aTlugaaka naavalana meeku apakaaramaediyu kalugalaedani yerigiyuMDiyu, nannu naa Satruvulachaetiki appagiMpavalenani meeru vachchiyunnayeDala mana pitarulayokka daevuDu deenini choochi mimmunu gaddiMchunu gaaka.

1దిన 12:18 అప్పుడు ముప్పదిమందికి అధిపతియైన అమాశై ఆత్మవశుడై దావీదూ, మేము నీవారము; యెష్షయి కుమారుడా, మేము నీ పక్షమున ఉన్నాము; నీకు సమాధానము కలుగునుగాక, సమాధానము కలుగునుగాక, నీ సహకారులకును సమాధానము కలుగునుగాక,నీ దేవుడే నీకు సహాయము చేయునని పలుకగా దావీదు వారిని చేర్చుకొని వారిని తన దండునకు అధిపతులుగా చేసెను.

1dina 12:18 appuDu muppadimaMdiki adhipatiyaina amaaSai aatmavaSuDai daaveedoo, maemu neevaaramu; yeshshayi kumaaruDaa, maemu nee pakshamuna unnaamu; neeku samaadhaanamu kalugunugaaka, samaadhaanamu kalugunugaaka, nee sahakaarulakunu samaadhaanamu kalugunugaaka,nee daevuDae neeku sahaayamu chaeyunani palukagaa daaveedu vaarini chaerchukoni vaarini tana daMDunaku adhipatulugaa chaesenu.

1దిన 12:19 సౌలుమీద యుద్ధము చేయబోయిన ఫిలిష్తీయులతో కూడ దావీదు వచ్చినప్పుడు మనష్షే సంబంధులలో కొందరును అతని పక్షము చేరిరి; దావీదు ఫిలిష్తీయులకు సహాయము చేయకపోయెను,

ఏలయనగా అతడు తన యజమానుడైన సౌలు పక్షమునకు మరలి తమకు ప్రాణహాని చేయునని యెంచి ఫిలిష్తీయుల అధికారులు అతని పంపివేసిరి.

1dina 12:19 saulumeeda yuddhamu chaeyabOyina philishteeyulatO kooDa daaveedu vachchinappuDu manashshae saMbaMdhulalO koMdarunu atani pakshamu chaeriri; daaveedu philishteeyulaku sahaayamu chaeyakapOyenu, aelayanagaa ataDu tana yajamaanuDaina saulu pakshamunaku marali tamaku praaNahaani chaeyunani yeMchi philishteeyula adhikaarulu atani paMpivaesiri.

1దిన 12:20 అంతట అతడు సిక్లగునకు తిరిగిపోవుచుండగా మనష్షే సంబంధులైన అద్నా యోజాబాదు, యెదీయవేలు, మిఖాయేలు, యోజాబాదు, ఎలీహు, జిల్లెతై అను మనష్షే గోత్రపువారికి అధిపతులు అతని పక్షము చేరిరి.

1dina 12:20 aMtaTa ataDu siklagunaku tirigipOvuchuMDagaa manashshae saMbaMdhulaina adnaa yOjaabaadu, yedeeyavaelu, mikhaayaelu, yOjaabaadu, eleehu, jilletai anu manashshae gOtrapuvaariki adhipatulu atani pakshamu chaeriri.

1దిన 12:21 వారందరును పరాక్రమశాలులును సైన్యాధిపతులునై యుండిరి; ఆ దండును హతముచేయుటకు వారు దావీదునకు సహాయము చేసిరి.

1dina 12:21 vaaraMdarunu paraakramaSaalulunu sainyaadhipatulunai yuMDiri; aa daMDunu hatamuchaeyuTaku vaaru daaveedunaku sahaayamu chaesiri.

1దిన 12:22 దావీదు దండు దేవుని సైన్యమువలె మహాసైన్యమగునట్లు ప్రతిదినమున అతనికి సహాయము చేయువారు అతనియొద్దకు వచ్చుచుండిరి.

1dina 12:22 daaveedu daMDu daevuni sainyamuvale mahaasainyamagunaTlu pratidinamuna ataniki sahaayamu chaeyuvaaru ataniyoddaku vachchuchuMDiri.

1దిన 12:23 యెహోవా నోటిమాట ప్రకారము సౌలుయొక్క రాజ్యమును దావీదుతట్టు త్రిప్పవలెనన్న ప్రయత్నముతో యుద్ధమునకై ఆయుధములను ధరించి అతనియొద్దకు హెబ్రోనునకు వచ్చిన అధిపతుల లెక్క యెంతయనగా

1dina 12:23 yehOvaa nOTimaaTa prakaaramu sauluyokka raajyamunu daaveedutaTTu trippavalenanna prayatnamutO yuddhamunakai aayudhamulanu dhariMchi ataniyoddaku hebrOnunaku vachchina adhipatula lekka yeMtayanagaa

1దిన 12:24 యూదావారిలో డాలును ఈటెను పట్టుకొని యుద్ధసన్నద్ధులై యున్నవారు ఆరువేల ఎనిమిదివందలమంది.

1dina 12:24 yoodaavaarilO Daalunu eeTenu paTTukoni yuddhasannaddhulai yunnavaaru aaruvaela enimidivaMdalamaMdi.

1దిన 12:25 షిమ్యోనీయులలో యుద్ధమునకు తగిన శూరులు ఏడువేల నూరుమంది.

1dina 12:25 shimyOneeyulalO yuddhamunaku tagina Soorulu aeDuvaela noorumaMdi.

1దిన 12:26 లేవీయులలో అట్టివారు నాలుగువేల ఆరువందలమంది.

1dina 12:26 laeveeyulalO aTTivaaru naaluguvaela aaruvaMdalamaMdi.

1దిన 12:27 అహరోను సంతతివారికి యెహోయాదా అధిపతి, అతనితోకూడ ఉన్నవారు మూడువేల ఏడు వందలమంది.

1dina 12:27 aharOnu saMtativaariki yehOyaadaa adhipati, atanitOkooDa unnavaaru mooDuvaela aeDu vaMdalamaMdi.

1దిన 12:28 పరాక్రమశాలియైన సాదోకు అను యౌవనునితో కూడ అతని తండ్రి యింటివారైన అధిపతులు ఇరువదియిద్దరు.

1dina 12:28 paraakramaSaaliyaina saadOku anu yauvanunitO kooDa atani taMDri yiMTivaaraina adhipatulu iruvadiyiddaru.

1దిన 12:29 సౌలు సంబంధులగు బెన్యామీనీయులు మూడువేలమంది; అప్పటివరకు వారిలో బహుమంది సౌలు ఇల్లు గాపాడుచుండిరి.

1dina 12:29 saulu saMbaMdhulagu benyaameeneeyulu mooDuvaelamaMdi; appaTivaraku vaarilO bahumaMdi saulu illu gaapaaDuchuMDiri.

1దిన 12:30 తమ పితరుల యింటివారిలో పేరుపొందిన పరాక్రమశాలులు ఎఫ్రాయిమీయులలో ఇరువదివేల ఎనిమిది వందలమంది.

1dina 12:30 tama pitarula yiMTivaarilO paerupoMdina paraakramaSaalulu ephraayimeeyulalO iruvadivaela enimidi vaMdalamaMdi.

1దిన 12:31 మనష్షే యొక్క అర్ధగోత్రపు వారిలో దావీదును రాజుగా చేయుటకై రావలెనని పేరు పేరుగా నియమింపబడినవారు పదునెనిమిదివేలమంది.

1dina 12:31 manashshae yokka ardhagOtrapu vaarilO daaveedunu raajugaa chaeyuTakai raavalenani paeru paerugaa niyamiMpabaDinavaaru padunenimidivaelamaMdi.

1దిన 12:32 ఇశ్శాఖారీయులలో సమయోచిత జ్ఞానము కలిగి ఇశ్రాయేలీయులు చేయతగినదేదో దాని నెరిగియున్న అధిపతులు రెండువందలు; వీరి గోత్రపు వారందరును వీరి యాజ్ఞకు బద్ధులైయుండిరి.

1dina 12:32 iSSaakhaareeyulalO samayOchita j~naanamu kaligi iSraayaeleeyulu chaeyataginadaedO daani nerigiyunna adhipatulu reMDuvaMdalu; veeri gOtrapu vaaraMdarunu veeri yaaj~naku baddhulaiyuMDiri.

1దిన 12:33 జెబూలూనీయులలో సకలవిధమైన యుద్ధాయుధములను ధరించి యుద్ధమునకు పోదగినవారును యుద్ధపు నేర్పుగలవారును మనస్సునందు పొరపులేకుండ యుద్ధము చేయగలవారును ఏబదివేలమంది.

1dina 12:33 jeboolooneeyulalO sakalavidhamaina yuddhaayudhamulanu dhariMchi yuddhamunaku pOdaginavaarunu yuddhapu naerpugalavaarunu manassunaMdu porapulaekuMDa yuddhamu chaeyagalavaarunu aebadivaelamaMdi.

1దిన 12:34 నఫ్తాలీయులలో వెయ్యిమంది అధిపతులు, వారితోకూడ డాలును ఈటెను పట్టుకొనిన వారు ముప్పది యేడువేలమంది.

1dina 12:34 naphtaaleeyulalO veyyimaMdi adhipatulu, vaaritOkooDa Daalunu eeTenu paTTukonina vaaru muppadi yaeDuvaelamaMdi.

1దిన 12:35 దానీయులలో యుద్ధ సన్నద్ధులైన వారు ఇరువది యెనిమిదివేల ఆరు వందల మంది.

1dina 12:35 daaneeyulalO yuddha sannaddhulaina vaaru iruvadi yenimidivaela aaru vaMdala maMdi.

1దిన 12:36 ఆషేరీయులలో యుద్ధపు నేర్పుగల యుద్ధ సన్నద్ధులు నలువది వేలమంది.

1dina 12:36 aashaereeyulalO yuddhapu naerpugala yuddha sannaddhulu naluvadi vaelamaMdi.

1దిన 12:37 మరియు యొర్దాను నది అవతలనుండు రూబేనీయులలోను గాదీయులలోను మనష్షే అర్ధగోత్రపు వారిలోను సకలవిధమైన యుద్ధాయుధములను ధరించు యుద్ధశూరులైన యీ యోధులందరు దావీదును ఇశ్రాయేలుమీద రాజుగా నియమించవలెనన్న కోరిక హృదయమందు కలిగినవారై ఆయుధములను ధరించి హెబ్రోనునకు వచ్చిరి.

1dina 12:37 mariyu yordaanu nadi avatalanuMDu roobaeneeyulalOnu gaadeeyulalOnu manashshae ardhagOtrapu vaarilOnu sakalavidhamaina yuddhaayudhamulanu dhariMchu yuddhaSoorulaina yee yOdhulaMdaru daaveedunu iSraayaelumeeda raajugaa niyamiMchavalenanna kOrika

hRdayamaMdu kaliginavaarai aayudhamulanu dhariMchi hebrOnunaku vachchiri.

1దిన 12:38 ఇశ్రాయేలులో కడమ వారందరును ఏక మనస్కులై దావీదును రాజుగా నియమింపవలెనని కోరియుండిరి.

1dina 12:38 iSraayaelulO kaDama vaaraMdarunu aeka manaskulai daaveedunu raajugaa niyamiMpavalenani kOriyuMDiri.

1దిన 12:39 వారి సహోదరులు వారికొరకు భోజనపదార్థములను సిద్ధము చేసియుండగా వారు దావీదుతోకూడ అచ్చట మూడు దినములుండి అన్నపానములు పుచ్చుకొనిరి.

1dina 12:39 vaari sahOdarulu vaarikoraku bhOjanapadaarthamulanu siddhamu chaesiyuMDagaa vaaru daaveedutOkooDa achchaTa mooDu dinamuluMDi annapaanamulu puchchukoniri.

1దిన 12:40 ఇశ్రాయేలీయులకు సంతోషము కలిగియుండెను గనుక ఇశ్శాఖారు జెబూలూను నఫ్తాలి అనువారి పొలిమేరలవరకు వారికి సమీపమైనవారు గాడిదలమీదను ఒంటెలమీదను కంచరగాడిదల మీదను ఎద్దుల మీదను ఆహారవస్తువులైన పిండివంటకములను అంజూరపు అడలను ఎండిన ద్రాక్షపండ్ల గెలలను ద్రాక్షారసమును నూనెను గొఱ్ఱలను పశువులను విస్తారముగా తీసికొనివచ్చిరి.

1dina 12:40 iSraayaeleeyulaku saMtOshamu kaligiyuMDenu ganuka iSSaakhaaru jebooloonu naphtaali anuvaari polimaeralavaraku vaariki sameepamainavaaru gaaDidalameedanu oMTelameedanu kaMcharagaaDidala meedanu eddula meedanu aahaaravastuvulaina piMDivaMTakamulanu aMjoorapu aDalanu eMDina draakshapaMDla gelalanu draakshaarasamunu noonenu go~r~ralanu paSuvulanu vistaaramugaa teesikonivachchiri.

BIBLE Nestam
Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

# adhyaayamu 13

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 13:1 దావీదు సహస్రాధిపతులతోను శతాధిపతులతోను అధిపతులందరితోను ఆలోచనచేసి, సమాజముగా కూడిన ఇశ్రాయేలీయులందరితో ఈలాగు సెలవిచ్చెను

1dina 13:1 daaveedu sahasraadhipatulatOnu SataadhipatulatOnu adhipatulaMdaritOnu aalOchanachaesi, samaajamugaa kooDina iSraayaeleeyulaMdaritO eelaagu selavichchenu

1దిన 13:2 ఈ యోచన మీ దృష్టికి అనుకూలమై మన దేవుడైన యెహోవావలన కలిగినయెడల ఇశ్రాయేలీయుల నివాసప్రదేశముల యందంతట శేషించియున్న మన సహోదరులును తమ పట్టణములలోను పల్లెలలోను కాపురమున్న యాజకులును లేవీయులును మనతో కూడుకొనునట్లు వారియొద్దకు పంపి

1dina 13:2 ee yOchana mee dRshTiki anukoolamai mana daevuDaina yehOvaavalana kaliginayeDala iSraayaeleeyula nivaasapradaeSamula yaMdaMtaTa SaeshiMchiyunna mana sahOdarulunu tama paTTaNamulalOnu pallelalOnu kaapuramunna yaajakulunu laeveeyulunu manatO kooDukonunaTlu vaariyoddaku paMpi

1దిన 13:3 మన దేవుని మందసమును మరల మనయొద్దకు కొనివత్తము రండి; సౌలు దినములలో దానియొద్ద మనము విచారణ చేయకయే యుంటిమి.

1dina 13:3 mana daevuni maMdasamunu marala manayoddaku konivattamu raMDi; saulu dinamulalO daaniyodda manamu vichaaraNa chaeyakayae yuMTimi.

1దిన 13:4 ఈ కార్యము సమాజకులందరి దృష్టికి అనుకూలమాయెను గనుక జనులందరును ఆ ప్రకారము చేయుదుమనిరి.

1dina 13:4 ee kaaryamu samaajakulaMdari dRshTiki anukoolamaayenu ganuka janulaMdarunu aa prakaaramu chaeyudumaniri.

1దిన 13:5 కాగా దేవుని మందసమును కిర్యత్యారీమునుండి తీసికొనివచ్చుటకు దావీదు ఐగుప్తుయొక్క షీహోరునది మొదలుకొని హమాతునకు పోవు మార్గమువరకు నుండు ఇశ్రాయేలీయులనందరిని సమకూర్చెను.

1dina 13:5 kaagaa daevuni maMdasamunu kiryatyaareemunuMDi teesikonivachchuTaku daaveedu aiguptuyokka sheehOrunadi modalukoni hamaatunaku pOvu maargamuvaraku nuMDu iSraayaeleeyulanaMdarini samakoorchenu.

1దిన 13:6 కెరూబులమధ్య నివాసముచేయు దేవుడైన యెహోవా నామము పెట్టబడిన ఆయన మందసమును యూదాలోనుండు కిర్యత్యారీము అనబడిన బాలానుండి తీసికొనివచ్చుటకై అతడును ఇశ్రాయేలీయులందరును అచ్చటికి పోయిరి.

1dina 13:6 keroobulamadhya nivaasamuchaeyu daevuDaina yehOvaa naamamu peTTabaDina aayana maMdasamunu yoodaalOnuMDu kiryatyaareemu anabaDina baalaanuMDi teesikonivachchuTakai ataDunu iSraayaeleeyulaMdarunu achchaTiki pOyiri.

1దిన 13:7 వారు దేవుని మందసమును ఒక క్రొత్త బండిమీద ఎక్కించి, అబీనాదాబు ఇంటనుండి తీసికొనివచ్చిరి; ఉజ్జాయును అహ్యోయును బండిని తోలిరి.

1dina 13:7 vaaru daevuni maMdasamunu oka krotta baMDimeeda ekkiMchi, abeenaadaabu iMTanuMDi teesikonivachchiri; ujjaayunu ahyOyunu baMDini tOliri.

1దిన 13:8 దావీదును ఇశ్రాయేలీయులందరును తమ పూర్ణశక్తితో దేవుని సన్నిధిని పాటలు పాడుచు, సితారాలను స్వరమండలములను తంబురలను తాళములను వాయించుచు బూరలు ఊదుచుండిరి.

1dina 13:8 daaveedunu iSraayaeleeyulaMdarunu tama poorNaSaktitO daevuni sannidhini paaTalu paaDuchu, sitaaraalanu svaramaMDalamulanu taMburalanu taaLamulanu vaayiMchuchu booralu ooduchuMDiri.

1దిన 13:9 వారు కీదోను కళ్ళమునొద్దకు వచ్చినప్పుడు ఎడ్లకు కాలు జారినందున మందసమును పట్టుకొనవలెనని ఉజ్జా చేయిచాపగా

1dina 13:9 vaaru keedOnu kaLLamunoddaku vachchinappuDu eDlaku kaalu jaarinaMduna maMdasamunu paTTukonavalenani ujjaa chaeyichaapagaa

1దిన 13:10 యెహోవా కోపము అతనిమీద రగులుకొనెను, అతడు తన చేయి మందసము నొద్దకు చాపగా ఆయన అతని మొత్తెను గనుక అతడు అక్కడనే దేవుని సన్నిధిని చనిపోయెను.

1dina 13:10 yehOvaa kOpamu atanimeeda ragulukonenu, ataDu tana chaeyi maMdasamu noddaku chaapagaa aayana atani mottenu ganuka ataDu akkaDanae daevuni sannidhini chanipOyenu.

1దిన 13:11 యెహోవా ఉజ్జాను వినాశము చేయుట చూచి దావీదు వ్యాకులపడెను; అందుచేత ఆ స్థలమునకు నేటివరకు పెరెజ్1 ఉజ్జా అని పేరు.

1dina 13:11 yehOvaa ujjaanu vinaaSamu chaeyuTa choochi daaveedu vyaakulapaDenu; aMduchaeta aa sthalamunaku naeTivaraku perej^1 ujjaa ani paeru.

1దిన 13:12 ఆ దినమున దావీదు దేవుని విషయమై భయమొంది దేవుని మందసమును నాయొద్దకు నేను ఏలాగు తీసికొనిపోవుదుననుకొని, మందసమును

1dina 13:12 aa dinamuna daaveedu daevuni vishayamai bhayamoMdi daevuni maMdasamunu naayoddaku naenu aelaagu teesikonipOvudunanukoni, maMdasamunu

1దిన 13:13 తనయొద్దకు దావీదు పురమునకు తీసికొనిపోక, దానిని గిత్తీయుడైన ఓబేదెదోము ఇంటిలోనికి కొనిపోయెను.

1dina 13:13 tanayoddaku daaveedu puramunaku teesikonipOka, daanini gitteeyuDaina ObaededOmu iMTilOniki konipOyenu.

1దిన 13:14 దేవుని మందసము ఓబేదెదోము ఇంటిలో అతని కుటుంబమునొద్ద మూడు నెలలుండగా యెహోవా ఓబేదెదోము ఇంటివారిని అతని సొత్తంతటిని ఆశీర్వదించెను.

1dina 13:14 daevuni maMdasamu ObaededOmu iMTilO atani kuTuMbamunodda mooDu nelaluMDagaa yehOvaa ObaededOmu iMTivaarini atani sottaMtaTini aaSeervadiMchenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 14

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 14:1 తూరు రాజైన హీరాము దావీదునొద్దకు దూతలను, అతనికి ఒక యిల్లు కట్టుటకై దేవదారు మ్రానులను, కాసె పనివారిని వడ్లవారిని పంపెను.

1dina 14:1 tooru raajaina heeraamu daaveedunoddaku dootalanu, ataniki oka yillu kaTTuTakai daevadaaru mraanulanu, kaase panivaarini vaDlavaarini paMpenu.

1దిన 14:2 తన జనులగు ఇశ్రాయేలీయుల నిమిత్తము యెహోవా అతని రాజ్యమును ఉన్నత స్థితిలోనికి తెచ్చినందున ఆయన తన్ను ఇశ్రాయేలీయులమీద రాజుగా స్థిరపరచెనని దావీదు గ్రహించెను.

1dina 14:2 tana janulagu iSraayaeleeyula nimittamu yehOvaa atani raajyamunu unnata sthitilOniki techchinaMduna aayana tannu iSraayaeleeyulameeda raajugaa sthiraparachenani daaveedu grahiMchenu.

1దిన 14:3 పమ్మట యెరూషలేమునందు దావీదు ఇంక కొందరు స్త్రీలను వివాహము చేసికొని యింక కుమారులను కుమార్తెలను కనెను.

1dina 14:3 pammaTa yerooshalaemunaMdu daaveedu iMka koMdaru streelanu vivaahamu chaesikoni yiMka kumaarulanu kumaartelanu kanenu.

1దిన 14:4 యెరూషలేమునందు అతనికి పుట్టిన కుమారుల పేరు లేవనగా, షమ్మూయ షోబాబు నాతాను సొలొమోను

1dina 14:4 yerooshalaemunaMdu ataniki puTTina kumaarula paeru laevanagaa, shammooya shObaabu naataanu solomOnu

1దిన 14:5 ఇభారు ఏలీషూవ ఎల్పాలెటు

1dina 14:5 ibhaaru aeleeshoova elpaaleTu

1దిన 14:6 నోగహు నెపెగు యాఫీయ

1dina 14:6 nOgahu nepegu yaapheeya

1దిన 14:7 ఎలీషామా బెయెల్యెదా ఎలీపేలెటు.

1dina 14:7 eleeshaamaa beyelyedaa eleepaeleTu.

1దిన 14:8 దావీదు ఇశ్రాయేలీయులందరిమీద రాజుగా అభిషేకము చేయబడెనని విని, ఫిలిష్తీయులందరు దావీదును వెదకి పట్టుకొనుటకై బయలుదేరగా దావీదు ఆ సంగతి విని వారిని ఎదుర్కొనబోయెను.

1dina 14:8 daaveedu iSraayaeleeyulaMdarimeeda raajugaa abhishaekamu chaeyabaDenani vini, philishteeyulaMdaru daaveedunu vedaki paTTukonuTakai bayaludaeragaa daaveedu aa saMgati vini vaarini edurkonabOyenu.

1దిన 14:9 ఫిలిష్తీయులు వచ్చి రెఫాయీముల లోయలో దిగిరి.

1dina 14:9 philishteeyulu vachchi rephaayeemula lOyalO digiri.

1దిన 14:10 ఫిలిష్తీయులమీదికి నేను పోయినయెడల నీవు వారిని నాచేతికి అప్పగించుదువా? అని దావీదు దేవునియొద్ద విచారణచేయగా యెహోవా పొమ్ము, నేను వారిని నీచేతికి అప్పగించెదనని సెలవిచ్చెను.

1dina 14:10 philishteeyulameediki naenu pOyinayeDala neevu vaarini naachaetiki appagiMchuduvaa? ani daaveedu daevuniyodda vichaaraNachaeyagaa yehOvaa pommu, naenu vaarini neechaetiki appagiMchedanani selavichchenu.

1దిన 14:11 వారు బయల్పెరాజీమునకు వచ్చినప్పుడు దావీదు అచ్చట వారిని హతముచేసి జలప్రవాహములు కొట్టుకొనిపోవునట్లు యెహోవా నా శత్రువులను నా యెదుట నిలువకుండ నాశనము చేసెననుకొని ఆ స్థలమునకు బయల్పెరాజీము2 అను పేరుపెట్టెను.

1dina 14:11 vaaru bayalperaajeemunaku vachchinappuDu daaveedu achchaTa vaarini hatamuchaesi jalapravaahamulu koTTukonipOvunaTlu yehOvaa naa Satruvulanu naa yeduTa niluvakuMDa naaSanamu chaesenanukoni aa sthalamunaku bayalperaajeemu2 anu paerupeTTenu.

1దిన 14:12 వారు అచ్చట తమ దేవతలను విడిచిపెట్టిపోగా వాటిని అగ్నిచేత కాల్చివేయవలెనని దావీదు సెలవిచ్చెను.

1dina 14:12 vaaru achchaTa tama daevatalanu viDichipeTTipOgaa vaaTini agnichaeta kaalchivaeyavalenani daaveedu selavichchenu.

1దిన 14:13 ఫిలిష్తీయులు మరల ఆ లోయలోనికి దిగిరాగా

1dina 14:13 philishteeyulu marala aa lOyalOniki digiraagaa

1దిన 14:14 దావీదు తిరిగి దేవునియొద్ద విచారణ చేసెను. అందుకు దేవుడు నీవు వారిని తరుముకొని పోక వారిని తప్పించుకొని చుట్టు తిరిగి కంబళిచెట్లకు ఎదురుగా నిలిచి

1dina 14:14 daaveedu tirigi daevuniyodda vichaaraNa chaesenu. aMduku daevuDu neevu vaarini tarumukoni pOka vaarini tappiMchukoni chuTTu tirigi kaMbaLicheTlaku edurugaa nilichi

1దిన 14:15 కంబళిచెట్ల కొనలయందు కాళ్లచప్పుడు నీకు వినబడునప్పుడు వారితో యుద్ధము కలుపుటకై బయలుదేరి వారిమీద పడుము; ఆ చప్పుడు వినబడునప్పుడు ఫిలిష్తీయుల దండును హతము చేయుటకై దేవుడు నీకు ముందుగా బయలువెళ్లియున్నాడని తెలిసికొనుమని సెలవిచ్చెను.

1dina 14:15 kaMbaLicheTla konalayaMdu kaaLlachappuDu neeku vinabaDunappuDu vaaritO yuddhamu kalupuTakai bayaludaeri vaarimeeda paDumu; aa chappuDu vinabaDunappuDu philishteeyula daMDunu hatamu chaeyuTakai daevuDu neeku muMdugaa bayaluveLliyunnaaDani telisikonumani selavichchenu.

1దిన 14:16 దేవుడు తనకు సెలవిచ్చిన ప్రకారము దావీదు చేయగా ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల సైన్యమును గిబియోను మొదలుకొని గాజెరువరకు తరిమి హతముచేసిరి.

1dina 14:16 daevuDu tanaku selavichchina prakaaramu daaveedu chaeyagaa iSraayaeleeyulu philishteeyula sainyamunu gibiyOnu modalukoni gaajeruvaraku tarimi hatamuchaesiri.

1దిన 14:17 కాబట్టి దావీదు కీర్తి ఇశ్రాయేలీయుల ప్రదేశములందంతట ప్రసిద్ధియాయెను; యెహోవా అతని భయము అన్యజనులకందరికి కలుగజేసెను.

1dina 14:17 kaabaTTi daaveedu keerti iSraayaeleeyula pradaeSamulaMdaMtaTa prasiddhiyaayenu; yehOvaa atani bhayamu anyajanulakaMdariki kalugajaesenu.

BIBLE Nestam

*Disciples of JESUS*

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 15

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 15:1 దావీదు తనకొరకు దావీదుపురమందు ఇండ్లు కట్టించెను; దేవుని మందసమునకు ఒక స్థలమును సిద్ధపరచి, దానిమీద గుడారమొకటి వేయించెను.

1dina 15:1 daaveedu tanakoraku daaveedupuramaMdu iMDlu kaTTiMchenu; daevuni maMdasamunaku oka sthalamunu siddhaparachi, daanimeeda guDaaramokaTi vaeyiMchenu.

1దిన 15:2 మందసమును ఎత్తుటకును నిత్యము తనకు సేవ చేయుటకును యెహోవా లేవీయులను ఏర్పరచుకొనెనని చెప్పి వారు తప్ప మరి ఎవరును దేవుని మందసమును ఎత్తకూడదని దావీదు ఆజ్ఞ ఇచ్చెను.

1dina 15:2 maMdasamunu ettuTakunu nityamu tanaku saeva chaeyuTakunu yehOvaa laeveeyulanu aerparachukonenani cheppi vaaru tappa mari evarunu daevuni maMdasamunu ettakooDadani daaveedu aaj~na ichchenu.

1దిన 15:3 అంతట దావీదు తాను యెహోవా మందసమునకు సిద్ధపరచిన స్థలమునకు దాని తీసికొనివచ్చుటకై ఇశ్రాయేలీయులనందరిని యెరూషలేమునకు సమాజముగా కూర్చెను.

1dina 15:3 aMtaTa daaveedu taanu yehOvaa maMdasamunaku siddhaparachina sthalamunaku daani teesikonivachchuTakai iSraayaeleeyulanaMdarini yerooshalaemunaku samaajamugaa koorchenu.

1దిన 15:4 అహరోను సంతతివారిని

1dina 15:4 aharOnu saMtativaarini

1దిన 15:5 లేవీయులైన కహాతు సంతతివారి అధిపతియగు ఊరీయేలును వాని బంధువులలో నూట ఇరువదిమందిని,

1dina 15:5 laeveeyulaina kahaatu saMtativaari adhipatiyagu ooreeyaelunu vaani baMdhuvulalO nooTa iruvadimaMdini,

1దిన 15:6 మెరారీయులలో అధిపతియైన అశాయాను వాని బంధువులలో రెండువందల ఇరువది మందిని,

1dina 15:6 meraareeyulalO adhipatiyaina aSaayaanu vaani baMdhuvulalO reMDuvaMdala iruvadi maMdini,

1దిన 15:7 గెర్షోను సంతతివారి కధిపతియగు యోవేలును వాని బంధువులలో నూట ముప్పదిమందిని,

1dina 15:7 gershOnu saMtativaari kadhipatiyagu yOvaelunu vaani baMdhuvulalO nooTa muppadimaMdini,

1దిన 15:8 ఎలీషాపాను సంతతివారి కధిపతియగు షెమయాను వాని బంధువులలో రెండువందల మందిని,

1dina 15:8 eleeshaapaanu saMtativaari kadhipatiyagu shemayaanu vaani baMdhuvulalO reMDuvaMdala maMdini,

1దిన 15:9 హెబ్రోను సంతతివారి కధిపతియగు ఎలీయేలును వాని బంధువులలో ఎనుబది మందిని

1dina 15:9 hebrOnu saMtativaari kadhipatiyagu eleeyaelunu vaani baMdhuvulalO enubadi maMdini

1దిన 15:10 ఉజ్జీయేలు సంతతివారి కధిపతియగు అమ్మినాదాబును వాని బంధువులలో నూట పండ్రెండుగురిని దావీదు సమకూర్చెను.

1dina 15:10 ujjeeyaelu saMtativaari kadhipatiyagu amminaadaabunu vaani baMdhuvulalO nooTa paMDreMDugurini daaveedu samakoorchenu.

1దిన 15:11 అంతట దావీదు యాజకులైన సాదోకును అబ్యాతారును లేవీయులైన ఊరియేలు అశాయా యోవేలు షెమయా ఎలీయేలు అమ్మీనాదాబు అనువారిని పిలిపించి వారితో ఇట్లనెను.

1dina 15:11 aMtaTa daaveedu yaajakulaina saadOkunu abyaataarunu laeveeyulaina ooriyaelu aSaayaa yOvaelu shemayaa eleeyaelu ammeenaadaabu anuvaarini pilipiMchi vaaritO iTlanenu.

1దిన 15:12 లేవీయుల పితరుల సంతతులకు మీరు పెద్దలై యున్నారు.

1dina 15:12 laeveeyula pitarula saMtatulaku meeru peddalai yunnaaru.

1దిన 15:13 ఇంతకుముందు మీరు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా మందసమును మోయక యుండుటచేతను, మనము మన దేవుడైన యెహోవాయొద్ద విధినిబట్టి విచారణ చేయకుండుటచేతను, ఆయన మనలో నాశనము కలుగజేసెను; కావున ఇప్పుడు మీరును మీవారును మిమ్మును మీరు ప్రతిష్ఠించుకొని, నేను ఆ మందసమునకు సిద్ధపరచిన స్థలమునకు దాని తేవలెను.

1dina 15:13 iMtakumuMdu meeru iSraayaeleeyula daevuDaina yehOvaa maMdasamunu mOyaka yuMDuTachaetanu, manamu mana daevuDaina yehOvaayodda vidhinibaTTi vichaaraNa chaeyakuMDuTachaetanu, aayana manalO naaSanamu kalugajaesenu; kaavuna ippuDu meerunu meevaarunu mimmunu meeru pratishThiMchukoni, naenu aa maMdasamunaku siddhaparachina sthalamunaku daani taevalenu.

1దిన 15:14 అప్పుడు యాజకులును లేవీయులును ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా మందసమును తెచ్చుటకై తమ్మును తాము ప్రతిష్ఠించుకొనిరి.

1dina 15:14 appuDu yaajakulunu laeveeyulunu iSraayaeleeyula daevuDaina yehOvaa maMdasamunu techchuTakai tammunu taamu pratishThiMchukoniri.

1దిన 15:15 తరువాత లేవీయులు యెహోవా సెలవిచ్చిన మాటనుబట్టి మోషే ఆజ్ఞాపించినట్లు దేవుని మందసమును దాని దండెలతో తమ భుజముల మీదికి ఎత్తికొనిరి.

1dina 15:15 taruvaata laeveeyulu yehOvaa selavichchina maaTanubaTTi mOshae aaj~naapiMchinaTlu daevuni maMdasamunu daani daMDelatO tama bhujamula meediki ettikoniri.

1దిన 15:16 అంతట దావీదు మీరు మీ బంధువులగు పాటకులను పిలిచి, స్వరమండలములు సితారాలు తాళములు లోనగు వాద్య విశేషములతో గంభీర ధ్వని చేయుచు, సంతోషముతో స్వరములెత్తి పాడునట్లు ఏర్పాటు చేయుడని లేవీయుల అధిపతులకు ఆజ్ఞ ఇచ్చెను.

1dina 15:16 aMtaTa daaveedu meeru mee baMdhuvulagu paaTakulanu pilichi, svaramaMDalamulu sitaaraalu taaLamulu lOnagu vaadya viSaeshamulatO gaMbheera dhvani chaeyuchu, saMtOshamutO svaramuletti paaDunaTlu aerpaaTu chaeyuDani laeveeyula adhipatulaku aaj~na ichchenu.

1దిన 15:17 కావున లేవీయులు యోవేలు కుమారుడైన హేమానును, వాని బంధువులలో బెరెక్యా కుమారుడైన ఆసాపును, తమ బంధువులగు మెరారీయులలో కూషాయాహు కుమారుడైన ఏతానును,

1dina 15:17 kaavuna laeveeyulu yOvaelu kumaaruDaina haemaanunu, vaani baMdhuvulalO berekyaa kumaaruDaina aasaapunu, tama baMdhuvulagu meraareeyulalO kooshaayaahu kumaaruDaina aetaanunu,

1దిన 15:18 వీరితోకూడ రెండవ వరుసగానున్న తమ బంధువులైన జెకర్యా బేను యహజీయేలు షెమీరా మోతు యెహీయేలు ఉన్నీ ఏలీయాబు బెనాయా మయశేయా మత్తిత్యా ఎలీప్లేహు మిక్నేయాహులనువారిని ద్వారపాలకులగు ఓబేదెదోమును యెహీయేలును పాటకులనుగా నియమించిరి.

1dina 15:18 veeritOkooDa reMDava varusagaanunna tama baMdhuvulaina jekaryaa baenu yahajeeyaelu shemeeraa mOtu yeheeyaelu unnee aeleeyaabu benaayaa mayaSaeyaa mattityaa eleeplaehu

miknaeyaahulanuvaarini dvaarapaalakulagu ObaededOmunu yeheeyaelunu paaTakulanugaa niyamiMchiri.

1దిన 15:19 పాటకులైన హేమానును ఆసాపును ఏతానును పంచలోహముల తాళములు వాయించుటకు నిర్ణయింపబడిరి.

1dina 15:19 paaTakulaina haemaanunu aasaapunu aetaanunu paMchalOhamula taaLamulu vaayiMchuTaku nirNayiMpabaDiri.

1దిన 15:20 జెకర్యా అజీయేలు షెమీరామోతు యెహీయేలు ఉన్నీ ఏలీయాబు మయశేయా బెనాయా అనువారు హెచ్చు స్వరముగల స్వరమండలములను వాయించుటకు నిర్ణయింపబడిరి.

1dina 15:20 jekaryaa ajeeyaelu shemeeraamOtu yeheeyaelu unnee aeleeyaabu mayaSaeyaa benaayaa anuvaaru hechchu svaramugala svaramaMDalamulanu vaayiMchuTaku nirNayiMpabaDiri.

1దిన 15:21 మరియు మత్తిత్యా ఎలీప్లేహు మిక్నేయాహు ఓబేదెదోము యెహీయేలు అజజ్యాహు అనువారు రాగమెత్తుటకును సితారాలు వాయించుటకును నిర్ణయింపబడిరి.

1dina 15:21 mariyu mattityaa eleeplaehu miknaeyaahu ObaededOmu yeheeyaelu ajajyaahu anuvaaru raagamettuTakunu sitaaraalu vaayiMchuTakunu nirNayiMpabaDiri.

1దిన 15:22 లేవీయుల కధిపతియైన కెనన్యా మందసమును మోయుటయందు గట్టివాడైనందున అతడు మోతక్రమము నేర్పుటకై నియమింపబడెను.

1dina 15:22 laeveeyula kadhipatiyaina kenanyaa maMdasamunu mOyuTayaMdu gaTTivaaDainaMduna ataDu mOtakramamu naerpuTakai niyamiMpabaDenu.

1దిన 15:23 బెరెక్యాయును ఎల్కానాయును మందసమునకు ముందు నడుచు కావలివారుగాను

1dina 15:23 berekyaayunu elkaanaayunu maMdasamunaku muMdu naDuchu kaavalivaarugaanu

1దిన 15:24 షెబన్యా యెహోషాపాతు నెతనేలు అమాశై జెకర్యా బెనాయా ఎలీయెజెరు అను యాజకులు దేవుని మందసమునకు ముందు బూరలు ఊదువారుగాను, ఓబేదెదోమును యెహీయాయును వెనుకతట్టు కనిపెట్టు వారుగాను నియమింపబడిరి.

1dina 15:24 shebanyaa yehOshaapaatu netanaelu amaaSai jekaryaa benaayaa eleeyejeru anu yaajakulu daevuni maMdasamunaku muMdu booralu ooduvaarugaanu, ObaededOmunu yeheeyaayunu venukataTTu kanipeTTu vaarugaanu niyamiMpabaDiri.

1దిన 15:25 దావీదును ఇశ్రాయేలీయుల పెద్దలును సహస్రాధిపతులును యెహోవా నిబంధన మందసమును ఓబేదెదోము ఇంటిలోనుండి తెచ్చుటకై ఉత్సాహముతో పోయిరి.

1dina 15:25 daaveedunu iSraayaeleeyula peddalunu sahasraadhipatulunu yehOvaa nibaMdhana maMdasamunu ObaededOmu iMTilOnuMDi techchuTakai utsaahamutO pOyiri.

1దిన 15:26 యెహోవా నిబంధన మందసమును మోయు లేవీయులకు దేవుడు సహాయముచేయగా వారు ఏడు కోడెలను ఏడు గొఱ్ఱపొట్టేళ్లను బలులుగా అర్పించిరి.

1dina 15:26 yehOvaa nibaMdhana maMdasamunu mOyu laeveeyulaku daevuDu sahaayamuchaeyagaa vaaru aeDu kODelanu aeDu go~r~rapoTTaeLlanu balulugaa arpiMchiri.

1దిన 15:27 దావీదును మందసమును మోయు లేవీయులందరును పాటకులును పాటకుల పనికి విచారణకర్తయగు కెనన్యాయును సన్నపునారతో నేయబడిన వస్త్రములు ధరించుకొనియుండిరి, దావీదును సన్నపు నారతో నేయబడిన ఏఫోదును ధరించియుండెను.

1dina 15:27 daaveedunu maMdasamunu mOyu laeveeyulaMdarunu paaTakulunu paaTakula paniki vichaaraNakartayagu kenanyaayunu sannapunaaratO naeyabaDina vastramulu dhariMchukoniyuMDiri, daaveedunu sannapu naaratO naeyabaDina aephOdunu dhariMchiyuMDenu.

1దిన 15:28 ఇశ్రాయేలీయులందరును ఆర్బాటము చేయుచు, కొమ్ములు బూరలు ఊదుచు, తాళములు కొట్టుచు, స్వరమండలములు సితారాలు వాయించుచు యెహోవా నిబంధన మందసమును తీసికొనివచ్చిరి.

1dina 15:28 iSraayaeleeyulaMdarunu aarbaaTamu chaeyuchu, kommulu booralu ooduchu, taaLamulu koTTuchu, svaramaMDalamulu sitaaraalu vaayiMchuchu yehOvaa nibaMdhana maMdasamunu teesikonivachchiri.

1దిన 15:29 యెహోవా నిబంధన మందసము దావీదుపురములోనికి రాగా సౌలు కుమార్తెయైన మీకాలు కిటికీలోనుండి చూచి రాజైన దావీదు నాట్యమాడుటయు వాయించుటయు కనుగొని తన మనస్సులో అతని హీనపరచెను.

1dina 15:29 yehOvaa nibaMdhana maMdasamu daaveedupuramulOniki raagaa saulu kumaarteyaina meekaalu kiTikeelOnuMDi choochi raajaina daaveedu naaTyamaaDuTayu vaayiMchuTayu kanugoni tana manassulO atani heenaparachenu.

BIBLE Nestam

Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 16

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 16:1 ఈ ప్రకారము వారు దేవుని మందసమును తీసికొనివచ్చి, దావీదు దానికొరకు వేయించియున్న గుడారము నడుమను దాని ఉంచి, దేవుని సన్నిధిని దహనబలులను సమాధానబలులను అర్పించిరి.

1dina 16:1 ee prakaaramu vaaru daevuni maMdasamunu teesikonivachchi, daaveedu daanikoraku vaeyiMchiyunna guDaaramu naDumanu daani uMchi, daevuni sannidhini dahanabalulanu samaadhaanabalulanu arpiMchiri.

1దిన 16:2 దహనబలులను సమాధాన బలులను దావీదు అర్పించి చాలించిన తరువాత అతడు యెహోవా నామమున జనులను దీవించి

1dina 16:2 dahanabalulanu samaadhaana balulanu daaveedu arpiMchi chaaliMchina taruvaata ataDu yehOvaa naamamuna janulanu deeviMchi

1దిన 16:3 పురుషులకేమి స్త్రీలకేమి ఇశ్రాయేలీయులందరిలో ఒక్కొక్కరికి ఒక రొట్టెను ఒక భక్ష్యమును ఒక ద్రాక్షపండ్ల అడను పంచిపెట్టెను.

1dina 16:3 purushulakaemi streelakaemi iSraayaeleeyulaMdarilO okkokkariki oka roTTenu oka bhakshyamunu oka draakshapaMDla aDanu paMchipeTTenu.

1దిన 16:4 మరియు అతడు యెహోవా మందసము ఎదుట సేవ చేయుచు, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను ప్రసిద్ధి చేయుటకును, వందించుటకును ఆయనకు స్తోత్రములు చెల్లించుటకును లేవీయులలో కొందరిని నియమించెను.

1dina 16:4 mariyu ataDu yehOvaa maMdasamu eduTa saeva chaeyuchu, iSraayaeleeyula daevuDaina yehOvaanu prasiddhi chaeyuTakunu, vaMdiMchuTakunu aayanaku stOtramulu chelliMchuTakunu laeveeyulalO koMdarini niyamiMchenu.

1దిన 16:5 వారిలో ఆసాపు అధిపతి, జెకర్యా అతని తరువాతివాడు, యెమీయేలు షెమీరామోతు యెహీయేలు మత్తిత్యా ఏలీయాబు బెనాయా ఓబేదెదోము యెహీయేలు అనువారు స్వరమండలములను సితారాలను వాయించుటకై నియమింపబడిరి, ఆసాపు తాళములను వాయించువాడు.

1dina 16:5 vaarilO aasaapu adhipati, jekaryaa atani taruvaativaaDu, yemeeyaelu shemeeraamOtu yeheeyaelu mattityaa aeleeyaabu benaayaa ObaededOmu yeheeyaelu anuvaaru svaramaMDalamulanu sitaaraalanu vaayiMchuTakai niyamiMpabaDiri, aasaapu taaLamulanu vaayiMchuvaaDu.

1దిన 16:6 బెనాయా యహజీయేలు అను యాజకులు ఎప్పుడును దేవుని నిబంధన మందసము ఎదుట బూరలు ఊదువారు.

1dina 16:6 benaayaa yahajeeyaelu anu yaajakulu eppuDunu daevuni nibaMdhana maMdasamu eduTa booralu ooduvaaru.

1దిన 16:7 ఆ దినమందు యెహోవాను స్తుతిచేయు విచారణను ఏర్పరచి, దావీదు ఆసాపుచేతికిని వాని బంధువులచేతికిని దానిని అప్పగించెను. ఆ స్తుతి విధమేమనగా

1dina 16:7 aa dinamaMdu yehOvaanu stutichaeyu vichaaraNanu aerparachi, daaveedu aasaapuchaetikini vaani baMdhuvulachaetikini daanini appagiMchenu. aa stuti vidhamaemanagaa

1దిన 16:8 యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఆయన నామమును ప్రకటన చేయుడి ఆయన కార్యములను జనములలో తెలియజేయుడి.

1dina 16:8 yehOvaaku kRtaj~nataastutulu chelliMchuDi. aayana naamamunu prakaTana chaeyuDi aayana kaaryamulanu janamulalO teliyajaeyuDi.

1దిన 16:9 ఆయననుగూర్చి పాడుడి ఆయనను కీర్తించుడి ఆయన అద్భుత క్రియలన్నిటినిగూర్చి సంభాషణ చేయుడి.

1dina 16:9 aayananugoorchi paaDuDi aayananu keertiMchuDi aayana adbhuta kriyalanniTinigoorchi saMbhaashaNa chaeyuDi.

1దిన 16:10 ఆయన పరిశుద్ధ నామమునుబట్టి అతిశయించుడి యెహోవాను వెదకువారు హృదయమునందు సంతోషించుదురు గాక.

1dina 16:10 aayana pariSuddha naamamunubaTTi atiSayiMchuDi yehOvaanu vedakuvaaru hRdayamunaMdu saMtOshiMchuduru gaaka.

1దిన 16:11 యెహోవాను ఆశ్రయించుడి ఆయన బలము నాశ్రయించుడి ఆయన సన్నిధి నిత్యము వెదకుడి.

1dina 16:11 yehOvaanu aaSrayiMchuDi aayana balamu naaSrayiMchuDi aayana sannidhi nityamu vedakuDi.

1దిన 16:12 ఆయన దాసులగు ఇశ్రాయేలు వంశస్థులారా ఆయన ఏర్పరచుకొనిన యాకోబు సంతతివారలారా

1dina 16:12 aayana daasulagu iSraayaelu vaMSasthulaaraa aayana aerparachukonina yaakObu saMtativaaralaaraa

1దిన 16:13 ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను జ్ఞాపకము చేసికొనుడి ఆయన సూచక క్రియలను ఆయన నోటి తీర్పులను జ్ఞాపకము చేసికొనుడి.

1dina 16:13 aayana chaesina aaScharyakaaryamulanu j~naapakamu chaesikonuDi aayana soochaka kriyalanu aayana nOTi teerpulanu j~naapakamu chaesikonuDi.

1దిన 16:14 ఆయన మన దేవుడైన యెహోవా ఆయన తీర్పులు భూమియందంతట జరుగుచున్నవి.

1dina 16:14 aayana mana daevuDaina yehOvaa aayana teerpulu bhoomiyaMdaMtaTa jaruguchunnavi.

1దిన 16:15 మీ సంఖ్య కొద్దిగాను మీరు స్వల్ప సంఖ్యగల జనులుగాను కనాను దేశములో అన్యులుగాను ఉండగా కొలవబడిన స్వాస్థ్యముగా దాని నీకిచ్చెదనని

1dina 16:15 mee saMkhya koddigaanu meeru svalpa saMkhyagala janulugaanu kanaanu daeSamulO anyulugaanu uMDagaa kolavabaDina svaasthyamugaa daani neekichchedanani

1దిన 16:16 ఆయన అబ్రాహాముతో చేసిన నిబంధనను

1dina 16:16 aayana abraahaamutO chaesina nibaMdhananu

1దిన 16:17 ఇస్సాకుతో చేసిన ప్రమాణమును ఏర్పాటును నిత్యము జ్ఞాపకముంచుకొనుడి.

1dina 16:17 issaakutO chaesina pramaaNamunu aerpaaTunu nityamu j~naapakamuMchukonuDi.

1దిన 16:18 వేయితరములవరకు ఆ మాట నిలుచునని ఆయన సెలవిచ్చెను.

1dina 16:18 vaeyitaramulavaraku aa maaTa niluchunani aayana selavichchenu.

1దిన 16:19 యాకోబునకు కట్టడగాను ఇశ్రాయేలునకు నిత్యనిబంధనగాను ఆయన ఆ మాటను స్థిరపరచియున్నాడు.

1dina 16:19 yaakObunaku kaTTaDagaanu iSraayaelunaku nityanibaMdhanagaanu aayana aa maaTanu sthiraparachiyunnaaDu.

1దిన 16:20 వారు జనమునుండి జనమునకును రాజ్యమునుండి రాజ్యమునకును తిరుగులాడుచుండగా

1dina 16:20 vaaru janamunuMDi janamunakunu raajyamunuMDi raajyamunakunu tirugulaaDuchuMDagaa

1దిన 16:21 నేను అభిషేకించినవారిని ముట్టవలదనియు నా ప్రవక్తలకు కీడు చేయవద్దనియు సెలవిచ్చి

1dina 16:21 naenu abhishaekiMchinavaarini muTTavaladaniyu naa pravaktalaku keeDu chaeyavaddaniyu selavichchi

1దిన 16:22 ఆయన ఎవరినైనను వారికి హింస చేయనియ్యలేదు వారి నిమిత్తము రాజులను గద్దించెను.

1dina 16:22 aayana evarinainanu vaariki hiMsa chaeyaniyyalaedu vaari nimittamu raajulanu gaddiMchenu.

1దిన 16:23 సర్వభూజనులారా, యెహోవాను సన్నుతించుడి అనుదినము ఆయన రక్షణను ప్రకటించుడి.

1dina 16:23 sarvabhoojanulaaraa, yehOvaanu sannutiMchuDi anudinamu aayana rakshaNanu prakaTiMchuDi.

1దిన 16:24 అన్యజనులలో ఆయన మహిమను ప్రచురించుడి సమస్త జనములలో ఆయన ఆశ్చర్యకార్యములను ప్రచురించుడి.

1dina 16:24 anyajanulalO aayana mahimanu prachuriMchuDi samasta janamulalO aayana aaScharyakaaryamulanu prachuriMchuDi.

1దిన 16:25 యెహోవా మహా ఘనత వహించినవాడు ఆయన బహుగా స్తుతినొందతగినవాడు సమస్త దేవతలకంటె ఆయన పూజ్యుడు.

1dina 16:25 yehOvaa mahaa ghanata vahiMchinavaaDu aayana bahugaa stutinoMdataginavaaDu samasta daevatalakaMTe aayana poojyuDu.

1దిన 16:26 జనముల దేవతలన్నియు వట్టి విగ్రహములే యెహోవా ఆకాశ వైశాల్యమును సృజించినవాడు.

1dina 16:26 janamula daevatalanniyu vaTTi vigrahamulae yehOvaa aakaaSa vaiSaalyamunu sRjiMchinavaaDu.

1దిన 16:27 ఘనతా ప్రభావములు ఆయన సన్నిధిని ఉన్నవి బలమును సంతోషమును ఆయనయొద్ద ఉన్నవి.

1dina 16:27 ghanataa prabhaavamulu aayana sannidhini unnavi balamunu saMtOshamunu aayanayodda unnavi.

1దిన 16:28 జనముల కుటుంబములారా, యెహోవాకు చెల్లించుడి. మహిమా బలమును యెహోవాకు చెల్లించుడి.

1dina 16:28 janamula kuTuMbamulaaraa, yehOvaaku chelliMchuDi. mahimaa balamunu yehOvaaku chelliMchuDi.

1దిన 16:29 యెహోవా నామమునకు తగిన మహిమను ఆయనకు చెల్లించుడి నైవేద్యములుచేత పుచ్చుకొని ఆయన సన్నిధిని చేరుడి పరిశుద్ధాలంకారములగు ఆభరణములను ధరించుకొని ఆయన యెదుట సాగిలపడుడి.

1dina 16:29 yehOvaa naamamunaku tagina mahimanu aayanaku chelliMchuDi naivaedyamuluchaeta puchchukoni aayana sannidhini chaeruDi pariSuddhaalaMkaaramulagu aabharaNamulanu dhariMchukoni aayana yeduTa saagilapaDuDi.

1దిన 16:30 భూజనులారా, ఆయన సన్నిధిని వణకుడి అప్పుడు భూలోకము కదలకుండును అప్పుడది స్థిరపరచబడును.

1dina 16:30 bhoojanulaaraa, aayana sannidhini vaNakuDi appuDu bhoolOkamu kadalakuMDunu appuDadi sthiraparachabaDunu.

1దిన 16:31 యెహోవా ఏలుచున్నాడని జనములలో చాటించుడి. ఆకాశములు ఆనందించునుగాక భూమి సంతోషించునుగాక

1dina 16:31 yehOvaa aeluchunnaaDani janamulalO chaaTiMchuDi. aakaaSamulu aanaMdiMchunugaaka bhoomi saMtOshiMchunugaaka

1దిన 16:32 సముద్రమును దాని సంపూర్ణతయు ఘోషించునుగాక పొలములును వాటియందుండు సర్వమును సంతోషించునుగాక. యెహోవా వేంచేయుచున్నాడు.

1dina 16:32 samudramunu daani saMpoorNatayu ghOshiMchunugaaka polamulunu vaaTiyaMduMDu sarvamunu saMtOshiMchunugaaka. yehOvaa vaeMchaeyuchunnaaDu.

1దిన 16:33 భూజనులకు తీర్పు తీర్చుటకై యెహోవా వేంచేయుచున్నాడు వనవృక్షములు ఆయన సన్నిధిని ఉత్సయించును.

1dina 16:33 bhoojanulaku teerpu teerchuTakai yehOvaa vaeMchaeyuchunnaaDu vanavRkshamulu aayana sannidhini utsayiMchunu.

1దిన 16:34 యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండును. ఆయనను స్తుతించుడి.

1dina 16:34 yehOvaa dayaaLuDu, aayana kRpa niraMtaramuMDunu. aayananu stutiMchuDi.

1దిన 16:35 దేవా మా రక్షకా, మమ్మును రక్షించుము మమ్మును చేర్చుకొనుము.

1dina 16:35 daevaa maa rakshakaa, mammunu rakshiMchumu mammunu chaerchukonumu.

1దిన 16:36 మేము నీ పరిశుద్ధనామమునకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించునట్లు నిన్ను స్తుతించుచు అతిశయించునట్లు అన్యజనుల వశములోనుండి మమ్మును విడిపింపుము. అని ఆయనను బతిమాలుకొనుడి. ఇశ్రాయేలీయులకు దేవుడైన యెహోవా యుగములన్నిటను స్తోత్రము నొందునుగాక. ఈలాగున వారు పాడగా జనులందరు ఆమేన్ అని చెప్పి యెహోవాను స్తుతించిరి.

1dina 16:36 maemu nee pariSuddhanaamamunaku kRtaj~nataastutulu chelliMchunaTlu ninnu stutiMchuchu atiSayiMchunaTlu anyajanula vaSamulOnuMDi mammunu viDipiMpumu. ani aayananu batimaalukonuDi. iSraayaeleeyulaku daevuDaina yehOvaa yugamulanniTanu stOtramu noMdunugaaka. eelaaguna vaaru paaDagaa janulaMdaru aamaen^ ani cheppi yehOvaanu stutiMchiri.

1దిన 16:37 అప్పుడు మందసము ముందర నిత్యమును కావలసిన అనుదిన సేవ జరుపుటకై దావీదు అచ్చట యెహోవా నిబంధన మందసముమీద ఆసాపును అతని సహోదరులను నియమించెను. ఓబేదెదోమును వారి సహోదరులైన అరువది ఎనిమిది మందిని

1dina 16:37 appuDu maMdasamu muMdara nityamunu kaavalasina anudina saeva jarupuTakai daaveedu achchaTa yehOvaa nibaMdhana maMdasamumeeda aasaapunu atani sahOdarulanu niyamiMchenu. ObaededOmunu vaari sahOdarulaina aruvadi enimidi maMdini

1దిన 16:38 యెదూతూను కుమారుడైన ఓబేదెదోమును హోసాను ద్వారపాలకులుగా నియమించెను

1dina 16:38 yedootoonu kumaaruDaina ObaededOmunu hOsaanu dvaarapaalakulugaa niyamiMchenu

1దిన 16:39 గిబియోనులోని ఉన్నత స్థలముననున్న యెహోవా గుడారముమీదను అచ్చటి బలిపీఠముమీదను యెహోవా ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమందు వ్రాయబడియున్న ప్రకారము

1dina 16:39 gibiyOnulOni unnata sthalamunanunna yehOvaa guDaaramumeedanu achchaTi balipeeThamumeedanu yehOvaa iSraayaeleeyulaku aaj~naapiMchina dharmaSaastramaMdu vraayabaDiyunna prakaaramu

1దిన 16:40 ఉదయాస్తమయములయందు అనుదినమున నిత్యమైన దహనబలిని ఆయనకు అర్పించుటకై అచ్చట అతడు యాజకుడైన సాదోకును అతని సహోదరులైన యాజకులను నియమించెను.

1dina 16:40 udayaastamayamulayaMdu anudinamuna nityamaina dahanabalini aayanaku arpiMchuTakai achchaTa ataDu yaajakuDaina saadOkunu atani sahOdarulaina yaajakulanu niyamiMchenu.

1దిన 16:41 యెహోవా కృప నిత్యముండునని ఆయనను స్తుతి చేయుటకై వీరితోకూడ హేమానును యెదూతూనును పేళ్ల వరుసను ఉదాహరింపబడిన మరికొందరిని నియమించెను.

1dina 16:41 yehOvaa kRpa nityamuMDunani aayananu stuti chaeyuTakai veeritOkooDa haemaanunu yedootoonunu paeLla varusanu udaahariMpabaDina marikoMdarini niyamiMchenu.

1దిన 16:42 బూరలు ఊదుటకును తాళములను వాయించుటకును దేవునిగూర్చి పాడతగిన గీతములను వాద్యములతో వినిపించుటకును వీరిలోనుండు హేమానును యెదూతూనును అతడు నియమించెను. మరియు యెదూతూను కుమారులను అతడు ద్వారపాలకులుగా నియమించెను.

1dina 16:42 booralu ooduTakunu taaLamulanu vaayiMchuTakunu daevunigoorchi paaDatagina geetamulanu vaadyamulatO vinipiMchuTakunu veerilOnuMDu haemaanunu yedootoonunu ataDu niyamiMchenu. mariyu yedootoonu kumaarulanu ataDu dvaarapaalakulugaa niyamiMchenu.

1దిన 16:43 తరువాత జనులందరును తమ తమ యిండ్లకు వెళ్లిపోయిరి; దావీదును తన యింటివారిని దీవించుటకై వారియొద్దకు పోయెను.

1dina 16:43 taruvaata janulaMdarunu tama tama yiMDlaku veLlipOyiri; daaveedunu tana yiMTivaarini deeviMchuTakai vaariyoddaku pOyenu.

BIBLE Nestam

Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 17

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

1దిన 17:1 దావీదు తన యింటనుండి ప్రవక్తయైన నాతానును పిలిపించి నేను దేవదారు మ్రానులతో కట్టబడిన నగరులో నివాసము చేయుచున్నాను; యెహోవా నిబంధన మందసము తెరలచాటున నున్నదని చెప్పగా

1dina 17:1 daaveedu tana yiMTanuMDi pravaktayaina naataanunu pilipiMchi naenu daevadaaru mraanulatO kaTTabaDina nagarulO nivaasamu chaeyuchunnaanu; yehOvaa nibaMdhana maMdasamu teralachaaTuna nunnadani cheppagaa

1దిన 17:2 నాతాను దేవుడు నీకు తోడైయున్నాడు, నీ హృదయమందున్నదంతయు చేయుమని దావీదుతో అనెను.

1dina 17:2 naataanu daevuDu neeku tODaiyunnaaDu, nee hRdayamaMdunnadaMtayu chaeyumani daaveedutO anenu.

1దిన 17:3 ఆ రాత్రియందు దేవుని వాక్కు నాతానునకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను.

1dina 17:3 aa raatriyaMdu daevuni vaakku naataanunaku pratyakshamai yeelaagu selavichchenu.

1దిన 17:4 నీవు పోయి నా సేవకుడైన దావీదుతో ఇట్లనుము యెహోవా సెలవిచ్చునదేమనగా నా నివాసమునకై యొక ఆలయము కట్టించుట నీచేత కాదు.

1dina 17:4 neevu pOyi naa saevakuDaina daaveedutO iTlanumu yehOvaa selavichchunadaemanagaa naa nivaasamunakai yoka aalayamu kaTTiMchuTa neechaeta kaadu.

1దిన 17:5 ఇశ్రాయేలీయులను రప్పించిన నాటనుండి నేటివరకు నేను ఒక యింటిలో నివాసము చేయక, ఒకానొక గుడారములోను ఒకానొక డేరాలోను నివాసము చేసితిని.

1dina 17:5 iSraayaeleeyulanu rappiMchina naaTanuMDi naeTivaraku naenu oka yiMTilO nivaasamu chaeyaka, okaanoka guDaaramulOnu okaanoka DaeraalOnu nivaasamu chaesitini.

1దిన 17:6 నేను ఇశ్రాయేలీయులందరి మధ్యను సంచరించిన కాలమంతయు మీరు నాకొరకు దేవదారు మ్రానులతో ఆలయము కట్టకుంటిరేమి యని, నా జనమును మేపవలసినదని నేను ఆజ్ఞాపించిన ఇశ్రాయేలీయుల న్యాయాధిపతులలో ఎవరితోనైనను నేనొక మాటయైన పలికియుంటినా?

1dina 17:6 naenu iSraayaeleeyulaMdari madhyanu saMchariMchina kaalamaMtayu meeru naakoraku daevadaaru mraanulatO aalayamu kaTTakuMTiraemi yani, naa janamunu maepavalasinadani naenu

aaj~naapiMchina iSraayaeleeyula nyaayaadhipatulalO evaritOnainanu naenoka maaTayaina palikiyuMTinaa?

1దిన 17:7 కావున నీవు నా సేవకుడైన దావీదుతో చెప్పవలసినదేమనగా సైన్యములకు అధిపతియగు యెహోవా ఈ ప్రకారము సెలవిచ్చుచున్నాడు నీవు నా జనులైన ఇశ్రాయేలీయుల మీద అధిపతివై యుండునట్లు, గొఱ్ఱలవెంబడి తిరుగుచున్న నిన్ను గొఱ్ఱల దొడ్డినుండి తీసికొని

1dina 17:7 kaavuna neevu naa saevakuDaina daaveedutO cheppavalasinadaemanagaa sainyamulaku adhipatiyagu yehOvaa ee prakaaramu selavichchuchunnaaDu neevu naa janulaina iSraayaeleeyula meeda adhipativai yuMDunaTlu, go~r~ralaveMbaDi tiruguchunna ninnu go~r~rala doDDinuMDi teesikoni

1దిన 17:8 నీవు వెళ్లిన చోట్లనెల్ల నీకు తోడుగా ఉండి, నిన్ను ద్వేషించినవారిని నీ ముందర నిలువనియ్యక నిర్మూలము చేసితిని; లోకములోని ఘనులకు కలిగియున్న పేరువంటి పేరు నీకు కలుగజేయుదును

1dina 17:8 neevu veLlina chOTlanella neeku tODugaa uMDi, ninnu dvaeshiMchinavaarini nee muMdara niluvaniyyaka nirmoolamu chaesitini; lOkamulOni ghanulaku kaligiyunna paeruvaMTi paeru neeku kalugajaeyudunu

1దిన 17:9 మరియు నేను నా జనులైన ఇశ్రాయేలీయుల కొరకు ఒక స్థలము ఏర్పరచి వారిని నాటుదును, వారు మరి తిరుగులాడక తమ స్థానమందు కాపురముందురు, పూర్వమందు జరిగినట్లును, నా జనులైన ఇశ్రాయేలీయులమీద నేను న్యాయాధిపతులను నిర్ణయించిన కాలము మొదలుకొని జరుగుచు వచ్చినట్లును, దుష్టులు వారిని ఇక శ్రమ పెట్టకుందురు;

1dina 17:9 mariyu naenu naa janulaina iSraayaeleeyula koraku oka sthalamu aerparachi vaarini naaTudunu, vaaru mari tirugulaaDaka tama sthaanamaMdu kaapuramuMduru, poorvamaMdu jariginaTlunu, naa janulaina iSraayaeleeyulameeda naenu nyaayaadhipatulanu nirNayiMchina kaalamu modalukoni jaruguchu vachchinaTlunu, dushTulu vaarini ika Srama peTTakuMduru;

1దిన 17:10 నీ పగవారినందరిని నేను అణచివేసెదను. అదియు గాక యెహోవా నీకు సంతతి కలుగజేయునని నేను నీకు తెలియజేసితిని.

1dina 17:10 nee pagavaarinaMdarini naenu aNachivaesedanu. adiyu gaaka yehOvaa neeku saMtati kalugajaeyunani naenu neeku teliyajaesitini.

1దిన 17:11 నీ జీవితదినములు తీరి నీ పితరులయొద్దకు నీవు చేరునప్పుడు నీ కుమారులవలన కలుగు నీ సంతతిని నేను స్థాపనచేసి అతని రాజ్యమును స్థిరపరచెదను.

1dina 17:11 nee jeevitadinamulu teeri nee pitarulayoddaku neevu chaerunappuDu nee kumaarulavalana kalugu nee saMtatini naenu sthaapanachaesi atani raajyamunu sthiraparachedanu.

1దిన 17:12 అతడు నాకు ఒక మందిరమును కట్టించును, అతని సింహాసనమును నేను నిత్యస్థాపన చేసెదను.

1dina 17:12 ataDu naaku oka maMdiramunu kaTTiMchunu, atani siMhaasanamunu naenu nityasthaapana chaesedanu.

1దిన 17:13 నేను అతనికి తండ్రినైయుందును, అతడు నాకు కుమారుడైయుండును; నీకంటె ముందుగా ఉన్నవానికి నా కృపను నేను చూపక మానినట్లు అతనికి నేను నా కృపను చూపక మానను.

1dina 17:13 naenu ataniki taMDrinaiyuMdunu, ataDu naaku kumaaruDaiyuMDunu; neekaMTe muMdugaa unnavaaniki naa kRpanu naenu choopaka maaninaTlu ataniki naenu naa kRpanu choopaka maananu.

1దిన 17:14 నా మందిరమందును నా రాజ్యమందును నేను నిత్యము అతని స్థిరపరచెదను, అతని సింహాసనము ఎన్నటికిని స్థిరముగా నుండునని అతనికి తెలియజేయుము.

1dina 17:14 naa maMdiramaMdunu naa raajyamaMdunu naenu nityamu atani sthiraparachedanu, atani siMhaasanamu ennaTikini sthiramugaa nuMDunani ataniki teliyajaeyumu.

1దిన 17:15 నాతాను తనకు ప్రత్యక్షమైనదానిబట్టి యీ మాటలన్నిటిని దావీదునకు తెలియజేయగా

1dina 17:15 naataanu tanaku pratyakshamainadaanibaTTi yee maaTalanniTini daaveedunaku teliyajaeyagaa

1దిన 17:16 రాజైన దావీదు వచ్చి యెహోవా సన్నిధిని కూర్చుండి ఈలాగు మనవి చేసెను దేవా యెహోవా, నీవు నన్ను ఇంత హెచ్చులోనికి తెచ్చుటకు నేను ఎంతటివాడను? నా యిల్లు ఏమాత్రపుది?

1dina 17:16 raajaina daaveedu vachchi yehOvaa sannidhini koorchuMDi eelaagu manavi chaesenu daevaa yehOvaa, neevu nannu iMta hechchulOniki techchuTaku naenu eMtaTivaaDanu? naa yillu aemaatrapudi?

1దిన 17:17 దేవా, యిది నీ దృష్టికి స్వల్ప విషయమే; దేవా యెహోవా, నీవు రాబోవు బహుకాలమువరకు నీ సేవకుని సంతతినిగూర్చి సెలవిచ్చి, మనుష్యునితో మనుష్యుడు మాటలాడునట్లు దయ పాలించి నాతో మాటలాడి, నా సంతతి ఘనతజెందునని మాట యిచ్చియున్నావు.

1dina 17:17 daevaa, yidi nee dRshTiki svalpa vishayamae; daevaa yehOvaa, neevu raabOvu bahukaalamuvaraku nee saevakuni saMtatinigoorchi selavichchi, manushyunitO manushyuDu maaTalaaDunaTlu daya paaliMchi naatO maaTalaaDi, naa saMtati ghanatajeMdunani maaTa yichchiyunnaavu.

1దిన 17:18 నీ దాసుడనగు నాకు కలుగబోవు ఘనతనుగూర్చి దావీదను నీ దాసుడనైన నేను నీతో మరి ఏమని మనవి చేసెదను? నీవు నీ దాసుని ఎరుగుదువు.

1dina 17:18 nee daasuDanagu naaku kalugabOvu ghanatanugoorchi daaveedanu nee daasuDanaina naenu neetO mari aemani manavi chaesedanu? neevu nee daasuni eruguduvu.

1దిన 17:19 యెహోవా నీ దాసుని నిమిత్తమే నీ చిత్తప్రకారము ఈ మహా ఘనత కలుగునని నీవు తెలియజేసియున్నావు, అతని నిమిత్తమే నీవు ఈ గొప్ప కార్యమును చేసియున్నావు.

1dina 17:19 yehOvaa nee daasuni nimittamae nee chittaprakaaramu ee mahaa ghanata kalugunani neevu teliyajaesiyunnaavu, atani nimittamae neevu ee goppa kaaryamunu chaesiyunnaavu.

1దిన 17:20 యెహోవా, మేము మా చెవులతో వినినదంతయు నిజము, నీవంటి వాడెవడును లేడు, నీవు తప్ప మరి ఏ దేవుడును లేడు.

1dina 17:20 yehOvaa, maemu maa chevulatO vininadaMtayu nijamu, neevaMTi vaaDevaDunu laeDu, neevu tappa mari ae daevuDunu laeDu.

1దిన 17:21 నీ జనులైన ఇశ్రాయేలీయులవంటి జనము భూలోకమందు ఏది? ఐగుప్తులోనుండి నీవు విమోచించిన నీ జనులయెదుట నిలువనీయక నీవు అనేక జనములను తోలివేసినందువలన నీవు మహా భయంకరమైన పేరు తెచ్చుకొంటివి. వారు నీ స్వంత జనులగునట్లు వారిని విమోచించుటకై దేవుడవైన నీవు బయలుదేరితివి

1dina 17:21 nee janulaina iSraayaeleeyulavaMTi janamu bhoolOkamaMdu aedi? aiguptulOnuMDi neevu vimOchiMchina nee janulayeduTa niluvaneeyaka neevu anaeka janamulanu tOlivaesinaMduvalana neevu mahaa bhayaMkaramaina paeru techchukoMTivi. vaaru nee svaMta

janulagunaTlu vaarini vimOchiMchuTakai daevuDavaina neevu bayaludaeritivi

1దిన 17:22 నీ జనులైన ఇశ్రాయేలీయులు నిత్యము నీకు జనులగునట్లు నీవాలాగున చేసితివి; యెహోవావైన నీవు వారికి దేవుడవై యున్నావు

1dina 17:22 nee janulaina iSraayaeleeyulu nityamu neeku janulagunaTlu neevaalaaguna chaesitivi; yehOvaavaina neevu vaariki daevuDavai yunnaavu

1దిన 17:23 యెహోవా, ఇప్పుడు నీ దాసుని గూర్చియు అతని సంతతిని గూర్చియు నీవు సెలవిచ్చిన మాట నిత్యము స్థిరమగును గాక.

1dina 17:23 yehOvaa, ippuDu nee daasuni goorchiyu atani saMtatini goorchiyu neevu selavichchina maaTa nityamu sthiramagunu gaaka.

1దిన 17:24 ఇశ్రాయేలీయుల దేవుడైన సైన్యములకు అధిపతియగు యెహోవా ఇశ్రాయేలీయులకు దేవుడైయున్నాడని నీ పేరు ఎన్నటికిని ఘనపరచబడునట్లు నీవు సెలవిచ్చిన మాట నిశ్చయముగా స్థిరపరచబడును గాక; మరియు నీ దాసుడైన దావీదు సంతతి నీ యెదుట స్థిరపరచబడునుగాక.

1dina 17:24 iSraayaeleeyula daevuDaina sainyamulaku adhipatiyagu yehOvaa iSraayaeleeyulaku daevuDaiyunnaaDani nee paeru ennaTikini ghanaparachabaDunaTlu neevu selavichchina maaTa niSchayamugaa sthiraparachabaDunu gaaka; mariyu nee daasuDaina daaveedu saMtati nee yeduTa sthiraparachabaDunugaaka.

1దిన 17:25 దేవా నీకు సంతతి కలుగజేసెదనని నీ దాసునికి నీవు తెలియజేసియున్నావు గనుక నీ సన్నిధిని విన్నపము చేయుటకు నీ దాసునికి మనోధైర్యము కలిగెను.

1dina 17:25 daevaa neeku saMtati kalugajaesedanani nee daasuniki neevu teliyajaesiyunnaavu ganuka nee sannidhini vinnapamu chaeyuTaku nee daasuniki manOdhairyamu kaligenu.

1దిన 17:26 యెహోవా, నీవు దేవుడవైయుండి నీ దాసునికి ఈ మేలు దయచేసెదనని సెలవిచ్చియున్నావు.

1dina 17:26 yehOvaa, neevu daevuDavaiyuMDi nee daasuniki ee maelu dayachaesedanani selavichchiyunnaavu.

1దిన 17:27 ఇప్పుడు నీ దాసుని సంతతి నిత్యము నీ సన్నిధిని ఉండునట్లుగా దానిని ఆశీర్వదింప నను(గహించియున్నావు. యెహోవా, నీవు ఆశీర్వ దించినయెడల అది ఎన్నటికిని ఆశీర్వదింపబడి యుండును. ఇదియైన తరువాత దావీదు ఫిలిష్తీయులను జయించి,

1dina 17:27 ippuDu nee daasuni saMtati nityamu nee sannidhini uMDunaTlugaa daanini aaSeervadiMpa nanugrahiMchiyunnaavu. yehOvaa, neevu aaSeerva diMchinayeDala adi ennaTikini aaSeervadiMpabaDi yuMDunu. idiyaina taruvaata daaveedu philishteeyulanu jayiMchi,

BIBLE Nestam
Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 18

# English Transliteration Parallel Bible




www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

1దిన 18:1 వారిని లోపరచి, గాతు పట్టణమును దాని గ్రామములును ఫిలిష్తీయుల వశమున నుండకుండ వాటిని పట్టుకొనెను.

1dina 18:1 vaarini lOparachi, gaatu paTTaNamunu daani graamamulunu philishteeyula vaSamuna nuMDakuMDa vaaTini paTTukonenu.

1దిన 18:2 అతడు మోయాబీయులను జయించగా వారు దావీదునకు కప్పముకట్టు దాసులైరి.

1dina 18:2 ataDu mOyaabeeyulanu jayiMchagaa vaaru daaveedunaku kappamukaTTu daasulairi.

1దిన 18:3 సోబా రాజైన హదరెజెరు యూఫ్రటీసు నదివరకు తన రాజ్యమును వ్యాపించుటకై బయలుదేరగా హమాతునొద్ద దావీదు అతనిని ఓడించి

1dina 18:3 sObaa raajaina hadarejeru yoophraTeesu nadivaraku tana raajyamunu vyaapiMchuTakai bayaludaeragaa hamaatunodda daaveedu atanini ODiMchi

1దిన 18:4 అతనియొద్దనుండి వెయ్యి రథములను ఏడువేల గుఱ్ఱపు రౌతులను ఇరువదివేల కాల్బలమును పట్టుకొనెను. దావీదు ఆ రథములలో నూరింటికి కావలసిన గుఱ్ఱములను ఉంచుకొని కడమవాటికన్నిటికి చీలమండ నరములు తెగవేయించెను.

1dina 18:4 ataniyoddanuMDi veyyi rathamulanu aeDuvaela gu~r~rapu rautulanu iruvadivaela kaalbalamunu paTTukonenu. daaveedu aa rathamulalO nooriMTiki kaavalasina gu~r~ramulanu uMchukoni kaDamavaaTikanniTiki cheelamaMDa naramulu tegavaeyiMchenu.

1దిన 18:5 సోబా రాజైన హదరెజెరునకు సహాయము చేయవలెనని దమస్కులోని సిరియనులు రాగా దావీదు ఆ సిరియనులలో ఇరువదిరెండు వేలమందిని హతము చేసెను.

1dina 18:5 sObaa raajaina hadarejerunaku sahaayamu chaeyavalenani damaskulOni siriyanulu raagaa daaveedu aa siriyanulalO iruvadireMDu vaelamaMdini hatamu chaesenu.

1దిన 18:6 తరువాత దావీదు సిరియా సంబంధమైన దమస్కులో కావలి సైన్యమును ఉంచెను; సిరియనులు దావీదునకు కప్పముకట్టు సేవకులైరి. ఈ ప్రకారము దావీదు పోయిన చోట్లనెల్ల యెహోవా అతనికి సహాయము చేయుచు వచ్చెను.

1dina 18:6 taruvaata daaveedu siriyaa saMbaMdhamaina damaskulO kaavali sainyamunu uMchenu; siriyanulu daaveedunaku kappamukaTTu saevakulairi. ee prakaaramu daaveedu pOyina chOTlanella yehOvaa ataniki sahaayamu chaeyuchu vachchenu.

1దిన 18:7 మరియు హదరెజెరు సేవకులు పట్టుకొనియున్న బంగారు డాళ్లను దావీదు తీసికొని యెరూషలేమునకు చేర్చెను.

1dina 18:7 mariyu hadarejeru saevakulu paTTukoniyunna baMgaaru DaaLlanu daaveedu teesikoni yerooshalaemunaku chaerchenu.

1దిన 18:8 హదరెజెరుయొక్క పట్టణములైన టిబ్హతులోనుండియు, కూనులోనుండియు దావీదు బహు విస్తారమైన యిత్తడిని తీసికొనివచ్చెను. దానితో సొలొమోను ఇత్తడి సముద్రమును స్తంభములును ఇత్తడి వస్తువులను చేయించెను.

1dina 18:8 hadarejeruyokka paTTaNamulaina TibhatulOnuMDiyu, koonulOnuMDiyu daaveedu bahu vistaaramaina yittaDini teesikonivachchenu. daanitO solomOnu ittaDi samudramunu staMbhamulunu ittaDi vastuvulanu chaeyiMchenu.

1దిన 18:9 దావీదు సోబా రాజైన హదరెజెరుయొక్క సైన్యమంతటిని ఓడించిన వర్తమానము హమాతు రాజైన తోహూకు వినబడెను.

1dina 18:9 daaveedu sObaa raajaina hadarejeruyokka sainyamaMtaTini ODiMchina vartamaanamu hamaatu raajaina tOhooku vinabaDenu.

1దిన 18:10 హదరెజెరునకును తోహూకును విరోధము కలిగియుండెను గనుక రాజైన దావీదు హదరెజెరుతో యుద్ధముచేసి అతని నోడించినందుకై దావీదుయొక్క క్షేమము తెలిసికొనుటకును, అతనితో శుభవచనములు పలుకుటకును, బంగారముతోను వెండితోను ఇత్తడితోను చేయబడిన సకల విధములైన పాత్రలనిచ్చి, తోహూ తన కుమారుడైన హదోరమును అతనియొద్దకు పంపెను.

1dina 18:10 hadarejerunakunu tOhookunu virOdhamu kaligiyuMDenu ganuka raajaina daaveedu hadarejerutO yuddhamuchaesi atani nODiMchinaMdukai daaveeduyokka kshaemamu telisikonuTakunu, atanitO Subhavachanamulu palukuTakunu, baMgaaramutOnu veMDitOnu ittaDitOnu chaeyabaDina sakala vidhamulaina paatralanichchi, tOhoo tana kumaaruDaina hadOramunu ataniyoddaku paMpenu.

1దిన 18:11 ఈ వస్తువులను కూడ రాజైన దావీదు తాను ఎదోమీయులయొద్ద నుండియు, మోయాబీయులయొద్ద నుండియు, అమ్మోనీయులయొద్ద నుండియు, ఫిలిష్తీయులయొద్ద నుండియు, అమాలేకీయులయొద్ద నుండియు తీసికొనిన వెండి బంగారములతో పాటుగా యెహోవాకు ప్రతిష్ఠించెను.

1dina 18:11 ee vastuvulanu kooDa raajaina daaveedu taanu edOmeeyulayodda nuMDiyu, mOyaabeeyulayodda nuMDiyu, ammOneeyulayodda nuMDiyu, philishteeyulayodda nuMDiyu, amaalaekeeyulayodda nuMDiyu teesikonina veMDi baMgaaramulatO paaTugaa yehOvaaku pratishThiMchenu.

1దిన 18:12 మరియు సెరూయా కుమారుడైన అబీషై ఉప్పులోయలో ఎదోమీయులలో పదునెనిమిది వేల మందిని హతము చేసెను.

1dina 18:12 mariyu serooyaa kumaaruDaina abeeshai uppulOyalO edOmeeyulalO padunenimidi vaela maMdini hatamu chaesenu.

1దిన 18:13 దావీదు ఎదోములో కావలి సైన్యమును ఉంచెను, ఎదోమీయులందరును అతనికి సేవకులైరి, దావీదు పోయిన చోట్లనెల్ల యెహోవా అతని రక్షించెను.

1dina 18:13 daaveedu edOmulO kaavali sainyamunu uMchenu, edOmeeyulaMdarunu ataniki saevakulairi, daaveedu pOyina chOTlanella yehOvaa atani rakshiMchenu.

1దిన 18:14 ఈ ప్రకారము దావీదు ఇశ్రాయేలీయులందరిమీదను రాజైయుండి తన జనులందరికిని నీతిన్యాయములను జరిగించెను.

1dina 18:14 ee prakaaramu daaveedu iSraayaeleeyulaMdarimeedanu raajaiyuMDi tana janulaMdarikini neetinyaayamulanu jarigiMchenu.

1దిన 18:15 సెరూయా కుమారుడైన యోవాబు సైన్యాధిపతియై యుండెను; అహీలూదు కుమారుడైన యెహోషాపాతు రాజ్యపు దస్తావేజులమీద నుండెను;

1dina 18:15 serooyaa kumaaruDaina yOvaabu sainyaadhipatiyai yuMDenu; aheeloodu kumaaruDaina yehOshaapaatu raajyapu dastaavaejulameeda nuMDenu;

1దిన 18:16 అహీటూబు కుమారుడైన సాదోకును అబ్యాతారు కుమారుడైన అబీమెలెకును యాజకులు, షవ్షా శాస్త్రి;

1dina 18:16 aheeToobu kumaaruDaina saadOkunu abyaataaru kumaaruDaina abeemelekunu yaajakulu, shavshaa Saastri;

1దిన 18:17 యెహోయాదా కుమారుడైన బెనాయా కెరేతీయులకును పెలేతీయులకును అధిపతియై యుండెను; మరియు దావీదుయొక్క కుమారులు రాజునకు సహాయులై యుండిరి.

1dina 18:17 yehOyaadaa kumaaruDaina benaayaa keraeteeyulakunu pelaeteeyulakunu adhipatiyai yuMDenu; mariyu daaveeduyokka kumaarulu raajunaku sahaayulai yuMDiri.

BIBLE Nestam
Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 19

## English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 19:1 ఇదియైన తరువాత అమ్మోనీయుల రాజైన నాహాషు చనిపోగా అతని కుమారుడు అతనికి మారుగా రాజాయెను.

1dina 19:1 idiyaina taruvaata ammOneeyula raajaina naahaashu chanipOgaa atani kumaaruDu ataniki maarugaa raajaayenu.

1దిన 19:2 అప్పుడు దావీదు హానూను తండ్రియైన నాహాషు నాయెడల దయచూపించెను గనుక నేను అతని కుమారునియెడల దయచూపెదనని యనుకొని, అతని తండ్రి నిమిత్తము అతని పరామర్శించుటకు దూతలను పంపెను. దావీదు సేవకులు హానూనును పరామర్శించుటకై అమ్మోనీయుల దేశమునకు వచ్చినప్పుడు

1dina 19:2 appuDu daaveedu haanoonu taMDriyaina naahaashu naayeDala dayachoopiMchenu ganuka naenu atani kumaaruniyeDala dayachoopedanani yanukoni, atani taMDri nimittamu atani paraamarSiMchuTaku dootalanu paMpenu. daaveedu saevakulu haanoonunu paraamarSiMchuTakai ammOneeyula daeSamunaku vachchinappuDu

1దిన 19:3 అమ్మోనీయుల యధిపతులు హానూనుతో నిన్ను పరామర్శించుటకై నీయొద్దకు దావీదు దూతలను పంపుట నీ తండ్రిని ఘనపరచుటకే అని నీవనుకొనుచున్నావా? దేశమును తరచి చూచి దాని నాశనము చేయుటకేగదా అతని సేవకులు నీయొద్దకు వచ్చియున్నారు అని మనవి చేయగా

1dina 19:3 ammOneeyula yadhipatulu haanoonutO ninnu paraamarSiMchuTakai neeyoddaku daaveedu dootalanu paMpuTa nee taMDrini ghanaparachuTakae ani neevanukonuchunnaavaa? daeSamunu tarachi choochi daani naaSanamu chaeyuTakaegadaa atani saevakulu neeyoddaku vachchiyunnaaru ani manavi chaeyagaa

1దిన 19:4 హానూను దావీదు సేవకులను పట్టుకొని, వారిని గొరిగించి, వారి వస్త్రములు పిరుదులు దిగకుండునట్లు నడిమికి కత్తిరించి వారిని పంపివేసెను.

1dina 19:4 haanoonu daaveedu saevakulanu paTTukoni, vaarini gorigiMchi, vaari vastramulu pirudulu digakuMDunaTlu naDimiki kattiriMchi vaarini paMpivaesenu.

1దిన 19:5 ఆ మనుష్యులు ఇంటికి వచ్చుచుండగా కొందరువచ్చి వారిని గూర్చిన వార్త దావీదునకు తెలియజేసిరి; వారు బహు లజ్జాక్రాంతులై యుండిరిగనుక వారికి ఎదురుగా మనుష్యులను పంపి మీ గడ్డములు పెరుగుదనుక మీరు యెరికోలో ఉండి తరువాత రండని రాజు వారికి వర్తమానమంపెను.

1dina 19:5 aa manushyulu iMTiki vachchuchuMDagaa koMdaruvachchi vaarini goorchina vaarta daaveedunaku teliyajaesiri; vaaru bahu lajjaakraaMtulai yuMDiriganuka vaariki edurugaa manushyulanu paMpi mee gaDDamulu perugudanuka meeru yerikOlO uMDi taruvaata raMDani raaju vaariki vartamaanamaMpenu.

1దిన 19:6 అమ్మోనీయులు దావీదునకు తమయందు అసహ్యము పుట్టించితిమని తెలిసికొనినప్పుడు హానూనును అమ్మోనీయులును అరామ్నహరయీము నుండియు, సిరియా మయకానుండియు సోబానుండియు రథములను గుఱ్ఱపురౌతులను రెండువేల మణుగుల వెండిఇచ్చి బాడిగెకు కుదుర్చుకొనిరి.

1dina 19:6 ammOneeyulu daaveedunaku tamayaMdu asahyamu puTTiMchitimani telisikoninappuDu haanoonunu ammOneeyulunu araamnaharayeemu nuMDiyu, siriyaa mayakaanuMDiyu sObaanuMDiyu rathamulanu gu~r~rapurautulanu reMDuvaela maNugula veMDiichchi baaDigeku kudurchukoniri.

1దిన 19:7 ముప్పది రెండువేల రథములతో వచ్చునట్లు జీతమిచ్చి మయకా రాజును అతని జనులను కుదుర్చుకొనిరి; వీరు వచ్చి మేదెబా ముందరితట్టున దిగిరి, అమ్మోనీయులు తమ తమ పట్టణములలోనుండి కూడుకొని యుద్ధము చేయుటకు వచ్చిరి.

1dina 19:7 muppadi reMDuvaela rathamulatO vachchunaTlu jeetamichchi mayakaa raajunu atani janulanu kudurchukoniri; veeru vachchi maedebaa muMdaritaTTuna digiri, ammOneeyulu tama tama paTTaNamulalOnuMDi kooDukoni yuddamu chaeyuTaku vachchiri.

1దిన 19:8 దావీదు ఈ సంగతి విని యోవాబును సైన్యములోని పరాక్రమశాలుల నందరిని పంపెను.

1dina 19:8 daaveedu ee saMgati vini yOvaabunu sainyamulOni paraakramaSaalula naMdarini paMpenu.

1దిన 19:9 అమ్మోనీయులు బయలుదేరి పట్టణపు గవినియొద్ద యుద్ధపంక్తులు తీర్చిరి, వచ్చిన రాజులు ప్రత్యేకముగా బయట భూమిలో యుద్ధమునకు సిద్ధముగా నిలిచిరి.

1dina 19:9 ammOneeyulu bayaludaeri paTTaNapu gaviniyodda yuddhapaMktulu teerchiri, vachchina raajulu pratyaekamugaa bayaTa bhoomilO yuddhamunaku siddhamugaa nilichiri.

1దిన 19:10 తాను రెండు సైన్యముల మధ్యను చిక్కుబడియుండుట చూచి, యోవాబు ఇశ్రాయేలీయులలోని శ్రేష్ఠులలో పరాక్రమశాలులను ఏర్పరచుకొని, సిరియనులకు ఎదురుగా వారిని పంక్తులు తీర్చి,

1dina 19:10 taanu reMDu sainyamula madhyanu chikkubaDiyuMDuTa choochi, yOvaabu iSraayaeleeyulalOni SraeshThulalO paraakramaSaalulanu aerparachukoni, siriyanulaku edurugaa vaarini paMktulu teerchi,

1దిన 19:11 కడమ జనులను అమ్మోనీయులకు ఎదురుగా వ్యూహపరచి, తన సహోదరుడైన అబీషైకి అప్పగించి యిట్లనెను

1dina 19:11 kaDama janulanu ammOneeyulaku edurugaa vyoohaparachi, tana sahOdaruDaina abeeshaiki appagiMchi yiTlanenu

1దిన 19:12 సిరియనుల బలమునకు నేను నిలువలేక పోయినయెడల నీవు నాకు సహాయము చేయవలెను, అమ్మోనీయుల బలమునకు నీవు నిలువలేక పోయినయెడల నేను నీకు సహాయము చేయుదును.

1dina 19:12 siriyanula balamunaku naenu niluvalaeka pOyinayeDala neevu naaku sahaayamu chaeyavalenu, ammOneeyula balamunaku neevu niluvalaeka pOyinayeDala naenu neeku sahaayamu chaeyudunu.

1దిన 19:13 ధైర్యము కలిగియుండుము, మనము మన జనుల నిమిత్తమును మన దేవుని పట్టణముల నిమిత్తమును ధీరత్వము చూపుదము; యెహోవా తన దృష్టికి ఏది మంచిదో దాని చేయునుగాక.

1dina 19:13 dhairyamu kaligiyuMDumu, manamu mana janula nimittamunu mana daevuni paTTaNamula nimittamunu dheeratvamu choopudamu; yehOvaa tana dRshTiki aedi maMchidO daani chaeyunugaaka.

1దిన 19:14 ఆ ప్రకారము యోవాబును అతనితో కూడ నున్న జనమును సిరియనులతో యుద్ధము కలుపుటకై చేరపోగా వారు నిలువలేక అతని యెదుటనుండి తిరిగి పారిపోయిరి.

1dina 19:14 aa prakaaramu yOvaabunu atanitO kooDa nunna janamunu siriyanulatO yuddhamu kalupuTakai chaerapOgaa vaaru niluvalaeka atani yeduTanuMDi tirigi paaripOyiri.

1దిన 19:15 సిరియనులు తిరిగి పారిపోవుట అమ్మోనీయులు చూచినప్పుడు వారును అతని సహోదరుడైన అబీషై ముందర నిలువలేక తిరిగి పారిపోయి పట్టణములో చొచ్చిరి, యోవాబు మరలి యెరూషలేమునకు వచ్చెను.

1dina 19:15 siriyanulu tirigi paaripOvuTa ammOneeyulu choochinappuDu vaarunu atani sahOdaruDaina abeeshai muMdara niluvalaeka tirigi paaripOyi paTTaNamulO chochchiri, yOvaabu marali yerooshalaemunaku vachchenu.

1దిన 19:16 తాము ఇశ్రాయేలీయుల చేతిలో ఓడిపోతిమని సిరియనులు తెలిసికొనినప్పుడు వారు దూతలను పంపి, యేటి ఆవలి సిరియనులను పిలిపించుకొనిరి, హదరెజెరుయొక్క సైన్యాధిపతియైన షోపకు వారికి నాయకుడాయెను.

1dina 19:16 taamu iSraayaeleeyula chaetilO ODipOtimani siriyanulu telisikoninappuDu vaaru dootalanu paMpi, yaeTi aavali siriyanulanu pilipiMchukoniri, hadarejeruyokka sainyaadhipatiyaina shOpaku vaariki naayakuDaayenu.

1దిన 19:17 దావీదు ఆ సంగతి తెలిసికొని ఇశ్రాయేలీయులనందరిని సమకూర్చి యొర్దాను దాటి వారికి ఎదురుపడి వారియెదుట సైన్యములను వ్యూహపరచెను, దావీదు సిరియనులకు ఎదురుగా సైన్యములను పంక్తులు తీర్చినప్పుడు వారు అతనితో యుద్ధము చేసిరి.

1dina 19:17 daaveedu aa saMgati telisikoni iSraayaeleeyulanaMdarini samakoorchi yordaanu daaTi vaariki edurupaDi vaariyeduTa sainyamulanu vyoohaparachenu, daaveedu siriyanulaku edurugaa sainyamulanu paMktulu teerchinappuDu vaaru atanitO yuddhamu chaesiri.

1దిన 19:18 అయితే సిరియనులు ఇశ్రాయేలీయుల యెదుట నిలువక తిరిగి పారిపోయిరి; దావీదు సిరియనులలో ఏడువేల రథికులను నలుబది వేల కాల్బలమును హతముచేసి సైన్యాధిపతియైన షోపకును చంపివేసెను.

1dina 19:18 ayitae siriyanulu iSraayaeleeyula yeduTa niluvaka tirigi paaripOyiri; daaveedu siriyanulalO aeDuvaela rathikulanu nalubadi vaela kaalbalamunu hatamuchaesi sainyaadhipatiyaina shOpakunu chaMpivaesenu.

1దిన 19:19 తాము ఇశ్రాయేలీయుల చేతిలో ఓడిపోతిమని హదరెజెరుయొక్క సేవకులు తెలిసికొనినప్పుడు వారు దావీదుతో సమాధానపడి అతనికి సేవకులైరి. అంతటినుండి సిరియనులు అమ్మోనీయులకు సహాయము చేయుటకు మనస్సులేక యుండిరి.

1dina 19:19 taamu iSraayaeleeyula chaetilO ODipOtimani hadarejeruyokka saevakulu telisikoninappuDu vaaru daaveedutO samaadhaanapaDi ataniki saevakulairi. aMtaTinuMDi siriyanulu ammOneeyulaku sahaayamu chaeyuTaku manassulaeka yuMDiri.

BIBLE Nestam
Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

# adhyaayamu 20

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 20:1 మరుసటి యేట రాజులు యుద్ధమునకు బయలుదేరు కాలమున యోవాబు సైన్యములో శూరులైన వారిని సమకూర్చి, అమ్మోనీయుల దేశమును పాడుచేసివచ్చి రబ్బాకు ముట్టడివేసెను; దావీదు యెరూషలేములోనే యుండగా యోవాబు రబ్బాను ఓడించి జనులను హతము చేసెను.

1dina 20:1 marusaTi yaeTa raajulu yuddhamunaku bayaludaeru kaalamuna yOvaabu sainyamulO Soorulaina vaarini samakoorchi, ammOneeyula daeSamunu paaDuchaesivachchi rabbaaku muTTaDivaesenu; daaveedu yerooshalaemulOnae yuMDagaa yOvaabu rabbaanu ODiMchi janulanu hatamu chaesenu.

1దిన 20:2 దావీదు వచ్చి వారి రాజు తలమీదనున్న కిరీటమును తీసికొనెను; దాని యెత్తు రెండు మణుగుల బంగారము, అందులో రత్నములు చెక్కియుండెను, దానిని దావీదు ధరించెను. మరియు అతడు బహు విస్తారమైన కొల్లసొమ్ము ఆ పట్టణములోనుండి తీసికొనిపోయెను.

1dina 20:2 daaveedu vachchi vaari raaju talameedanunna kireeTamunu teesikonenu; daani yettu reMDu maNugula baMgaaramu, aMdulO ratnamulu chekkiyuMDenu, daanini daaveedu dhariMchenu. mariyu ataDu bahu vistaaramaina kollasommu aa paTTaNamulOnuMDi teesikonipOyenu.

1దిన 20:3 దానియందున్న జనులను అతడు వెలుపలికి కొనిపోయి, వారిలో కొందరిని రంపములతో కోయించెను, కొందరిని ఇనుపదంతెలతో చీరించెను; కొందరిని గొడ్డళ్ళతో నరికించెను. ఈ ప్రకారము అతడు అమ్మోనీయుల పట్టణములన్నిటికిని చేసెను, అంతట దావీదును జనులందరును యెరూషలేమునకు తిరిగివచ్చిరి.

1dina 20:3 daaniyaMdunna janulanu ataDu velupaliki konipOyi, vaarilO koMdarini raMpamulatO kOyiMchenu, koMdarini inupadaMtelatO cheeriMchenu; koMdarini goDDaLLatO narikiMchenu. ee prakaaramu ataDu ammOneeyula paTTaNamulanniTikini chaesenu, aMtaTa daaveedunu janulaMdarunu yerooshalaemunaku tirigivachchiri.

1దిన 20:4 అటు తరువాత గెజెరులోనున్న ఫిలిష్తీయులతో యుద్ధము కలుగగా హుషాతీయుడైన సిబ్బెకై రెఫాయీయుల సంతతివాడగు సిప్పయి అను నొకని హతము చేసెను, అందువలన ఫిలిష్తీయులు లొంగుబాటునకు తేబడిరి.

1dina 20:4 aTu taruvaata gejerulOnunna philishteeyulatO yuddhamu kalugagaa hushaateeyuDaina sibbekai rephaayeeyula saMtativaaDagu

sippayi anu nokani hatamu chaesenu, aMduvalana philishteeyulu loMgubaaTunaku taebaDiri.

1దిన 20:5 మరల ఫిలిష్తీయులతో యుద్ధము జరుగగా యాయీరు కుమారుడైన ఎల్హానాను గిత్తీయుడైన గొల్యాతు సహోదరుడగు లహ్మీని చంపెను. వాని యీటె నేతగాని దోనెయంత పెద్దది.

1dina 20:5 marala philishteeyulatO yuddhamu jarugagaa yaayeeru kumaaruDaina elhaanaanu gitteeyuDaina golyaatu sahOdaruDagu lahmeeni chaMpenu. vaani yeeTe naetagaani dOneyaMta peddadi.

1దిన 20:6 మరల గాతులో యుద్ధము జరిగెను; మంచి యెత్తరియగు ఒకడు అచ్చట ఉండెను, వానికి చేతి చేతికి కాలి కాలికి ఆరేసి చొప్పున ఇరువది నాలుగు వ్రేళ్లుండెను, వాడు రెఫాయీయుల సంతతివాడు.

1dina 20:6 marala gaatulO yuddhamu jarigenu; maMchi yettariyagu okaDu achchaTa uMDenu, vaaniki chaeti chaetiki kaali kaaliki aaraesi choppuna iruvadi naalugu vraeLluMDenu, vaaDu rephaayeeyula saMtativaaDu.

1దిన 20:7 వాడు ఇశ్రాయేలీయులను దూషింపగా దావీదు సహోదరుడైన షిమ్యాకు పుట్టిన యోనాతాను వాని చంపెను.

1dina 20:7 vaaDu iSraayaeleeyulanu dooshiMpagaa daaveedu sahOdaruDaina shimyaaku puTTina yOnaataanu vaani chaMpenu.

1దిన 20:8 గాతులోనున్న రెఫాయీయుల సంతతివారగు వీరు దావీదు చేతను అతని సేవకుల చేతను హతులైరి.

1dina 20:8 gaatulOnunna rephaayeeyula saMtativaaragu veeru daaveedu chaetanu atani saevakula chaetanu hatulairi.

BIBLE Nestam

Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 21

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 21:1 తరువాత సాతాను ఇశ్రాయేలునకు విరోధముగా లేచి, ఇశ్రాయేలీయులను లెక్కించుటకు దావీదును ప్రేరేపింపగా

1dina 21:1 taruvaata saataanu iSraayaelunaku virOdhamugaa laechi, iSraayaeleeyulanu lekkiMchuTaku daaveedunu praeraepiMpagaa

1దిన 21:2 దావీదు యోవాబునకును జనులయొక్క అధిపతులకును మీరు వెళ్లి బెయేర్షెబా మొదలుకొని దాను వరకు ఉండు ఇశ్రాయేలీయులను ఎంచి, వారి సంఖ్య నాకు తెలియుటకై నాయొద్దకు దాని తీసికొనిరండని ఆజ్ఞ ఇచ్చెను.

1dina 21:2 daaveedu yOvaabunakunu janulayokka adhipatulakunu meeru veLli beyaershebaa modalukoni daanu varaku uMDu iSraayaeleeyulanu eMchi, vaari saMkhya naaku teliyuTakai naayoddaku daani teesikoniraMDani aaj~na ichchenu.

1దిన 21:3 అందుకు యోవాబు రాజా నా యేలినవాడా, యెహోవా తన జనులను ఇప్పుడున్నవారికంటె నూరంతలు ఎక్కువమందిని చేయునుగాక; వారందరు నా యేలినవాని దాసులుకారా? నా యేలినవానికి ఈ విచారణ యేల? ఇది జరుగవలసిన హేతువేమి? జరిగినయెడల ఇశ్రాయేలీయులకు శిక్ష కలుగును అని మనవిచేసెను.

1dina 21:3 aMduku yOvaabu raajaa naa yaelinavaaDaa, yehOvaa tana janulanu ippuDunnavaarikaMTe nooraMtalu ekkuvamaMdini chaeyunugaaka; vaaraMdaru naa yaelinavaani daasulukaaraa? naa yaelinavaaniki ee vichaaraNa yaela? idi jarugavalasina haetuvaemi? jariginayeDala iSraayaeleeyulaku Siksha kalugunu ani manavichaesenu.

1దిన 21:4 అయినను యోవాబు మాట చెల్లక రాజు మాటయే చెల్లెను గనుక యోవాబు ఇశ్రాయేలు దేశమందంతట సంచరించి తిరిగి యెరూషలేమునకు వచ్చి జనుల సంఖ్య వెరసి దావీదునకు అప్పగించెను.

1dina 21:4 ayinanu yOvaabu maaTa chellaka raaju maaTayae chellenu ganuka yOvaabu iSraayaelu daeSamaMdaMtaTa saMchariMchi tirigi yerooshalaemunaku vachchi janula saMkhya verasi daaveedunaku appagiMchenu.

1దిన 21:5 ఇశ్రాయేలీయులందరిలో కత్తి దూయువారు పదకొండు లక్షల మందియు యూదా వారిలో కత్తి దూయువారు నాలుగు లక్షల డెబ్బదివేల మందియు సంఖ్యకు వచ్చిరి.

1dina 21:5 iSraayaeleeyulaMdarilO katti dooyuvaaru padakoMDu lakshala maMdiyu yoodaa vaarilO katti dooyuvaaru naalugu lakshala Debbadivaela maMdiyu saMkhyaku vachchiri.

1దిన 21:6 రాజు మాట యోవాబునకు అసహ్యముగా ఉండెను గనుక అతడు లేవి బెన్యామీను గోత్ర సంబంధులను ఆ సంఖ్యలో చేర్చలేదు.

1dina 21:6 raaju maaTa yOvaabunaku asahyamugaa uMDenu ganuka ataDu laevi benyaameenu gOtra saMbaMdhulanu aa saMkhyalO chaerchalaedu.

1దిన 21:7 ఈ కార్యము దేవుని దృష్టికి ప్రతికూలమగుటచేత ఆయన ఇశ్రాయేలీయులను బాధపెట్టెను.

1dina 21:7 ee kaaryamu daevuni dRshTiki pratikoolamaguTachaeta aayana iSraayaeleeyulanu baadhapeTTenu.

1దిన 21:8 దావీదు నేను ఈ కార్యముచేసి అధికపాపము తెచ్చుకొంటిని, నేను మిక్కిలి అవివేకముగా ప్రవర్తించితిని, ఇప్పుడు నీ దాసుని దోషము పరిహరించుమని దేవునితో మొఱ్ఱపెట్టగా

1dina 21:8 daaveedu naenu ee kaaryamuchaesi adhikapaapamu techchukoMTini, naenu mikkili avivaekamugaa pravartiMchitini, ippuDu nee daasuni dOshamu parihariMchumani daevunitO mo~r~rapeTTagaa

1దిన 21:9 యెహోవా దావీదునకు దర్శకుడగు గాదుతో ఈలాగు సెలవిచ్చెను నీవు వెళ్లి దావీదుతో ఇట్లనుము.

1dina 21:9 yehOvaa daaveedunaku darSakuDagu gaadutO eelaagu selavichchenu neevu veLli daaveedutO iTlanumu.

1దిన 21:10 యెహోవా సెలవిచ్చునదేమనగా మూడు విషయములు నేను నీయెదుట నుంచుచున్నాను, వాటిలో ఒకదానిని నీవు కోరుకొనినయెడల దాని నీకు చేయుదును.

1dina 21:10 yehOvaa selavichchunadaemanagaa mooDu vishayamulu naenu neeyeduTa nuMchuchunnaanu, vaaTilO okadaanini neevu kOrukoninayeDala daani neeku chaeyudunu.

1దిన 21:11 కావున గాదు దావీదు నొద్దకు వచ్చి యిట్లనెను

1dina 21:11 kaavuna gaadu daaveedu noddaku vachchi yiTlanenu

1దిన 21:12 మూడేండ్లపాటు కరవు కలుగుట, మూడు నెలలపాటు నీ శత్రువులు కత్తిదూసి నిన్ను తరుమగా నీవు వారియెదుట నిలువలేక నశించిపోవుట, మూడు దినములపాటు దేశమందు యెహోవా కత్తి, అనగా తెగులు నిలుచుటచేత యెహోవా దూత ఇశ్రాయేలీయుల దేశమందంతట నాశనము

కలుగజేయుట, అను వీటిలో ఒకదానిని నీవు కోరుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడు; కావున నన్ను పంపిన వానికి నేను ఏమి ప్రత్యుత్తరమియ్యవలెనో దాని యోచించుము.

1dina 21:12 mooDaeMDlapaaTu karavu kaluguTa, mooDu nelalapaaTu nee Satruvulu kattidoosi ninnu tarumagaa neevu vaariyeduTa niluvalaeka naSiMchipOvuTa, mooDu dinamulapaaTu daeSamaMdu yehOvaa katti, anagaa tegulu niluchuTachaeta yehOvaa doota iSraayaeleeyula daeSamaMdaMtaTa naaSanamu kalugajaeyuTa, anu veeTilO okadaanini neevu kOrukonumani yehOvaa selavichchuchunnaaDu; kaavuna nannu paMpina vaaniki naenu aemi pratyuttaramiyyavalenO daani yOchiMchumu.

1దిన 21:13 అందుకు దావీదు నేను మిక్కిలి యిరుకులో చిక్కియున్నాను; యెహోవా మహా కృపగలవాడు, నేను మనుష్యులచేతిలో పడక ఆయనచేతిలోనే పడుదును గాక అని గాదుతో అనెను.

1dina 21:13 aMduku daaveedu naenu mikkili yirukulO chikkiyunnaanu; yehOvaa mahaa kRpagalavaaDu, naenu manushyulachaetilO paDaka aayanachaetilOnae paDudunu gaaka ani gaadutO anenu.

1దిన 21:14 కావున యెహోవా ఇశ్రాయేలీయులమీదికి తెగులు పంపగా ఇశ్రాయేలీయులలో డెబ్బదివేలమంది చచ్చిరి.

1dina 21:14 kaavuna yehOvaa iSraayaeleeyulameediki tegulu paMpagaa iSraayaeleeyulalO DebbadivaelamaMdi chachchiri.

1దిన 21:15 యెరూషలేమును నాశనము చేయుటకై దేవుడు ఒక దూతను పంపెను; అతడు నాశనము చేయబోవుచుండగా యెహోవా చూచి ఆ చేటు విషయమై సంతాపమొంది నాశనముచేయు దూతతో చాలును, ఇప్పుడు నీ చెయ్యి ఆపుమని సెలవియ్యగా ఆ దూత యెబూసీయుడైన ఒర్నాను కళ్లమునొద్ద నిలిచెను.

1dina 21:15 yerooshalaemunu naaSanamu chaeyuTakai daevuDu oka dootanu paMpenu; ataDu naaSanamu chaeyabOvuchuMDagaa yehOvaa choochi aa chaeTu vishayamai saMtaapamoMdi naaSanamuchaeyu dootatO chaalunu, ippuDu nee cheyyi aapumani selaviyyagaa aa doota yebooseeyuDaina ornaanu kaLlamunodda nilichenu.

1దిన 21:16 దావీదు కన్నులెత్తి చూడగా, భూమ్యాకాశముల మధ్యను నిలుచుచు, వరదీసిన కత్తి చేతపట్టుకొని దానిని యెరూషలేముమీద చాపిన యెహోవా దూత కనబడెను. అప్పుడు దావీదును పెద్దలును గోనె పట్టలు కప్పుకొనినవారై సాష్టాంగపడగా

1dina 21:16 daaveedu kannuletti chooDagaa, bhoomyaakaaSamula madhyanu niluchuchu, varadeesina katti chaetapaTTukoni daanini yerooshalaemumeeda chaapina yehOvaa doota kanabaDenu. appuDu daaveedunu peddalunu gOne paTTalu kappukoninavaarai saashTaaMgapaDagaa

1దిన 21:17 దావీదు జనులను ఎంచుమని ఆజ్ఞ ఇచ్చినవాడను నేనే గదా? పాపము చేసి చెడుతనము జరిగించినవాడను నేనే గదా? గొఱ్ఱలవంటివారగు వీరేమి చేసిరి? నా దేవుడవైన యెహోవా, బాధపెట్టు నీ చెయ్యి నీ జనులమీద నుండకుండ నామీదను నా తండ్రి యింటివారిమీదను ఉండనిమ్మని దేవునితో మనవి చేసెను.

1dina 21:17 daaveedu janulanu eMchumani aaj~na ichchinavaaDanu naenae gadaa? paapamu chaesi cheDutanamu jarigiMchinavaaDanu naenae gadaa? go~r~ralavaMTivaaragu veeraemi chaesiri? naa daevuDavaina yehOvaa, baadhapeTTu nee cheyyi nee janulameeda nuMDakuMDa naameedanu naa taMDri yiMTivaarimeedanu uMDanimmani daevunitO manavi chaesenu.

1దిన 21:18 యెబూసీయుడైన ఒర్నాను కళ్లమునందు యెహోవాకు ఒక బలిపీఠమును కట్టించుటకై దావీదు అచ్చటికి వెళ్లవలెనని దావీదునకు ఆజ్ఞనిమ్మని యెహోవా దూత గాదునకు సెలవియ్యగా

1dina 21:18 yebooseeyuDaina ornaanu kaLlamunaMdu yehOvaaku oka balipeeThamunu kaTTiMchuTakai daaveedu achchaTiki veLlavalenani daaveedunaku aaj~nanimmani yehOvaa doota gaadunaku selaviyyagaa

1దిన 21:19 యెహోవా నామమున గాదు పలికిన మాట ప్రకారము దావీదు వెళ్లెను.

1dina 21:19 yehOvaa naamamuna gaadu palikina maaTa prakaaramu daaveedu veLlenu.

1దిన 21:20 ఒర్నాను అప్పుడు గోధుమలను నూర్చుచుండెను; అతడు వెనుకకు తిరిగి దూతను చూచినప్పుడు, అతడును అతనితో కూడనున్న అతని నలుగురు కుమారులును దాగుకొనిరి.

1dina 21:20 ornaanu appuDu gOdhumalanu noorchuchuMDenu; ataDu venukaku tirigi dootanu choochinappuDu, ataDunu atanitO kooDanunna atani naluguru kumaarulunu daagukoniri.

1దిన 21:21 దావీదు ఒర్నానునొద్దకు వచ్చినప్పుడు ఒర్నాను దావీదును చూచి, కళ్లములోనుండి వెలుపలికి వచ్చి, తల నేలమట్టునకు వంచి దావీదుకు నమస్కారము చేసెను.

1dina 21:21 daaveedu ornaanunoddaku vachchinappuDu ornaanu daaveedunu choochi, kaLlamulOnuMDi velupaliki vachchi, tala naelamaTTunaku vaMchi daaveeduku namaskaaramu chaesenu.

1దిన 21:22 ఈ తెగులు జనులను విడిచిపోవునట్లుగా ఈ కళ్లపు ప్రదేశమందు నేను యెహోవాకు ఒక బలిపీఠమును కట్టించుటకై దాని నాకు తగిన క్రయమునకిమ్మని దావీదు ఒర్నానుతో అనగా

1dina 21:22 ee tegulu janulanu viDichipOvunaTlugaa ee kaLlapu pradaeSamaMdu naenu yehOvaaku oka balipeeThamunu kaTTiMchuTakai daani naaku tagina krayamunakimmani daaveedu ornaanutO anagaa

1దిన 21:23 ఒర్నాను రాజైన నా యేలినవాడు దాని తీసికొని తన దృష్టికి అనుకూలమైనట్టు చేయును గాక; ఇదిగో దహనబలులకు ఎద్దులు కట్టెలకై నురిపిడి సామగ్రి నైవేద్యమునకు గోధుమ పిండి; ఇదియంతయు నేనిచ్చెదనని దావీదుతో అనెను.

1dina 21:23 ornaanu raajaina naa yaelinavaaDu daani teesikoni tana dRshTiki anukoolamainaTTu chaeyunu gaaka; idigO dahanabalulaku eddulu kaTTelakai nuripiDi saamagri naivaedyamunaku gOdhuma piMDi; idiyaMtayu naenichchedanani daaveedutO anenu.

1దిన 21:24 రాజైన దావీదు అట్లు కాదు, నేను నీ సొత్తును ఊరక తీసికొని యెహోవాకు దహనబలులను అర్పించను, న్యాయమైన క్రయధనమిచ్చి దాని తీసికొందునని ఒర్నానుతో చెప్పి

1dina 21:24 raajaina daaveedu aTlu kaadu, naenu nee sottunu ooraka teesikoni yehOvaaku dahanabalulanu arpiMchanu, nyaayamaina krayadhanamichchi daani teesikoMdunani ornaanutO cheppi

1దిన 21:25 ఆ భూమికి ఆరువందల తులముల బంగారమును అతనికిచ్చెను.

1dina 21:25 aa bhoomiki aaruvaMdala tulamula baMgaaramunu atanikichchenu.

1దిన 21:26 పిమ్మట దావీదు యెహోవాకు అచ్చట ఒక బలిపీఠమును కట్టించి. దహనబలులను సమాధాన బలులను అర్పించి యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఆయన ఆకాశములోనుండి దహనబలిపీఠము మీదికి అగ్నివలన అతనికి ప్రత్యుత్తరమిచ్చెను.

1dina 21:26 pimmaTa daaveedu yehOvaaku achchaTa oka balipeeThamunu kaTTiMchi. dahanabalulanu samaadhaana balulanu arpiMchi yehOvaaku mo~r~rapeTTagaa aayana aakaaSamulOnuMDi dahanabalipeeThamu meediki agnivalana ataniki pratyuttaramichchenu.

1దిన 21:27 యెహోవా దూతకు ఆజ్ఞాపింపగా అతడు తన కత్తిని మరల వరలో వేసెను.

1dina 21:27 yehOvaa dootaku aaj~naapiMpagaa ataDu tana kattini marala varalO vaesenu.

1దిన 21:28 యెబూసీయుడైన ఒర్నాను కళ్లమందు యెహోవా తనకు ప్రత్యుత్తరమిచ్చెనని దావీదు తెలిసికొని అచ్చటనే బలి అర్పించెను

1dina 21:28 yebooseeyuDaina ornaanu kaLlamaMdu yehOvaa tanaku pratyuttaramichchenani daaveedu telisikoni achchaTanae bali arpiMchenu

1దిన 21:29 మోషే అరణ్యమందు చేయించిన యెహోవా నివాసపు గుడారమును దహనబలిపీఠమును ఆ కాలమందు గిబియోనులోని ఉన్నత స్థలమందుండెను.

1dina 21:29 mOshae araNyamaMdu chaeyiMchina yehOvaa nivaasapu guDaaramunu dahanabalipeeThamunu aa kaalamaMdu gibiyOnulOni unnata sthalamaMduMDenu.

1దిన 21:30 దావీదు యెహోవా దూత పట్టుకొనిన కత్తికి భయపడినవాడై దేవునియొద్ద విచారించుటకు ఆ స్థలమునకు వెళ్లలేకుండెను.

1dina 21:30 daaveedu yehOvaa doota paTTukonina kattiki bhayapaDinavaaDai daevuniyodda vichaariMchuTaku aa sthalamunaku veLlalaekuMDenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 22

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

1దిన 22:1 మరియు దేవుడైన యెహోవా నివాసస్థలము ఇదే యని ఇశ్రాయేలీయులర్పించు దహనబలులకు పీఠము ఇదేయని దావీదు సెలవిచ్చెను.

1dina 22:1 mariyu daevuDaina yehOvaa nivaasasthalamu idae yani iSraayaeleeyularpiMchu dahanabalulaku peeThamu idaeyani daaveedu selavichchenu.

1దిన 22:2 తరువాత దావీదు ఇశ్రాయేలీయుల దేశమందుండు అన్యజాతి వారిని సమకూర్చుడని ఆజ్ఞ ఇచ్చి, దేవుని మందిరమును కట్టించుటకై రాళ్లు చెక్కువారిని నియమించెను.

1dina 22:2 taruvaata daaveedu iSraayaeleeyula daeSamaMduMDu anyajaati vaarini samakoorchuDani aaj~na ichchi, daevuni maMdiramunu kaTTiMchuTakai raaLlu chekkuvaarini niyamiMchenu.

1దిన 22:3 వాకిళ్ల తలుపులకు కావలసిన మేకులకేమి చీలలకేమి విస్తారమైన యినుమును తూచ శక్యము కానంత విస్తారమైన ఇత్తడిని

1dina 22:3 vaakiLla talupulaku kaavalasina maekulakaemi cheelalakaemi vistaaramaina yinumunu toocha Sakyamu kaanaMta vistaaramaina ittaDini

1దిన 22:4 ఎంచనలవికానన్ని దేవదారు మ్రానులను దావీదు సంపాదించెను; సీదోనీయులును తూరీయులును దావీదునకు విస్తారమైన దేవదారు మ్రానులను తీసికొని వచ్చుచుండిరి.

1dina 22:4 eMchanalavikaananni daevadaaru mraanulanu daaveedu saMpaadiMchenu; seedOneeyulunu tooreeyulunu daaveedunaku vistaaramaina daevadaaru mraanulanu teesikoni vachchuchuMDiri.

1దిన 22:5 నా కుమారుడైన సొలొమోను పిన్నవయస్సుగల లేతవాడు; యెహోవాకు కట్టబోవు మందిరము దాని కీర్తినిబట్టియు అందమునుబట్టియు సకల దేశములలో ప్రసిద్ధిచెందునట్లుగా అది చాలా ఘనమైనదై యుండవలెను; కాగా దానికి కావలసిన సాధన రాశిని సిద్ధపరచెదనని చెప్పి, దావీదు తన మరణమునకు ముందు విస్తారముగా వస్తువులను సమకూర్చి యుంచెను.

1dina 22:5 naa kumaaruDaina solomOnu pinnavayassugala laetavaaDu; yehOvaaku kaTTabOvu maMdiramu daani keertinibaTTiyu aMdamunubaTTiyu sakala daeSamulalO prasiddhicheMdunaTlugaa adi chaalaa ghanamainadai yuMDavalenu; kaagaa daaniki kaavalasina saadhana raaSini siddhaparachedanani cheppi, daaveedu tana maraNamunaku muMdu vistaaramugaa vastuvulanu samakoorchi yuMchenu.

1దిన 22:6 తరువాత అతడు తన కుమారుడైన సొలొమోనును పిలిపించి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు ఒక మందిరమును కట్టవలసినదని అతనికి ఆజ్ఞ ఇచ్చెను.

1dina 22:6 taruvaata ataDu tana kumaaruDaina solomOnunu pilipiMchi iSraayaeleeyula daevuDaina yehOvaaku oka maMdiramunu kaTTavalasinadani ataniki aaj~na ichchenu.

1దిన 22:7 మరియు దావీదు సొలొమోనుతో ఇట్లనెను నా కుమారుడా, నేను నా దేవుడైన యెహోవా నామ ఘనతకొరకు ఒక మందిరమును కట్టించవలెనని నా హృదయమందు నిశ్చయము చేసికొనియుండగా

1dina 22:7 mariyu daaveedu solomOnutO iTlanenu naa kumaaruDaa, naenu naa daevuDaina yehOvaa naama ghanatakoraku oka maMdiramunu kaTTiMchavalenani naa hRdayamaMdu niSchayamu chaesikoniyuMDagaa

1దిన 22:8 యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను నీవు విస్తారముగా రక్తము ఒలికించి గొప్ప యుద్ధములు జరిగించినవాడవు, నీవు నా నామమునకు మందిరమును కట్టించకూడదు, నా సన్నిధిని నీవు విస్తారముగా రక్తము నేలమీదికి ఓడ్చితివి.

1dina 22:8 yehOvaa vaakku naaku pratyakshamai yeelaagu selavichchenu neevu vistaaramugaa raktamu olikiMchi goppa yuddhamulu jarigiMchinavaaDavu, neevu naa naamamunaku maMdiramunu kaTTiMchakooDadu, naa sannidhini neevu vistaaramugaa raktamu naelameediki ODchitivi.

1దిన 22:9 నీకు పుట్టబోవు ఒక కుమారుడు సమాధానకర్తగా నుండును; చుట్టు ఉండు అతని శత్రువులనందరిని నేను తోలివేసి అతనికి సమాధానము కలుగజేతును; అందువలన అతనికి సొలొమోను అను పేరు పెట్టబడును; అతని దినములలో ఇశ్రాయేలీయులకు సమాధానమును విశ్రాంతియు దయచేయుదును.

1dina 22:9 neeku puTTabOvu oka kumaaruDu samaadhaanakartagaa nuMDunu; chuTTu uMDu atani SatruvulanaMdarini naenu tOlivaesi ataniki samaadhaanamu kalugajaetunu; aMduvalana ataniki solomOnu anu paeru peTTabaDunu; atani dinamulalO iSraayaeleeyulaku samaadhaanamunu viSraaMtiyu dayachaeyudunu.

1దిన 22:10 అతడు నా నామమునకు ఒక మందిరమును కట్టించును, అతడు నాకు కుమారుడైయుండును, నేనతనికి తండ్రినైయుందును, ఇశ్రాయేలీయులమీద అతని రాజ్య సింహాసనమును నిత్యము స్థిరపరచుదును.

1dina 22:10 ataDu naa naamamunaku oka maMdiramunu kaTTiMchunu, ataDu naaku kumaaruDaiyuMDunu, naenataniki taMDrinaiyuMdunu, iSraayaeleeyulameeda atani raajya siMhaasanamunu nityamu sthiraparachudunu.

1దిన 22:11 నా కుమారుడా, యెహోవా నీకు తోడుగా ఉండునుగాక; నీవు వర్ధిల్లి నీ దేవుడైన యెహోవా నిన్నుగూర్చి సెలవిచ్చిన ప్రకారముగా ఆయనకు మందిరమును కట్టించుదువుగాక.

1dina 22:11 naa kumaaruDaa, yehOvaa neeku tODugaa uMDunugaaka; neevu vardhilli nee daevuDaina yehOvaa ninnugoorchi selavichchina prakaaramugaa aayanaku maMdiramunu kaTTiMchuduvugaaka.

1దిన 22:12 నీ దేవుడైన యెహోవా ధర్మశాస్త్రమును నీవు అనుసరించునట్లుగా యెహోవా నీకు వివేకమును తెలివిని అనుగ్రహించి ఇశ్రాయేలీయులమీద నీకు అధికారము దయచేయును గాక.

1dina 22:12 nee daevuDaina yehOvaa dharmaSaastramunu neevu anusariMchunaTlugaa yehOvaa neeku vivaekamunu telivini anugrahiMchi iSraayaeleeyulameeda neeku adhikaaramu dayachaeyunu gaaka.

1దిన 22:13 యెహోవా ఇశ్రాయేలీయులనుగూర్చి మోషేకు ఇచ్చిన కట్టడల ప్రకారముగాను ఆయన తీర్చిన తీర్పుల ప్రకారముగాను జరుపుకొనుటకు నీవు జాగ్రత్తపడినయెడల నీవు వృద్ధిపొందుదువు; ధైర్యము తెచ్చుకొని బలముగా ఉండుము; భయపడకుము దిగులుపడకుము.

1dina 22:13 yehOvaa iSraayaeleeyulanugoorchi mOshaeku ichchina kaTTaDala prakaaramugaanu aayana teerchina teerpula prakaaramugaanu jarupukonuTaku neevu jaagrattapaDinayeDala neevu vRddhipoMduduvu; dhairyamu techchukoni balamugaa uMDumu; bhayapaDakumu digulupaDakumu.

1దిన 22:14 ఇదిగో నేను నా కష్ట స్థితిలోనే ప్రయాసపడి యెహోవా మందిరము కొరకు రెండులక్షల మణుగుల బంగారమును పదికోట్ల మణుగుల వెండిని తూచ శక్యముకానంత విస్తారమైన యిత్తడిని యినుమును సమకూర్చియున్నాను; మ్రానులను రాళ్లను కూర్చి యుంచితిని; నీవు ఇంకను సంపాదించుదువుగాక.

1dina 22:14 idigO naenu naa kashTa sthitilOnae prayaasapaDi yehOvaa maMdiramu koraku reMDulakshala maNugula baMgaaramunu padikOTla maNugula veMDini toocha SakyamukaanaMta vistaaramaina yittaDini yinumunu samakoorchiyunnaanu; mraanulanu raaLlanu koorchi yuMchitini; neevu iMkanu saMpaadiMchuduvugaaka.

1దిన 22:15 మరియు పనిచేయతగిన విస్తారమైన శిల్పకారులును కాసె పనివారును వడ్రవారును ఏవిధమైన పనినైనను నెరవేర్చగల మంచి పనివారును నీయొద్ద ఉన్నారు.

1dina 22:15 mariyu panichaeyatagina vistaaramaina Silpakaarulunu kaase panivaarunu vaDravaarunu aevidhamaina paninainanu neravaerchagala maMchi panivaarunu neeyodda unnaaru.

1దిన 22:16 లెక్కింపలేనంత బంగారమును వెండియు ఇత్తడియు ఇనుమును నీకు ఉన్నవి; కాబట్టి నీవు పని పూనుకొనుము, యెహోవా నీకు తోడుగా ఉండును గాక.

1dina 22:16 lekkiMpalaenaMta baMgaaramunu veMDiyu ittaDiyu inumunu neeku unnavi; kaabaTTi neevu pani poonukonumu, yehOvaa neeku tODugaa uMDunu gaaka.

1దిన 22:17 మరియు తన కుమారుడైన సొలొమోనునకు సహాయము చేయవలెనని దావీదు ఇశ్రాయేలీయుల యధిపతుల కందరికిని ఆజ్ఞాపించెను.

1dina 22:17 mariyu tana kumaaruDaina solomOnunaku sahaayamu chaeyavalenani daaveedu iSraayaeleeyula yadhipatula kaMdarikini aaj~naapiMchenu.

1దిన 22:18 ఎట్లనగా మీ దేవుడైన యెహోవా మీతోకూడ ఉన్నాడు గదా? చుట్టునున్న వారివలన తొందరలేకుండ ఆయన మీకు నెమ్మది యిచ్చియున్నాడు గదా? దేశనివాసులను ఆయన నాకు వశపరచియున్నాడు, యెహోవా భయమువలనను ఆయన జనుల భయమువలనను దేశము లోపరచబడియున్నది.

1dina 22:18 eTlanagaa mee daevuDaina yehOvaa meetOkooDa unnaaDu gadaa? chuTTununna vaarivalana toMdaralaekuMDa aayana meeku nemmadi yichchiyunnaaDu gadaa? daeSanivaasulanu aayana naaku vaSaparachiyunnaaDu, yehOvaa bhayamuvalananu aayana janula bhayamuvalananu daeSamu lOparachabaDiyunnadi.

1దిన 22:19 కావున హృదయపూర్వకముగా మీ దేవుడైన యెహోవాను వెదకుటకు మీ మనస్సులు దృఢపరచుకొని, ఆయన నిబంధన మందసమును దేవునికి ప్రతిష్ఠితమైన ఉపకరణములను ఆయన

నామముకొరకు కట్టబడు ఆ మందిరములోనికి చేర్చుటకై మీరు పూనుకొని దేవుడైన యెహోవా పరిశుద్ధ స్థలమును కట్టుడి.

1dina 22:19 kaavuna hRdayapoorvakamugaa mee daevuDaina yehOvaanu vedakuTaku mee manassulu dRDhaparachukoni, aayana nibaMdhana maMdasamunu daevuniki pratishThitamaina upakaraNamulanu aayana naamamukoraku kaTTabaDu aa maMdiramulOniki chaerchuTakai meeru poonukoni daevuDaina yehOvaa pariSuddha sthalamunu kaTTuDi.

BIBLE Nestam
Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

# adhyaayamu 23

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 23:1 దావీదు ఏండ్లు నిండిన వృద్ధుడాయెను గనుక అతడు తన కుమారుడైన సొలొమోనును ఇశ్రాయేలీయుల మీద రాజుగా నియమించెను.

1dina 23:1 daaveedu aeMDlu niMDina vRddhuDaayenu ganuka ataDu tana kumaaruDaina solomOnunu iSraayaeleeyula meeda raajugaa niyamiMchenu.

1దిన 23:2 మరియు అతడు ఇశ్రాయేలీయుల యధిపతులందరిని యాజకులను లేవీయులను సమకూర్చెను.

1dina 23:2 mariyu ataDu iSraayaeleeyula yadhipatulaMdarini yaajakulanu laeveeyulanu samakoorchenu.

1దిన 23:3 అప్పుడు లేవీయులు ముప్పది సంవత్సరములు మొదలుకొని అంతకు పైవయస్సు గలవారు కవిలెలో చేర్చబడిరి; వారి సంఖ్య ముప్పది యెనిమిది వేల పురుషులు.

1dina 23:3 appuDu laeveeyulu muppadi saMvatsaramulu modalukoni aMtaku paivayassu galavaaru kavilelO chaerchabaDiri; vaari saMkhya muppadi yenimidi vaela purushulu.

1దిన 23:4 వీరిలో ఇరువది నాలుగువేలమంది యెహోవా మందిరపు పని విచారించు వారుగాను, ఆరు వేలమంది అధిపతులుగాను, న్యాయాధిపతులుగాను ఉండిరి.

1dina 23:4 veerilO iruvadi naaluguvaelamaMdi yehOvaa maMdirapu pani vichaariMchu vaarugaanu, aaru vaelamaMdi adhipatulugaanu, nyaayaadhipatulugaanu uMDiri.

1దిన 23:5 నాలుగు వేలమంది ద్వారపాలకులుగా నియమింపబడిరి. మరి నాలుగు వేలమంది స్తుతిచేయు నిమిత్తమై దావీదు చేయించిన వాద్య విశేషములతో యెహోవాను స్తుతించువారుగా నియమింపబడిరి.

1dina 23:5 naalugu vaelamaMdi dvaarapaalakulugaa niyamiMpabaDiri. mari naalugu vaelamaMdi stutichaeyu nimittamai daaveedu chaeyiMchina vaadya viSaeshamulatO yehOvaanu stutiMchuvaarugaa niyamiMpabaDiri.

1దిన 23:6 గెర్షోను కహాతు మెరారీయులు అను లేవీయులలో దావీదు వారిని వరుసలుగా విభాగించెను. గెర్షోనీయులలో లద్దాను షిమీ అనువారుండిరి.

1dina 23:6 gershOnu kahaatu meraareeyulu anu laeveeyulalO daaveedu vaarini varusalugaa vibhaagiMchenu. gershOneeyulalO laddaanu shimee anuvaaruMDiri.

1దిన 23:7 లద్దాను కుమారులు ముగ్గురు;

1dina 23:7 laddaanu kumaarulu mugguru;

1దిన 23:8 పెద్దవాడగు యెహీయేలు, జేతాము యోవేలు

1dina 23:8 peddavaaDagu yeheeyaelu, jaetaamu yOvaelu

1దిన 23:9 షిమీ కుమారులు ముగ్గురు, షెలోమీతు హజీయేలు హారాను, వీరు లద్దాను వంశముయొక్క పితరుల పెద్దలు.

1dina 23:9 shimee kumaarulu mugguru, shelOmeetu hajeeyaelu haaraanu, veeru laddaanu vaMSamuyokka pitarula peddalu.

1దిన 23:10 యహతు జీనా యూషు బెరీయా అను నలుగురును షిమీ కుమారులు.

1dina 23:10 yahatu jeenaa yooshu bereeyaa anu nalugurunu shimee kumaarulu.

1దిన 23:11 యహతు పెద్దవాడు జీనా రెండవవాడు. యూషునకును బెరీయాకును కుమారులు అనేకులు లేకపోయిరి గనుక తమ పితరుల యింటివారిలో వారు ఒక్క వంశముగా ఎంచబడిరి.

1dina 23:11 yahatu peddavaaDu jeenaa reMDavavaaDu. yooshunakunu bereeyaakunu kumaarulu anaekulu laekapOyiri ganuka tama pitarula yiMTivaarilO vaaru okka vaMSamugaa eMchabaDiri.

1దిన 23:12 కహాతు కుమారులు నలుగురు, అమ్రాము ఇస్హారు హెబ్రోను ఉజ్జీయేలు.

1dina 23:12 kahaatu kumaarulu naluguru, amraamu ishaaru hebrOnu ujjeeyaelu.

1దిన 23:13 అమ్రాము కుమారులు అహరోను మోషే; అహరోనును అతని కుమారులును నిత్యము అతి పరిశుద్ధమైన వస్తువులను ప్రతిష్ఠించుటకును, యెహోవా సన్నిధిని ధూపము వేయుటకును, ఆయన సేవ జరిగించుటకును, ఆయన నామమునుబట్టి జనులను దీవించుటకును ప్రత్యేకింపబడిరి.

1dina 23:13 amraamu kumaarulu aharOnu mOshae; aharOnunu atani kumaarulunu nityamu ati pariSuddhamaina vastuvulanu pratishThiMchuTakunu, yehOvaa sannidhini dhoopamu vaeyuTakunu, aayana saeva jarigiMchuTakunu, aayana naamamunubaTTi janulanu deeviMchuTakunu pratyaekiMpabaDiri.

1దిన 23:14 దైవజనుడగు మోషే సంతతివారు లేవి గోత్రపువారిలో ఎంచబడిరి.

1dina 23:14 daivajanuDagu mOshae saMtativaaru laevi gOtrapuvaarilO eMchabaDiri.

1దిన 23:15 మోషే కుమారులు గెర్షోము ఎలీయెజెరు.

1dina 23:15 mOshae kumaarulu gershOmu eleeyejeru.

1దిన 23:16 గెర్షోము కుమారులలో షెబూయేలు పెద్దవాడు.

1dina 23:16 gershOmu kumaarulalO shebooyaelu peddavaaDu.

1దిన 23:17 ఎలీయెజెరు కుమారులలో రెహబ్యా అను పెద్దవాడు తప్ప ఇక కుమారులు అతనికి లేకపోయిరి, అయితే రెహబ్యాకు అనేకమంది కుమారులుండిరి.

1dina 23:17 eleeyejeru kumaarulalO rehabyaa anu peddavaaDu tappa ika kumaarulu ataniki laekapOyiri, ayitae rehabyaaku anaekamaMdi kumaaruluMDiri.

1దిన 23:18 ఇస్హారు కుమారులలో షెలోమీతు పెద్దవాడు.

1dina 23:18 ishaaru kumaarulalO shelOmeetu peddavaaDu.

1దిన 23:19 హెబ్రోను కుమారులలో యెరీయా పెద్దవాడు, అమర్యా రెండవవాడు, యహజీయేలు మూడవవాడు, యెక్మెయాము నాలుగవవాడు.

1dina 23:19 hebrOnu kumaarulalO yereeyaa peddavaaDu, amaryaa reMDavavaaDu, yahajeeyaelu mooDavavaaDu, yekmeyaamu naalugavavaaDu.

1దిన 23:20 ఉజ్జీయేలు కుమారులలో మీకా పెద్దవాడు యెషీయా రెండవవాడు.

1dina 23:20 ujjeeyaelu kumaarulalO meekaa peddavaaDu yesheeyaa reMDavavaaDu.

1దిన 23:21 మెరారి కుమారులు మహలి మూషి; మహలి కుమారులు ఎలియాజరు కీషు.

1dina 23:21 meraari kumaarulu mahali mooshi; mahali kumaarulu eliyaajaru keeshu.

1దిన 23:22 ఎలియాజరు చనిపోయినప్పుడు వానికి కుమార్తెలుండిరి కాని కుమారులు లేకపోయిరి. కీషు కుమారులైన వారి సహోదరులు వారిని వివాహము చేసికొనిరి.

1dina 23:22 eliyaajaru chanipOyinappuDu vaaniki kumaarteluMDiri kaani kumaarulu laekapOyiri. keeshu kumaarulaina vaari sahOdarulu vaarini vivaahamu chaesikoniri.

1దిన 23:23 మూషి కుమారులు ముగ్గురు, మహలి ఏదెరు యెరీమోతు.

1dina 23:23 mooshi kumaarulu mugguru, mahali aederu yereemOtu.

1దిన 23:24 వీరు తమ పితరుల యింటివారినిబట్టి లేవీయులుగా ఎంచబడిరి; పితరుల యిండ్లకు పెద్దలైన వీరు ఇరువది సంవత్సరములు మొదలుకొని అంతకు పైవయస్సు గలవారై తమ తమ పేరుల లెక్కప్రకారము ఒక్కొక్కరుగా నెంచబడి యెహోవా మందిరపు సేవచేయు పనివారైయుండిరి.

1dina 23:24 veeru tama pitarula yiMTivaarinibaTTi laeveeyulugaa eMchabaDiri; pitarula yiMDlaku peddalaina veeru iruvadi saMvatsaramulu modalukoni aMtaku paivayassu galavaarai tama tama paerula lekkaprakaaramu okkokkarugaa neMchabaDi yehOvaa maMdirapu saevachaeyu panivaaraiyuMDiri.

1దిన 23:25 ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా తన జనులకు నెమ్మది దయచేసియున్నాడు గనుక వారు నిత్యము యెరూషలేములో నివాసము చేయుదురనియు

1dina 23:25 iSraayaeleeyula daevuDaina yehOvaa tana janulaku nemmadi dayachaesiyunnaaDu ganuka vaaru nityamu yerooshalaemulO nivaasamu chaeyuduraniyu

1దిన 23:26 లేవీయులుకూడ ఇకమీదట గుడారమునైనను దాని సేవకొరకైన ఉపకరణములనైనను మోయ పనిలేదనియు దావీదు సెలవిచ్చెను.

1dina 23:26 laeveeyulukooDa ikameedaTa guDaaramunainanu daani saevakorakaina upakaraNamulanainanu mOya panilaedaniyu daaveedu selavichchenu.

1దిన 23:27 దావీదు ఇచ్చిన కడవరి యాజ్ఞనుబట్టి లేవీయులలో ఇరువది సంవత్సరములు మొదలుకొని అంతకు పైవయస్సు గలవారు ఎంచబడిరి.

1dina 23:27 daaveedu ichchina kaDavari yaaj~nanubaTTi laeveeyulalO iruvadi saMvatsaramulu modalukoni aMtaku paivayassu galavaaru eMchabaDiri.

1దిన 23:28 వీరు అహరోను సంతతివారి చేతిక్రింద పని చూచుటకును, వారి వశముననున్న యెహోవా మందిర సేవకొరకై సాలలలోను గదులలోను ఉంచబడిన సకలమైన ప్రతిష్ఠిత వస్తువులను శుద్ధిచేయుటకును, దేవుని మందిర సేవకొరకైన పనిని విచారించుటకును,

1dina 23:28 veeru aharOnu saMtativaari chaetikriMda pani choochuTakunu, vaari vaSamunanunna yehOvaa maMdira saevakorakai saalalalOnu gadulalOnu uMchabaDina sakalamaina pratishThita vastuvulanu SuddhichaeyuTakunu, daevuni maMdira saevakorakaina panini vichaariMchuTakunu,

1దిన 23:29 సన్నిధి రొట్టెను నైవేద్యమునకు తగిన సన్నపు పిండిని పులుసులేని భోజ్యములను పెనములో కాల్చుదానిని పేల్చుదానిని నానావిధమైన పరిమాణములు గలవాటిని కొలతగలవాటిని విచారించుటకును,

1dina 23:29 sannidhi roTTenu naivaedyamunaku tagina sannapu piMDini pulusulaeni bhOjyamulanu penamulO kaalchudaanini paelchudaanini naanaavidhamaina parimaaNamulu galavaaTini kolatagalavaaTini vichaariMchuTakunu,

1దిన 23:30 అనుదినము ఉదయ సాయంకాలములయందు యెహోవాను గూర్చిన స్తుతి పాటలు పాడుటకును, విశ్రాంతిదినములలోను, అమావాస్యలలోను పండుగలలోను యెహోవాకు దహనబలులను అర్పింపవలసిన సమయములన్నిటిలోను, లెక్కకు సరియైనవారు వంతు ప్రకారము నిత్యము యెహోవా సన్నిధిని సేవ జరిగించుటకును నియమింపబడిరి.

1dina 23:30 anudinamu udaya saayaMkaalamulayaMdu yehOvaanu goorchina stuti paaTalu paaDuTakunu, viSraaMtidinamulalOnu, amaavaasyalalOnu paMDugalalOnu yehOvaaku dahanabalulanu arpiMpavalasina samayamulanniTilOnu, lekkaku sariyainavaaru vaMtu prakaaramu nityamu yehOvaa sannidhini saeva jarigiMchuTakunu niyamiMpabaDiri.

1దిన 23:31 సమాజపు గుడారమును కాపాడుటయు, పరిశుద్ధస్థలమును కాపాడుటయు, యెహోవా మందిరపు సేవతో సంబంధించిన పనులలో వారి సహోదరులగు అహరోను సంతతివారికి సహాయము చేయుటయు వారికి నియమింపబడిన పనియైయుండెను.

1dina 23:31 samaajapu guDaaramunu kaapaaDuTayu, pariSuddhasthalamunu kaapaaDuTayu, yehOvaa maMdirapu saevatO saMbaMdhiMchina panulalO vaari sahOdarulagu aharOnu saMtativaariki sahaayamu chaeyuTayu vaariki niyamiMpabaDina paniyaiyuMDenu.

1దిన 23:32 యెహోవా మందిరపు సేవతో సంబంధించిన పనులలో వారి సహోదరులగు అహరోను సంతతివారికి సహాయము చేయుటయు వారికి నియమింపబడిన పనియైయుండెను

1dina 23:32 yehOvaa maMdirapu saevatO saMbaMdhiMchina panulalO vaari sahOdarulagu aharOnu saMtativaariki sahaayamu chaeyuTayu vaariki niyamiMpabaDina paniyaiyuMDenu

BIBLE Nestam
Disciples of JESUS

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 24

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 24:1 అహరోను సంతతివారికి కలిగిన వంతులేవనగా, అహరోను కుమారులు నాదాబు అబీహు ఎలియాజరు ఈతామారు.

1dina 24:1 aharOnu saMtativaariki kaligina vaMtulaevanagaa, aharOnu kumaarulu naadaabu abeehu eliyaajaru eetaamaaru.

1దిన 24:2 నాదాబును అబీహుయును సంతతిలేకుండ తమ తండ్రికంటె ముందుగా చనిపోయిరి గనుక ఎలియాజరును ఈతామారును యాజకత్వము జరుపుచువచ్చిరి.

1dina 24:2 naadaabunu abeehuyunu saMtatilaekuMDa tama taMDrikaMTe muMdugaa chanipOyiri ganuka eliyaajarunu eetaamaarunu yaajakatvamu jarupuchuvachchiri.

1దిన 24:3 దావీదు ఎలియాజరు సంతతివారిలో సాదోకును ఈతామారు సంతతివారిలో అహీమెలెకును ఏర్పరచి, వారి వారి జనముయొక్క లెక్కనుబట్టి పని నియమించెను.

1dina 24:3 daaveedu eliyaajaru saMtativaarilO saadOkunu eetaamaaru saMtativaarilO aheemelekunu aerparachi, vaari vaari janamuyokka lekkanubaTTi pani niyamiMchenu.

1దిన 24:4 వారిని ఏర్పరచుటలో ఈతామారు సంతతివారిలోని పెద్దలకంటె ఎలియాజరు సంతతివారిలోని పెద్దలు అధికులుగా కనబడిరి గనుక ఎలియాజరు సంతతివారిలో పదునారుగురు తమ పితరుల యింటివారికి పెద్దలుగాను, ఈతామారు సంతతివారిలో ఎనిమిదిమంది తమ తమ పితరుల యింటివారికి పెద్దలుగాను నియమింపబడిరి.

1dina 24:4 vaarini aerparachuTalO eetaamaaru saMtativaarilOni peddalakaMTe eliyaajaru saMtativaarilOni peddalu adhikulugaa kanabaDiri ganuka eliyaajaru saMtativaarilO padunaaruguru tama pitarula yiMTivaariki peddalugaanu, eetaamaaru saMtativaarilO enimidimaMdi tama tama pitarula yiMTivaariki peddalugaanu niyamiMpabaDiri.

1దిన 24:5 ఎలియాజరు సంతతిలోని వారును, ఈతామారు సంతతివారిలో కొందరును దేవునికి ప్రతిష్ఠితులగు అధికారులై యుండిరి గనుక తాము పరిశుద్ధ స్థలమునకు అధికారులుగా ఉండుటకై చీట్లువేసి వంతులు పంచుకొనిరి.

1dina 24:5 eliyaajaru saMtatilOni vaarunu, eetaamaaru saMtativaarilO koMdarunu daevuniki pratishThitulagu adhikaarulai yuMDiri ganuka taamu pariSuddha sthalamunaku adhikaarulugaa uMDuTakai cheeTluvaesi vaMtulu paMchukoniri.

1దిన 24:6 లేవీయులలో శాస్త్రిగానున్న నెతనేలు కుమారుడగు షెమయా రాజు ఎదుటను, అధిపతుల యెదుటను, యాజకుడైన సాదోకు ఎదుటను, అబ్యాతారు కుమారుడైన అహీమెలెకు ఎదుటను, యాజకుల యెదుటను, లేవీయుల యెదుటను, పితరుల యిండ్లపెద్దలైన వారి యెదుటను వారి పేళ్లు దాఖలు చేసెను; ఒక్కొక్క పాత్రలోనుండి యొక పితరుని యింటి చీటి ఎలియాజరు పేరటను ఇంకొకటి ఈతామారు పేరటను తీయబడెను.

1dina 24:6 laeveeyulalO Saastrigaanunna netanaelu kumaaruDagu shemayaa raaju eduTanu, adhipatula yeduTanu, yaajakuDaina saadOku eduTanu, abyaataaru kumaaruDaina aheemeleku eduTanu, yaajakula yeduTanu, laeveeyula yeduTanu, pitarula yiMDlapeddalaina vaari yeduTanu vaari paeLlu daakhalu chaesenu; okkokka paatralOnuMDi yoka pitaruni yiMTi cheeTi eliyaajaru paeraTanu iMkokaTi eetaamaaru paeraTanu teeyabaDenu.

1దిన 24:7 మొదటి చీటి యెహోయారీబునకు, రెండవది యెదాయాకు,

1dina 24:7 modaTi cheeTi yehOyaareebunaku, reMDavadi yedaayaaku,

1దిన 24:8 మూడవది హారీమునకు, నాలుగవది శెయొరీమునకు,

1dina 24:8 mooDavadi haareemunaku, naalugavadi Seyoreemunaku,

1దిన 24:9 అయిదవది మల్కీయాకు, ఆరవది మీయామినుకు,

1dina 24:9 ayidavadi malkeeyaaku, aaravadi meeyaaminuku,

1దిన 24:10 ఏడవది హక్కోజునకు, ఎనిమిదవది అబీయాకు,

1dina 24:10 aeDavadi hakkOjunaku, enimidavadi abeeyaaku,

1దిన 24:11 తొమ్మిదవది యేషూవకు పదియవది షెకన్యాకు పదకొండవది ఎల్యాషీబునకు,

1dina 24:11 tommidavadi yaeshoovaku padiyavadi shekanyaaku padakoMDavadi elyaasheebunaku,

1దిన 24:12 పండ్రెండవది యాకీమునకు,

1dina 24:12 paMDreMDavadi yaakeemunaku,

1దిన 24:13 పదుమూడవది హుప్పాకు, పదునాలుగవది యెషెబాబునకు,

1dina 24:13 padumooDavadi huppaaku, padunaalugavadi yeshebaabunaku,

1దిన 24:14 పదునయిదవది బిల్గాకు, పదునారవది ఇమ్మేరునకు,

1dina 24:14 padunayidavadi bilgaaku, padunaaravadi immaerunaku,

1దిన 24:15 పదునేడవది హెజీరునకు, పదునెనిమిదవది హప్పిస్సేసునకు,

1dina 24:15 padunaeDavadi hejeerunaku, padunenimidavadi happissaesunaku,

1దిన 24:16 పందొమ్మిదవది పెతహయాకు ఇరువదియవది యెహెజ్కేలునకు,

1dina 24:16 paMdommidavadi petahayaaku iruvadiyavadi yehejkaelunaku,

1దిన 24:17 ఇరువది యొకటవది యాకీనునకు, ఇరువది రెండవది గామూలునకు,

1dina 24:17 iruvadi yokaTavadi yaakeenunaku, iruvadi reMDavadi gaamoolunaku,

1దిన 24:18 ఇరువది మూడవది దెలాయ్యాకు, ఇరువది నాలుగవది మయజ్యాకు పడెను.

1dina 24:18 iruvadi mooDavadi delaayyaaku, iruvadi naalugavadi mayajyaaku paDenu.

1దిన 24:19 ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వారి పితరుడగు అహరోనునకు ఆజ్ఞాపించిన కట్టడ ప్రకారముగా వారు తమ పద్ధతిచొప్పున యెహోవా మందిరములో ప్రవేశించి చేయవలసిన సేవాధర్మము ఈలాగున ఏర్పాటు ఆయెను.

1dina 24:19 iSraayaeleeyula daevuDaina yehOvaa vaari pitaruDagu aharOnunaku aaj~naapiMchina kaTTaDa prakaaramugaa vaaru tama paddhatichoppuna yehOvaa maMdiramulO pravaeSiMchi chaeyavalasina saevaadharmamu eelaaguna aerpaaTu aayenu.

1దిన 24:20 శేషించిన లేవీ సంతతివారెవరనగా అమ్రాము సంతతిలో షూబాయేలును, షూబాయేలు సంతతిలో యెహెద్యాహును,

1dina 24:20 SaeshiMchina laevee saMtativaarevaranagaa amraamu saMtatilO shoobaayaelunu, shoobaayaelu saMtatilO yehedyaahunu,

1దిన 24:21 రెహబ్యా యింటిలో అనగా రెహబ్యా సంతతిలో పెద్దవాడైన ఇష్షీయాయును,

1dina 24:21 rehabyaa yiMTilO anagaa rehabyaa saMtatilO peddavaaDaina ishsheeyaayunu,

1దిన 24:22 ఇస్హారీయులలో షెలోమోతును, షెలోమోతు సంతతిలో యహతును,

1dina 24:22 ishaareeyulalO shelOmOtunu, shelOmOtu saMtatilO yahatunu,

1దిన 24:23 హెబ్రోను సంతతిలో పెద్దవాడైన యెరీయా, రెండవవాడైన అమర్యా, మూడవవాడైన యహజీయేలు, నాలుగవవాడైన యెక్మెయాములును,

1dina 24:23 hebrOnu saMtatilO peddavaaDaina yereeyaa, reMDavavaaDaina amaryaa, mooDavavaaDaina yahajeeyaelu, naalugavavaaDaina yekmeyaamulunu,

1దిన 24:24 ఉజ్జీయేలు సంతతిలో మీకాయును మీకా సంతతిలో షామీరును,

1dina 24:24 ujjeeyaelu saMtatilO meekaayunu meekaa saMtatilO shaameerunu,

1దిన 24:25 ఇష్షీయా సంతతిలో జెకర్యాయును,

1dina 24:25 ishsheeyaa saMtatilO jekaryaayunu,

1దిన 24:26 మెరారీ సంతతిలో మహలి, మూషి అనువారును యహజీ యాహు సంతతిలో బెనోయును.

1dina 24:26 meraaree saMtatilO mahali, mooshi anuvaarunu yahajee yaahu saMtatilO benOyunu.

1దిన 24:27 యహజీయాహువలన మెరారికి కలిగిన కుమారులెవరనగా బెనో షోహము జక్కూరు ఇబ్రీ.

1dina 24:27 yahajeeyaahuvalana meraariki kaligina kumaarulevaranagaa benO shOhamu jakkooru ibree.

1దిన 24:28 మహలికి ఎలియాజరు కలిగెను, వీనికి కుమారులు లేకపోయిరి.

1dina 24:28 mahaliki eliyaajaru kaligenu, veeniki kumaarulu laekapOyiri.

1దిన 24:29 కీషు ఇంటివాడు అనగా కీషు కుమారుడు యెరహ్మెయేలు.

1dina 24:29 keeshu iMTivaaDu anagaa keeshu kumaaruDu yerahmeyaelu.

1దిన 24:30 మూషి కుమారులు మహలి ఏదెరు యెరీమోతు, వీరు తమ పితరుల యిండ్లనుబట్టి లేవీయులు.

1dina 24:30 mooshi kumaarulu mahali aederu yereemOtu, veeru tama pitarula yiMDlanubaTTi laeveeyulu.

1దిన 24:31 వీరును తమ సహోదరులైన అహరోను సంతతివారు చేసినట్లు రాజైన దావీదు ఎదుటను సాదోకు అహీమెలెకు అను యాజకులలోను లేవీయులలోను పితరుల యిండ్ల పెద్దలయెదుటను తమలోనుండు పితరుల యింటి పెద్దలకును తమ చిన్న సహోదరులకును చీట్లు వేసికొనిరి.

1dina 24:31 veerunu tama sahOdarulaina aharOnu saMtativaaru chaesinaTlu raajaina daaveedu eduTanu saadOku aheemeleku anu yaajakulalOnu laeveeyulalOnu pitarula yiMDla peddalayeduTanu tamalOnuMDu pitarula yiMTi peddalakunu tama chinna sahOdarulakunu cheeTlu vaesikoniri.

BIBLE Nestam

*Disciples of JESUS*

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 25

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 25:1 మరియు దావీదును సైన్యాధిపతులును ఆసాపు హేమాను యెదూతూను అనువారి కుమారులలో కొందరిని సేవనిమిత్తమై ప్రత్యేకపరచి, సితారాలను స్వరమండలములను తాళములను వాయించుచు ప్రకటించునట్లుగా నియమించిరి ఈ సేవా వృత్తినిబట్టి యేర్పాటైన వారి సంఖ్య యెంతయనగా

1dina 25:1 mariyu daaveedunu sainyaadhipatulunu aasaapu haemaanu yedootoonu anuvaari kumaarulalO koMdarini saevanimittamai pratyaekaparachi, sitaaraalanu svaramaMDalamulanu taaLamulanu vaayiMchuchu prakaTiMchunaTlugaa niyamiMchiri ee saevaa vRttinibaTTi yaerpaaTaina vaari saMkhya yeMtayanagaa

1దిన 25:2 ఆసాపు కుమారులలో రాజాజ్ఞ ప్రకారముగా ప్రకటించుచు, ఆసాపు చేతిక్రిందనుండు ఆసాపు కుమారులైన జక్కూరు యోసేపు నెతన్యా అషర్యేలా అనువారు.

1dina 25:2 aasaapu kumaarulalO raajaaj~na prakaaramugaa prakaTiMchuchu, aasaapu chaetikriMdanuMDu aasaapu kumaarulaina jakkooru yOsaepu netanyaa asharyaelaa anuvaaru.

1దిన 25:3 యెదూతూను సంబంధులలో స్తుతి పాటలు పాడుచు యెహోవాను స్తుతించుటకై సితారాను వాయించుచు ప్రకటించు తమ తండ్రియైన యెదూతూను చేతిక్రిందనుండు యెదూతూను కుమారులైన గెదల్యా జెరీ యెషయా హషబ్యా మత్తిత్యా అను ఆరుగురు.

1dina 25:3 yedootoonu saMbaMdhulalO stuti paaTalu paaDuchu yehOvaanu stutiMchuTakai sitaaraanu vaayiMchuchu prakaTiMchu tama taMDriyaina yedootoonu chaetikriMdanuMDu yedootoonu kumaarulaina gedalyaa jeree yeshayaa hashabyaa mattityaa anu aaruguru.

1దిన 25:4 హేమాను సంబంధులలో హేమాను కుమారులైన బక్కీ యాహు మత్తన్యా ఉజ్జీయేలు షెబూయేలు యెరీమోతు హనన్యా హనానీ ఎలీయ్యాతా గిద్దల్తీ రోమమ్తీయెజెరు యొష్బెకాషా మల్లోతి హోతీరు మహజీయోతు అనువారు.

1dina 25:4 haemaanu saMbaMdhulalO haemaanu kumaarulaina bakkee yaahu mattanyaa ujjeeyaelu shebooyaelu yereemOtu hananyaa hanaanee eleeyyaataa giddaltee rOmamteeyejeru yoshbekaashaa mallOti hOteeru mahajeeyOtu anuvaaru.

1దిన 25:5 వీరందరును దేవుని వాక్కువిషయములో రాజునకు దీర్ఘదర్శియగు హేమానుయొక్క కుమారులు. హేమాను సంతతిని గొప్పచేయుటకై దేవుడు హేమానునకు పదునలుగురు కుమారులను ముగ్గురు కుమార్తెలను అనుగ్రహించియుండెను.

1dina 25:5 veeraMdarunu daevuni vaakkuvishayamulO raajunaku deerghadarSiyagu haemaanuyokka kumaarulu. haemaanu saMtatini goppachaeyuTakai daevuDu haemaanunaku padunaluguru kumaarulanu mugguru kumaartelanu anugrahiMchiyuMDenu.

1దిన 25:6 వీరందరు ఆసాపునకును యెదూతూనునకును హేమానునకును రాజు చేసియున్న కట్టడ ప్రకారము యెహోవా యింటిలో తాళములు స్వర మండలములు సితారాలు వాయించుచు గానము చేయుచు, తమ తండ్రి చేతిక్రింద దేవుని మందిరపు సేవ జరిగించుచుండిరి.

1dina 25:6 veeraMdaru aasaapunakunu yedootoonunakunu haemaanunakunu raaju chaesiyunna kaTTaDa prakaaramu yehOvaa yiMTilO taaLamulu svara maMDalamulu sitaaraalu vaayiMchuchu gaanamu chaeyuchu, tama taMDri chaetikriMda daevuni maMdirapu saeva jarigiMchuchuMDiri.

1దిన 25:7 యెహోవాకు గానము చేయుటలో నేర్పు పొందిన తమ సహోదరులతో కూడనున్న ప్రవీణులైన పాటకుల లెక్క రెండువందల ఎనుబది యెనిమిది.

1dina 25:7 yehOvaaku gaanamu chaeyuTalO naerpu poMdina tama sahOdarulatO kooDanunna praveeNulaina paaTakula lekka reMDuvaMdala enubadi yenimidi.

1దిన 25:8 తాము చేయు సేవ విషయములో పిన్నయని పెద్దయని గురువని శిష్యుడని భేదము లేకుండ వంతులకొరకై చీట్లు వేసిరి.

1dina 25:8 taamu chaeyu saeva vishayamulO pinnayani peddayani guruvani SishyuDani bhaedamu laekuMDa vaMtulakorakai cheeTlu vaesiri.

1దిన 25:9 మొదటి చీటి ఆసాపు వంశమందున్న యోసేపు పేరట పడెను, రెండవది గెదల్యా పేరట పడెను, వీడును వీని సహోదరులును కుమారులును పండ్రెండుగురు.

1dina 25:9 modaTi cheeTi aasaapu vaMSamaMdunna yOsaepu paeraTa paDenu, reMDavadi gedalyaa paeraTa paDenu, veeDunu veeni sahOdarulunu kumaarulunu paMDreMDuguru.

1దిన 25:10 మూడవది జక్కూరు పేరట పడెను, వీడును వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:10 mooDavadi jakkooru paeraTa paDenu, veeDunu veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:11 నాలుగవది యిజ్రీ పేరట పడెను, వీడును వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:11 naalugavadi yijree paeraTa paDenu, veeDunu veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:12 అయిదవది నెతన్యా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:12 ayidavadi netanyaa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:13 ఆరవది బక్కీయాహు పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:13 aaravadi bakkeeyaahu paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:14 ఏడవది యెషర్యేలా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:14 aeDavadi yesharyaelaa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:15 ఎనిమిదవది యెషయా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:15 enimidavadi yeshayaa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:16 తొమ్మిదవది మత్తన్యా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:16 tommidavadi mattanyaa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:17 పదియవది షిమీ పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:17 padiyavadi shimee paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:18 పదకొండవది అజరేలు పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:18 padakoMDavadi ajaraelu paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:19 పండ్రెండవది హషబ్యా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:19 paMDreMDavadi hashabyaa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:20 పదుమూడవది షూబాయేలు పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:20 padumooDavadi shoobaayaelu paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:21 పదునాలుగవది మత్తిత్యా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:21 padunaalugavadi mattityaa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:22 పదునయిదవది యెరేమోతు పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:22 padunayidavadi yeraemOtu paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:23 పదునారవది హనన్యా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:23 padunaaravadi hananyaa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:24 పదునేడవది యొష్బెకాషా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:24 padunaeDavadi yoshbekaashaa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:25 పదునెనిమిదవది హనానీ పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:25 padunenimidavadi hanaanee paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:26 పందొమ్మిదవది మల్లోతి పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:26 paMdommidavadi mallOti paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:27 ఇరువదియవది ఎలీయ్యాతా పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:27 iruvadiyavadi eleeyyaataa paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:28 ఇరువది యొకటవది హోతీరు పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:28 iruvadi yokaTavadi hOteeru paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:29 ఇరువది రెండవది గిద్దల్తీ పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:29 iruvadi reMDavadi giddaltee paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:30 ఇరువది మూడవది మహజీయోతు పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:30 iruvadi mooDavadi mahajeeyOtu paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

1దిన 25:31 ఇరువది నాలుగవది రోమమ్తీయెజెరు పేరట పడెను, వీని కుమారులును సహోదరులును పండ్రెండుగురు.

1dina 25:31 iruvadi naalugavadi rOmamteeyejeru paeraTa paDenu, veeni kumaarulunu sahOdarulunu paMDreMDuguru.

BIBLE Nestam

*Disciples of JESUS*

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 26

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 26:1 ద్వారపాలకుల విభాగమును గూర్చినది. ఆసాపు కుమారులలో కోరే కుమారుడైన మెషెలెమ్యా కోరహు సంతతివాడు.

1dina 26:1 dvaarapaalakula vibhaagamunu goorchinadi. aasaapu kumaarulalO kOrae kumaaruDaina meshelemyaa kOrahu saMtativaaDu.

1దిన 26:2 మెషెలెమ్యా కుమారులు ఎవరనగా జెకర్యా జ్యేష్ఠుడు, యెదీయవేలు రెండవవాడు, జెబద్యా మూడవవాడు, యత్నీయేలు నాల్గవవాడు,

1dina 26:2 meshelemyaa kumaarulu evaranagaa jekaryaa jyaeshThuDu, yedeeyavaelu reMDavavaaDu, jebadyaa mooDavavaaDu, yatneeyaelu naalgavavaaDu,

1దిన 26:3 ఏలాము అయిదవవాడు, యెహోహానాను ఆరవవాడు, ఎల్యోయేనై యేడవవాడు.

1dina 26:3 aelaamu ayidavavaaDu, yehOhanaanu aaravavaaDu, elyOyaenai yaeDavavaaDu.

1దిన 26:4 దేవుడు ఓబేదెదోమును ఆశీర్వదించి అతనికి కుమారులను దయచేసెను; వారెవరనగా షెమయా జ్యేష్ఠుడు, యెహోజాబాదు రెండవవాడు, యోవాహు మూడవవాడు, శాకారు నాల్గవవాడు, నెతనేలు అయిదవవాడు,

1dina 26:4 daevuDu ObaededOmunu aaSeervadiMchi ataniki kumaarulanu dayachaesenu; vaarevaranagaa shemayaa jyaeshThuDu, yehOjaabaadu reMDavavaaDu, yOvaahu mooDavavaaDu, Saakaaru naalgavavaaDu, netanaelu ayidavavaaDu,

1దిన 26:5 అమ్మీయేలు ఆరవవాడు, ఇశ్శాఖారు ఏడవవాడు, పెయుల్లెతై యెనిమిదవవాడు.

1dina 26:5 ammeeyaelu aaravavaaDu, iSSaakhaaru aeDavavaaDu, peyulletai yenimidavavaaDu.

1దిన 26:6 వాని కుమారుడైన షెమయాకు కుమారులు పుట్టిరి; వారు పరాక్రమశాలులైయుండి తమ తండ్రి యింటివారికి పెద్దలైరి.

1dina 26:6 vaani kumaaruDaina shemayaaku kumaarulu puTTiri; vaaru paraakramaSaalulaiyuMDi tama taMDri yiMTivaariki peddalairi.

1దిన 26:7 షెమయా కుమారులు ఒత్ని రెఫాయేలు ఓబేదు ఎల్జాబాదు బలాఢ్యులైన అతని సహోదరులు ఎలీహు సెమక్యా.

1dina 26:7 shemayaa kumaarulu otni rephaayaelu Obaedu eljaabaadu balaaDhyulaina atani sahOdarulu eleehu semakyaa.

1దిన 26:8 ఓబేదెదోము కుమారులైన వీరును వీరి కుమారులును వీరి సహోదరులును అరువది యిద్దరు, వారు తమ పనిచేయుటలో మంచి గట్టివారు.

1dina 26:8 ObaededOmu kumaarulaina veerunu veeri kumaarulunu veeri sahOdarulunu aruvadi yiddaru, vaaru tama panichaeyuTalO maMchi gaTTivaaru.

1దిన 26:9 మెషెలెమ్యాకు కలిగిన కుమారులును సహోదరులును పరాక్రమశాలులు, వీరు పదునెనిమిదిమంది.

1dina 26:9 meshelemyaaku kaligina kumaarulunu sahOdarulunu paraakramaSaalulu, veeru padunenimidimaMdi.

1దిన 26:10 మెరారీయులలో హోసా అనువానికి కలిగిన కుమారులు ఎవరనగా జ్యేష్ఠుడగు షిమీ; వీడు జ్యేష్ఠుడు కాకపోయినను వాని తండ్రి వాని జ్యేష్ఠభాగస్థునిగా చేసెను,

1dina 26:10 meraareeyulalO hOsaa anuvaaniki kaligina kumaarulu evaranagaa jyaeshThuDagu shimee; veeDu jyaeshThuDu kaakapOyinanu vaani taMDri vaani jyaeshThabhaagasthunigaa chaesenu,

1దిన 26:11 రెండవవాడగు హిల్కీయా, మూడవవాడగు టెబల్యాహు, నాల్గవవాడగు జెకర్యా, హోసా కుమారులును సహోదరులును అందరు కలిసి పదుముగ్గురు.

1dina 26:11 reMDavavaaDagu hilkeeyaa, mooDavavaaDagu Tebalyaahu, naalgavavaaDagu jekaryaa, hOsaa kumaarulunu sahOdarulunu aMdaru kalisi padumugguru.

1దిన 26:12 ఈలాగున ఏర్పాటైన తరగతులనుబట్టి యెహోవా మందిరములో వంతుల ప్రకారముగా తమ సహోదరులు చేయునట్లు సేవ చేయుటకు ఈ ద్వారపాలకులు, అనగా వారిలోని పెద్దలు జవాబుదారులుగా నియమింపబడిరి.

1dina 26:12 eelaaguna aerpaaTaina taragatulanubaTTi yehOvaa maMdiramulO vaMtula prakaaramugaa tama sahOdarulu chaeyunaTlu saeva chaeyuTaku ee dvaarapaalakulu, anagaa vaarilOni peddalu javaabudaarulugaa niyamiMpabaDiri.

1దిన 26:13 చిన్నలకేమి పెద్దలకేమి పితరుల యింటి వరుసనుబట్టి యొక్కొక్క ద్వారము నొద్ద కావలియుండుటకై వారు చీట్లు వేసిరి.

1dina 26:13 chinnalakaemi peddalakaemi pitarula yiMTi varusanubaTTi yokkokka dvaaramu nodda kaavaliyuMDuTakai vaaru cheeTlu vaesiri.

1దిన 26:14 తూర్పుతట్టు కావలి షెలెమ్యాకు పడెను, వివేకముగల ఆలోచనకర్తయైన అతని కుమారుడగు జెకర్యాకు చీటి వేయగా, ఉత్తరపుతట్టు కావలి వానికి పడెను,

1dina 26:14 toorputaTTu kaavali shelemyaaku paDenu, vivaekamugala aalOchanakartayaina atani kumaaruDagu jekaryaaku cheeTi vaeyagaa, uttaraputaTTu kaavali vaaniki paDenu,

1దిన 26:15 ఓబేదెదోమునకు దక్షిణపువైపు కావలియు అతని కుమారులకు అసుప్పీమను ఇంటికావలియు పడెను.

1dina 26:15 ObaededOmunaku dakshiNapuvaipu kaavaliyu atani kumaarulaku asuppeemanu iMTikaavaliyu paDenu.

1దిన 26:16 షుప్పీమునకును హోసాకును పడమటితట్టున నున్న షల్లెకెతు గుమ్మమునకు ఎక్కు రాజమార్గమును కాచుటకు చీటి పడెను.

1dina 26:16 shuppeemunakunu hOsaakunu paDamaTitaTTuna nunna shalleketu gummamunaku ekku raajamaargamunu kaachuTaku cheeTi paDenu.

1దిన 26:17 తూర్పున లేవీయులైన ఆరుగురును, ఉత్తరమున దినమునకు నలుగురును, దక్షిణమున దినమునకు నలుగురును, అసుప్పీము నొద్ద ఇద్దరిద్దరును,

1dina 26:17 toorpuna laeveeyulaina aarugurunu, uttaramuna dinamunaku nalugurunu, dakshiNamuna dinamunaku nalugurunu, asuppeemu nodda iddariddarunu,

1దిన 26:18 బయట ద్వారమునొద్దను పడమరగా ఎక్కిపోవు రాజమార్గము నొద్దను నలుగురును, వెలుపటి త్రోవయందు ఇద్దరును ఏర్పాటైరి.

1dina 26:18 bayaTa dvaaramunoddanu paDamaragaa ekkipOvu raajamaargamu noddanu nalugurunu, velupaTi trOvayaMdu iddarunu aerpaaTairi.

1దిన 26:19 కోరే సంతతివారిలోను మెరారీయులలోను ద్వారము కనిపెట్టువారికి ఈలాగు వంతులాయెను.

1dina 26:19 kOrae saMtativaarilOnu meraareeyulalOnu dvaaramu kanipeTTuvaariki eelaagu vaMtulaayenu.

1దిన 26:20 కడకు లేవీయులలో అహీయా అనువాడు దేవుని మందిరపు బొక్కసమును ప్రతిష్ఠితములగు వస్తువుల బొక్కసములను కాచువాడుగా నియమింపబడెను.

1dina 26:20 kaDaku laeveeyulalO aheeyaa anuvaaDu daevuni maMdirapu bokkasamunu pratishThitamulagu vastuvula bokkasamulanu kaachuvaaDugaa niyamiMpabaDenu.

1దిన 26:21 లద్దాను కుమారులను గూర్చినది గెర్షోనీయుడైన లద్దాను కుమారులు, అనగా గెర్షోనీయులై తమ పితరుల యిండ్లకు పెద్దలైయున్నవారిని గూర్చినది.

1dina 26:21 laddaanu kumaarulanu goorchinadi gershOneeyuDaina laddaanu kumaarulu, anagaa gershOneeyulai tama pitarula yiMDlaku peddalaiyunnavaarini goorchinadi.

1దిన 26:22 యెహీయేలీ కుమారులైన జేతామును వాని సహోదరుడైన యోవేలును యెహోవా మందిరపు బొక్కసములకు కావలి కాయువారు.

1dina 26:22 yeheeyaelee kumaarulaina jaetaamunu vaani sahOdaruDaina yOvaelunu yehOvaa maMdirapu bokkasamulaku kaavali kaayuvaaru.

1దిన 26:23 అమ్రామీయులు ఇస్హారీయులు హెబ్రోనీయులు ఉజ్జీయేలీయులు అనువారిని గూర్చినది.

1dina 26:23 amraameeyulu ishaareeyulu hebrOneeyulu ujjeeyaeleeyulu anuvaarini goorchinadi.

1దిన 26:24 మోషే కుమారుడైన గెర్షోమునకు పుట్టిన షెబూయేలు బొక్కసముమీద ప్రధానిగా నియమింపబడెను.

1dina 26:24 mOshae kumaaruDaina gershOmunaku puTTina shebooyaelu bokkasamumeeda pradhaanigaa niyamiMpabaDenu.

1దిన 26:25 ఎలీయెజెరు సంతతివారగు షెబూయేలు సహోదరులు ఎవరనగా వాని కుమారుడైన రెహబ్యా, రెహబ్యా కుమారుడైన యెషయా, యెషయా కుమారుడైన యెహోరాము, యెహోరాము కుమారుడైన జిఖ్రీ, జిఖ్రీ కుమారుడైన షెలోమీతు.

1dina 26:25 eleeyejeru saMtativaaragu shebooyaelu sahOdarulu evaranagaa vaani kumaaruDaina rehabyaa, rehabyaa kumaaruDaina yeshayaa, yeshayaa kumaaruDaina yehOraamu, yehOraamu kumaaruDaina jikhree, jikhree kumaaruDaina shelOmeetu.

1దిన 26:26 యెహోవా మందిరము ఘనముగా కట్టించుటకై రాజైన దావీదును పితరుల యింటిపెద్దలును సహస్రాధిపతులును శతాధిపతులును సైన్యాధిపతులును

1dina 26:26 yehOvaa maMdiramu ghanamugaa kaTTiMchuTakai raajaina daaveedunu pitarula yiMTipeddalunu sahasraadhipatulunu Sataadhipatulunu sainyaadhipatulunu

1దిన 26:27 యుద్ధములలో పట్టుకొని ప్రతిష్ఠించిన కొల్లసొమ్ము ఉన్న బొక్కసములకు షెలోమీతును వాని సహోదరులును కావలి కాయువారైరి.

1dina 26:27 yuddhamulalO paTTukoni pratishThiMchina kollasommu unna bokkasamulaku shelOmeetunu vaani sahOdarulunu kaavali kaayuvaarairi.

1దిన 26:28 దీర్ఘదర్శి సమూయేలును కీషు కుమారుడైన సౌలును నేరు కుమారుడైన అబ్నేరును సెరూయా కుమారుడైన యోవాబును ప్రతిష్ఠించిన సొమ్మంతయు షెలోమీతు చేతిక్రిందను వాని సహోదరుల చేతిక్రిందను ఉంచబడెను.

1dina 26:28 deerghadarSi samooyaelunu keeshu kumaaruDaina saulunu naeru kumaaruDaina abnaerunu serooyaa kumaaruDaina yOvaabunu pratishThiMchina sommaMtayu shelOmeetu chaetikriMdanu vaani sahOdarula chaetikriMdanu uMchabaDenu.

1దిన 26:29 ఇస్హారీయులను గూర్చినది వారిలో కెనన్యాయును వాని కుమారులును బయటిపని జరిగించుటకై ఇశ్రాయేలీయులకు లేఖికులుగాను న్యాయాధిపతులుగాను నియమింపబడిరి.

1dina 26:29 ishaareeyulanu goorchinadi vaarilO kenanyaayunu vaani kumaarulunu bayaTipani jarigiMchuTakai iSraayaeleeyulaku laekhikulugaanu nyaayaadhipatulugaanu niyamiMpabaDiri.

1దిన 26:30 హెబ్రోనీయులను గూర్చినది. హషబ్యాయును వాని సహోదరులును పరాక్రమశాలులును వేయిన్ని యేడువందల సంఖ్య గలవారు, వీరు యొర్దాను ఈవల పడమటివైపుననుండు ఇశ్రాయేలీయుల మీద యెహోవా సేవనుగూర్చిన వాటన్నిటి విషయములోను రాజు నియమించిన పని విషయములోను పైవిచారణకర్తలుగా నియమింపబడిరి.

1dina 26:30 hebrOneeyulanu goorchinadi. hashabyaayunu vaani sahOdarulunu paraakramaSaalulunu vaeyinni yaeDuvaMdala saMkhya galavaaru, veeru yordaanu eevala paDamaTivaipunanuMDu iSraayaeleeyula meeda yehOvaa saevanugoorchina vaaTanniTi vishayamulOnu raaju niyamiMchina pani vishayamulOnu paivichaaraNakartalugaa niyamiMpabaDiri.

1దిన 26:31 హెబ్రోనీయులను గూర్చినది. హెబ్రోనీయుల పితరుల యింటిపెద్దలందరికి యెరీయా పెద్దయాయెను. దావీదు ఏలుబడిలో నలువదియవ సంవత్సరమున వారి సంగతి విచారింపగా వారిలో గిలాదు దేశములోని యాజేరునందున్న వారు పరాక్రమశాలులుగా కనబడిరి.

1dina 26:31 hebrOneeyulanu goorchinadi. hebrOneeyula pitarula yiMTipeddalaMdariki yereeyaa peddayaayenu. daaveedu aelubaDilO naluvadiyava saMvatsaramuna vaari saMgati vichaariMpagaa vaarilO gilaadu daeSamulOni yaajaerunaMdunna vaaru paraakramaSaalulugaa kanabaDiri.

1దిన 26:32 పరాక్రమశాలులగు వాని సహోదరులు రెండువేల ఏడువందలమంది యింటిపెద్దలుగా కనబడిరి, దావీదు రాజు దేవుని సంబంధమైన కార్యముల విషయములోను రాజకార్యముల విషయములోను రూబేనీయుల మీదను గాదీయులమీదను మనష్షే అర్ధగోత్రపు వారిమీదను వారిని నియమించెను.

1dina 26:32 paraakramaSaalulagu vaani sahOdarulu reMDuvaela aeDuvaMdalamaMdi yiMTipeddalugaa kanabaDiri, daaveedu raaju daevuni saMbaMdhamaina kaaryamula vishayamulOnu raajakaaryamula vishayamulOnu roobaeneeyula meedanu gaadeeyulameedanu manashshae ardhagOtrapu vaarimeedanu vaarini niyamiMchenu.

BIBLE Nestam

*Disciples of JESUS*

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 27

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 27:1 జనసంఖ్యనుబట్టి ఇశ్రాయేలీయుల పితరుల యింటిపెద్దలు సహస్రాధిపతులు శతాధిపతులు అనువారి లెక్కను గూర్చినది, అనగా ఏర్పాటైన వంతుల విషయములో ఏటేట నెలవంతున రాజునకు సేవచేసినవారిని గూర్చినది. వీరి సంఖ్య యిరువది నాలుగు వేలు.

1dina 27:1 janasaMkhyanubaTTi iSraayaeleeyula pitarula yiMTipeddalu sahasraadhipatulu Sataadhipatulu anuvaari lekkanu goorchinadi, anagaa aerpaaTaina vaMtula vishayamulO aeTaeTa nelavaMtuna raajunaku saevachaesinavaarini goorchinadi. veeri saMkhya yiruvadi naalugu vaelu.

1దిన 27:2 మొదటి నెలను మొదటి భాగముమీద జబ్దీయేలు కుమారుడైన యాషాబాము అధిపతిగా ఉండెను; వాని భాగములో ఇరువది నాలుగు వేలమంది యుండిరి.

1dina 27:2 modaTi nelanu modaTi bhaagamumeeda jabdeeyaelu kumaaruDaina yaashaabaamu adhipatigaa uMDenu; vaani bhaagamulO iruvadi naalugu vaelamaMdi yuMDiri.

1దిన 27:3 పెరెజు సంతతి వారిలో ఒకడు మొదటి నెల సైన్యాధిపతులకందరికి అధిపతిగా ఉండెను.

1dina 27:3 pereju saMtati vaarilO okaDu modaTi nela sainyaadhipatulakaMdariki adhipatigaa uMDenu.

1దిన 27:4 రెండవ నెల వంతు అహోహీయుడైన దోదైదియు అతని భాగపువారిదియు ఆయెను; అతని భాగమందు మిక్లోతు అధిపతిగా ఉండెను; అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:4 reMDava nela vaMtu ahOheeyuDaina dOdaidiyu atani bhaagapuvaaridiyu aayenu; atani bhaagamaMdu miklOtu adhipatigaa uMDenu; atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:5 మూడవ నెలను యెహోయాదా కుమారుడును సభాముఖ్యుడునగు బెనాయా అధిపతిగా ఉండెను; అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:5 mooDava nelanu yehOyaadaa kumaaruDunu sabhaamukhyuDunagu benaayaa adhipatigaa uMDenu; atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:6 ఈ బెనాయా ఆ ముప్పదిమంది పరాక్రమశాలులలో ఒకడై ఆ ముప్పదిమందికి అధిపతియై యుండెను; అతని భాగమందు అతని కుమారుడైన అమ్మీజాబాదు ఉండెను.

1dina 27:6 ee benaayaa aa muppadimaMdi paraakramaSaalulalO okaDai aa muppadimaMdiki adhipatiyai yuMDenu; atani bhaagamaMdu atani kumaaruDaina ammeejaabaadu uMDenu.

1దిన 27:7 నాలుగవ నెలను యోవాబు సహోదరుడైన అశాహేలు నాలుగవ అధిపతిగా ఉండెను; అతని కుమారుడైన జెబద్యా అతని తరువాత అధిపతియాయెను, అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:7 naalugava nelanu yOvaabu sahOdaruDaina aSaahaelu naalugava adhipatigaa uMDenu; atani kumaaruDaina jebadyaa atani taruvaata adhipatiyaayenu, atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:8 అయిదవ నెలను ఇశ్రాహేతీయుడైన షవ్హూతు అధిపతిగా ఉండెను; అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:8 ayidava nelanu iSraahaeteeyuDaina shavhuootu adhipatigaa uMDenu; atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:9 ఆరవ నెలను తెకోవీయుడైన ఇక్కేషునకు పుట్టిన ఈరా అధిపతిగా ఉండెను; అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:9 aarava nelanu tekOveeyuDaina ikkeshunaku puTTina eeraa adhipatigaa uMDenu; atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:10 ఏడవ నెలను ఎఫ్రాయిము సంతతివాడును పెలోనీయుడునైన హేలెస్సు అధిపతిగా ఉండెను; అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:10 aeDava nelanu ephraayimu saMtativaaDunu pelOneeyuDunaina haelessu adhipatigaa uMDenu; atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:11 ఎనిమిదవ నెలను జెరహీయుల సంబంధుడును హుషాతీయుడునైన సిబ్బెకై అధిపతిగా ఉండెను; అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:11 enimidava nelanu jeraheeyula saMbaMdhuDunu hushaateeyuDunaina sibbekai adhipatigaa uMDenu; atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:12 తొమ్మిదవ నెలను బెన్యామీనీయుల సంబంధుడును అనాతోతీయుడునైన అబీయెజెరు అధిపతిగా ఉండెను, అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:12 tommidava nelanu benyaameeneeyula saMbaMdhuDunu anaatOteeyuDunaina abeeyejeru adhipatigaa uMDenu, atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:13 పదియవ నెలను జెరహీయుల సంబంధుడును నెటోపాతీయుడునైన మహరై అధిపతిగా ఉండెను; అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:13 padiyava nelanu jeraheeyula saMbaMdhuDunu neTOpaateeyuDunaina maharai adhipatigaa uMDenu; atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:14 పదకొండవ నెలను ఎఫ్రాయిము సంతతివాడును పిరాతోనీయుడునైన బెనాయా అధిపతిగా ఉండెను, అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:14 padakoMDava nelanu ephraayimu saMtativaaDunu piraatOneeyuDunaina benaayaa adhipatigaa uMDenu, atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:15 పండ్రెండవ నెలను ఒత్నీయేలు సంబంధుడును నెటోపాతీయుడునైన హెల్దయి అధిపతిగా ఉండెను; అతని భాగములో చేరినవారు ఇరువది నాలుగు వేలమంది.

1dina 27:15 paMDreMDava nelanu otneeyaelu saMbaMdhuDunu neTOpaateeyuDunaina heldayi adhipatigaa uMDenu; atani bhaagamulO chaerinavaaru iruvadi naalugu vaelamaMdi.

1దిన 27:16 మరియు ఇశ్రాయేలీయుల గోత్రములమీద నున్నవారి వివరమేదనగా, జిఖ్రీ కుమారుడైన ఎలీయెజెరు రూబేనీయులకు అధిపతిగా ఉండెను, మయకా కుమారుడైన షెపట్య షిమ్యోనీయులకు అధిపతిగా ఉండెను,

1dina 27:16 mariyu iSraayaeleeyula gOtramulameeda nunnavaari vivaramaedanagaa, jikhree kumaaruDaina eleeyejeru roobaeneeyulaku adhipatigaa uMDenu, mayakaa kumaaruDaina shepaTya shimyOneeyulaku adhipatigaa uMDenu,

1దిన 27:17 కెమూయేలు కుమారుడైన హషబ్యా లేవీయులకు అధిపతిగా ఉండెను, సాదోకు ఆహరోనీయులకు అధిపతిగా ఉండెను.

1dina 27:17 kemooyaelu kumaaruDaina hashabyaa laeveeyulaku adhipatigaa uMDenu, saadOku aaharOneeyulaku adhipatigaa uMDenu.

1దిన 27:18 దావీదు సహోదరులలో ఎలీహు అను ఒకడు యూదావారికి అధిపతిగా ఉండెను, మిఖాయేలు కుమారుడైన ఒమీ ఇశ్శాఖారీయులకు అధిపతిగా ఉండెను,

1dina 27:18 daaveedu sahOdarulalO eleehu anu okaDu yoodaavaariki adhipatigaa uMDenu, mikhaayaelu kumaaruDaina omee iSSaakhaareeyulaku adhipatigaa uMDenu,

1దిన 27:19 ఓబద్యా కుమారుడైన ఇష్మయా జెబూలూనీయులకు అధిపతిగా ఉండెను, అజ్రీయేలు కుమారుడైన యెరీమోతు నఫ్తాలీయులకు అధిపతిగా ఉండెను,

1dina 27:19 Obadyaa kumaaruDaina ishmayaa jeboolooneeyulaku adhipatigaa uMDenu, ajreeyaelu kumaaruDaina yereemOtu naphtaaleeyulaku adhipatigaa uMDenu,

1దిన 27:20 అజజ్యాహు కుమారుడైన హోషేయ ఎఫ్రాయిమీయులకు అధిపతిగా ఉండెను, మనష్షే అర్ధగోత్రపువారికి పెదాయా కుమారుడైన యోవేలు అధిపతిగా ఉండెను,

1dina 27:20 ajajyaahu kumaaruDaina hOshaeya ephraayimeeyulaku adhipatigaa uMDenu, manashshae ardhagOtrapuvaariki pedaayaa kumaaruDaina yOvaelu adhipatigaa uMDenu,

1దిన 27:21 గిలాదులోనున్న మనష్షే అర్ధగోత్రపువారికి జెకర్యా కుమారుడైన ఇద్దో అధిపతిగా ఉండెను, బెన్యామీనీయులకు అబ్నేరు కుమారుడైన యహశీయేలు అధిపతిగా ఉండెను,

1dina 27:21 gilaadulOnunna manashshae ardhagOtrapuvaariki jekaryaa kumaaruDaina iddO adhipatigaa uMDenu, benyaameeneeyulaku abnaeru kumaaruDaina yahaSeeyaelu adhipatigaa uMDenu,

1దిన 27:22 దానీయులకు యెరోహాము కుమారుడైన అజరేలు అధిపతిగా ఉండెను. వీరు ఇశ్రాయేలు గోత్రములకు అధిపతులు.

1dina 27:22 daaneeyulaku yerOhaamu kumaaruDaina ajaraelu adhipatigaa uMDenu. veeru iSraayaelu gOtramulaku adhipatulu.

1దిన 27:23 ఇశ్రాయేలీయులను ఆకాశ నక్షత్రములంతమందిగా చేయుదునని యెహోవా సెలవిచ్చియుండెను గనుక ఇరువదియేండ్లు మొదలుకొని అంతకు తక్కువ వయస్సు గలవారిని దావీదు జనసంఖ్యయందు చేర్చలేదు.

1dina 27:23 iSraayaeleeyulanu aakaaSa nakshatramulaMtamaMdigaa chaeyudunani yehOvaa selavichchiyuMDenu ganuka iruvadiyaeMDlu modalukoni aMtaku takkuva vayassu galavaarini daaveedu janasaMkhyayaMdu chaerchalaedu.

1దిన 27:24 జనసంఖ్య చేయు విషయమున ఇశ్రాయేలీయులమీదికి కోపము వచ్చినందున సెరూయా కుమారుడైన యోవాబు దాని చేయనారంభించెనే గాని దాని ముగింపకపోయెను; కాబట్టి జనసంఖ్య మొత్తము దావీదు రాజు వృత్తాంత గ్రంథములలో చేర్చబడలేదు.

1dina 27:24 janasaMkhya chaeyu vishayamuna iSraayaeleeyulameediki kOpamu vachchinaMduna serooyaa kumaaruDaina yOvaabu daani chaeyanaaraMbhiMchenae gaani daani mugiMpakapOyenu; kaabaTTi janasaMkhya mottamu daaveedu raaju vRttaaMta graMthamulalO chaerchabaDalaedu.

1దిన 27:25 రాజు బొక్కసములమీద అదీయేలు కుమారుడైన అజ్మావెతు నియమింపబడెను; అయితే పొలములలోను పట్టణములలోను గ్రామములలోను దుర్గములలోను ఉండు ఆస్తిమీద ఉజ్జియా కుమారుడైన యెహోనాతాను నియమింపబడెను.

1dina 27:25 raaju bokkasamulameeda adeeyaelu kumaaruDaina ajmaavetu niyamiMpabaDenu; ayitae polamulalOnu paTTaNamulalOnu graamamulalOnu durgamulalOnu uMDu aastimeeda ujjiyaa kumaaruDaina yehOnaataanu niyamiMpabaDenu.

1దిన 27:26 పొలములో పనిచేయువారిమీదను, భూమిదున్ను వారిమీదను కెలూబు కుమారుడైన ఎజ్రీ నియమింపబడెను.

1dina 27:26 polamulO panichaeyuvaarimeedanu, bhoomidunnu vaarimeedanu keloobu kumaaruDaina ejree niyamiMpabaDenu.

1దిన 27:27 ద్రాక్షతోటలమీద రామాతీయుడైన షిమీయు, ద్రాక్షతోటల ఆదాయమైన ద్రాక్షారసము నిలువచేయు కొట్లమీద షిష్మీయుడైన జబ్దియు నియమింపబడిరి.

1dina 27:27 draakshatOTalameeda raamaateeyuDaina shimeeyu, draakshatOTala aadaayamaina draakshaarasamu niluvachaeyu koTlameeda shishmeeyuDaina jabdiyu niyamiMpabaDiri.

1దిన 27:28 షెఫేలా ప్రదేశముననుండు ఒలీవ చెట్లమీదను మేడిచెట్లమీదను గెదేరీయుడైన బయల్ హనాను నియమింపబడెను; నూనె కొట్లమీద యోవాషు నియమింపబడెను.

1dina 27:28 shephaelaa pradaeSamunanuMDu oleeva cheTlameedanu maeDicheTlameedanu gedaereeyuDaina bayal^ hanaanu niyamiMpabaDenu; noone koTlameeda yOvaashu niyamiMpabaDenu.

1దిన 27:29 షారోనులో మేయు పశువులమీద షారోనీయుడైన షిట్రయియు, లోయలలోని పశువులమీద అద్లయి కుమారుడైన షాపాతును నియమింపబడిరి.

1dina 27:29 shaarOnulO maeyu paSuvulameeda shaarOneeyuDaina shiTrayiyu, lOyalalOni paSuvulameeda adlayi kumaaruDaina shaapaatunu niyamiMpabaDiri.

1దిన 27:30 ఒంటెలమీద ఇష్మాయేలీయుడైన ఓబీలును, గాడిదలమీద మేరోనోతీయుడైన యెహెద్యాహును నియమింపబడిరి.

1dina 27:30 oMTelameeda ishmaayaeleeyuDaina Obeelunu, gaaDidalameeda maerOnOteeyuDaina yehedyaahunu niyamiMpabaDiri.

1దిన 27:31 గొఱ్ఱలమీద హగ్రీయుడైన యాజీజు నియమింపబడెను. వీరందరు దావీదు రాజుకున్న ఆస్తిమీద నియమింపబడిన యధిపతులు.

1dina 27:31 go~r~ralameeda hagreeyuDaina yaajeeju niyamiMpabaDenu. veeraMdaru daaveedu raajukunna aastimeeda niyamiMpabaDina yadhipatulu.

1దిన 27:32 దావీదు పినతండ్రియైన యోనాతాను వివేకముగల ఆలోచనకర్తయై యుండెను గనుక అతడు శాస్త్రిగా నియమింపబడెను, హక్మోనీ కుమారుడైన యెహీయేలు రాజు కుమారులయొద్ద ఉండుటకు నియమింపబడెను.

1dina 27:32 daaveedu pinataMDriyaina yOnaataanu vivaekamugala aalOchanakartayai yuMDenu ganuka ataDu Saastrigaa niyamiMpabaDenu, hakmOnee kumaaruDaina yeheeyaelu raaju kumaarulayodda uMDuTaku niyamiMpabaDenu.

1దిన 27:33 అహీతోపెలు రాజునకు మంత్రి, అర్కీయుడైన హూషై రాజునకు తోడు.

1dina 27:33 aheetOpelu raajunaku maMtri, arkeeyuDaina hooshai raajunaku tODu.

1దిన 27:34 అహీతోపెలు చనిపోయినమీదట బెనాయా కుమారుడైన యెహోయాదాయును అబ్యాతారును మంత్రులైరి; యోవాబు రాజుయొక్క సేనకు అధిపతిగా నియమింపబడెను.

1dina 27:34 aheetOpelu chanipOyinameedaTa benaayaa kumaaruDaina yehOyaadaayunu abyaataarunu maMtrulairi; yOvaabu raajuyokka saenaku adhipatigaa niyamiMpabaDenu.

BIBLE Nestam
*Disciples of JESUS*

# 1 dinavRttaaMtamulu

## adhyaayamu 28

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 28:1 గోత్రముల పెద్దలను, వంతులచొప్పున రాజునకు సేవచేయు అధిపతులను సహస్రాధిపతులను, శతాధిపతులను, రాజునకును రాజుకుమారులకును కలిగియున్న యావత్తు చరాస్తిమీదను స్థిరాస్తిమీదను ఉన్న అధిపతులను, అనగా ఇశ్రాయేలీయుల పెద్దలనందరిని రాజునొద్ద నున్న పరివారమును పరాక్రమశాలులను సేవా సంబంధులైన పరాక్రమశాలులనందరిని రాజగు దావీదు యెరూషలేమునందు సమకూర్చెను.

1dina 28:1 gOtramula peddalanu, vaMtulachoppuna raajunaku saevachaeyu adhipatulanu sahasraadhipatulanu, Sataadhipatulanu, raajunakunu raajukumaarulakunu kaligiyunna yaavattu charaastimeedanu sthiraastimeedanu unna adhipatulanu, anagaa iSraayaeleeyula peddalanaMdarini raajunodda nunna parivaaramunu paraakramaSaalulanu saevaa saMbaMdhulaina paraakramaSaalulanaMdarini raajagu daaveedu yerooshalaemunaMdu samakoorchenu.

1దిన 28:2 అప్పుడు రాజైన దావీదు లేచి నిలువబడి ఈలాగు సెలవిచ్చెను నా సహోదరులారా, నా జనులారా, నా మాట ఆలకించుడి; యెహోవా నిబంధన మందసమునకును మన దేవుని పాదపీఠమునకును విశ్రమస్థానముగా ఉండుటకు ఒక మందిరము కట్టించవలెనని నేను నా హృదయమందు నిశ్చయము చేసికొని సమస్తము సిద్ధపరచితిని.

1dina 28:2 appuDu raajaina daaveedu laechi niluvabaDi eelaagu selavichchenu naa sahOdarulaaraa, naa janulaaraa, naa maaTa aalakiMchuDi; yehOvaa nibaMdhana maMdasamunakunu mana daevuni paadapeeThamunakunu viSramasthaanamugaa uMDuTaku oka maMdiramu kaTTiMchavalenani naenu naa hRdayamaMdu niSchayamu chaesikoni samastamu siddhaparachitini.

1దిన 28:3 అయితే నీవు యుద్ధములు జరిగించి రక్తము ఒలికించినవాడవు గనుక నీవు నా నామమునకు మందిరమును కట్టించకూడదని దేవుడు నాకు ఆజ్ఞ ఇచ్చెను.

1dina 28:3 ayitae neevu yuddhamulu jarigiMchi raktamu olikiMchinavaaDavu ganuka neevu naa naamamunaku maMdiramunu kaTTiMchakooDadani daevuDu naaku aaj~na ichchenu.

1దిన 28:4 ఇశ్రాయేలీయులమీద నిత్యము రాజునైయుండుటకు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నా తండ్రి యింటివారందరిలోను నన్ను కోరుకొనెను, ఆయన యూదా గోత్రమును,

యూదాగోత్రపువారిలో ప్రధానమైనదిగా నా తండ్రి యింటిని నా తండ్రి యింటిలో నన్నును ఏర్పరచుకొని నాయందు ఆయన దయచూపి ఇశ్రాయేలీయులమీద రాజుగా నియమించియున్నాడు.

1dina 28:4 iSraayaeleeyulameeda nityamu raajunaiyuMDuTaku iSraayaeleeyula daevuDaina yehOvaa naa taMDri yiMTivaaraMdarilOnu nannu kOrukonenu, aayana yoodaagOtramunu, yoodaagOtrapuvaarilO pradhaanamainadigaa naa taMDri yiMTini naa taMDri yiMTilO nannunu aerparachukoni naayaMdu aayana dayachoopi iSraayaeleeyulameeda raajugaa niyamiMchiyunnaaDu.

1దిన 28:5 యెహోవా నాకు అనేకమంది కుమారులను దయచేసియున్నాడు, అయితే ఇశ్రాయేలీయులపైని యెహోవా రాజ్యసింహాసనముమీద కూర్చుండుటకు ఆయన నా కుమారులందరిలో సొలొమోనును కోరుకొని ఆయన నాతో ఈలాగు సెలవిచ్చెను

1dina 28:5 yehOvaa naaku anaekamaMdi kumaarulanu dayachaesiyunnaaDu, ayitae iSraayaeleeyulapaini yehOvaa raajyasiMhaasanamumeeda koorchuMDuTaku aayana naa kumaarulaMdarilO solomOnunu kOrukoni aayana naatO eelaagu selavichchenu

1దిన 28:6 నేను నీ కుమారుడైన సొలొమోనును నాకు కుమారునిగా ఏర్పరచుకొనియున్నాను, నేను అతనికి తండ్రినైయుందును అతడు నా మందిరమును నా ఆవరణములను కట్టించును.

1dina 28:6 naenu nee kumaaruDaina solomOnunu naaku kumaarunigaa aerparachukoniyunnaanu, naenu ataniki taMDrinaiyuMdunu ataDu naa maMdiramunu naa aavaraNamulanu kaTTiMchunu.

1దిన 28:7 మరియు నేటిదినమున చేయుచున్నట్లు అతడు ధైర్యమువహించి నా ఆజ్ఞలను నా న్యాయవిధులను అనుసరించినయెడల, నేనతని రాజ్యమును నిత్యము స్థిరపరచుదును.

1dina 28:7 mariyu naeTidinamuna chaeyuchunnaTlu ataDu dhairyamuvahiMchi naa aaj~nalanu naa nyaayavidhulanu anusariMchinayeDala, naenatani raajyamunu nityamu sthiraparachudunu.

1దిన 28:8 కాబట్టి మీరు ఈ మంచిదేశమును స్వాస్థ్యముగా అనుభవించి, మీ తరువాత మీ సంతతివారికి శాశ్వతస్వాస్థ్యముగా దానిని అప్పగించునట్లు మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన యాజ్ఞలన్నియు ఎట్టివో తెలిసికొని వాటిని గైకొనుడి అని యెహోవా సమాజమునకు చేరిన

ఇశ్రాయేలీయులందరు చూచుచుండగను మన దేవుడు ఆలకించుచుండగను నేను మిమ్మును హెచ్చరిక చేయుచున్నాను.

1dina 28:8 kaabaTTi meeru ee maMchidaeSamunu svaasthyamugaa anubhaviMchi, mee taruvaata mee saMtativaariki SaaSvatasvaasthyamugaa daanini appagiMchunaTlu mee daevuDaina yehOvaa meekichchina yaaj~nalanniyu eTTivO telisikoni vaaTini gaikonuDi ani yehOvaa samaajamunaku chaerina iSraayaeleeyulaMdaru choochuchuMDaganu mana daevuDu aalakiMchuchuMDaganu naenu mimmunu hechcharika chaeyuchunnaanu.

1దిన 28:9 సొలొమోనా, నా కుమారుడా, నీ తండ్రియొక్క దేవుడైన యెహోవా అందరి హృదయములను పరిశోధించువాడును, ఆలోచనలన్నిటిని సంకల్పములన్నిటిని ఎరిగినవాడునై యున్నాడు. నీవు ఆయనను తెలిసికొని హృదయపూర్వకముగాను మనఃపూర్వకముగాను ఆయనను సేవించుము,ఆయనను వెదకినయెడల ఆయన నీకు ప్రత్యక్షమగును, నీవు ఆయనను విసర్జించినయెడల ఆయన నిన్ను నిత్యముగా త్రోసివేయును.

1dina 28:9 solomOnaa, naa kumaaruDaa, nee taMDriyokka daevuDaina yehOvaa aMdari hRdayamulanu pariSOdhiMchuvaaDunu, aalOchanalanniTini saMkalpamulanniTini eriginavaaDunai yunnaaDu. neevu aayananu telisikoni hRdayapoorvakamugaanu mana@hpoorvakamugaanu aayananu saeviMchumu,aayananu vedakinayeDala aayana neeku pratyakshamagunu, neevu aayananu visarjiMchinayeDala aayana ninnu nityamugaa trOsivaeyunu.

1దిన 28:10 పరిశుద్ధ స్థలముగా ఉండుటకు ఒక మందిరమును కట్టించుటకై యెహోవా నిన్ను కోరుకొనిన సంగతి మనస్సునకు తెచ్చుకొని ధైర్యము వహించి పని జరిగింపుము.

1dina 28:10 pariSuddha sthalamugaa uMDuTaku oka maMdiramunu kaTTiMchuTakai yehOvaa ninnu kOrukonina saMgati manassunaku techchukoni dhairyamu vahiMchi pani jarigiMpumu.

1దిన 28:11 అప్పుడు దావీదు మంటపమునకును మందిరపు కట్టడమునకును బొక్కసపు శాలలకును మేడ గదులకును లోపలి గదులకును కరుణాపీఠపు గదికిని యెహోవా మందిరపు ఆవరణములకును

1dina 28:11 appuDu daaveedu maMTapamunakunu maMdirapu kaTTaDamunakunu bokkasapu Saalalakunu maeDa gadulakunu lOpali gadulakunu karuNaapeeThapu gadikini yehOvaa maMdirapu aavaraNamulakunu

1దిన 28:12 వాటి చుట్టునున్న గదులకును దేవుని మందిరపు బొక్కసములకును ప్రతిష్ఠిత వస్తువుల బొక్కసములకును తాను ఏర్పాటుచేసి సిద్ధపరచిన మచ్చులను తన కుమారుడైన సొలొమోనునకు అప్పగించెను.

1dina 28:12 vaaTi chuTTununna gadulakunu daevuni maMdirapu bokkasamulakunu pratishThita vastuvula bokkasamulakunu taanu aerpaaTuchaesi siddhaparachina machchulanu tana kumaaruDaina solomOnunaku appagiMchenu.

1దిన 28:13 మరియు యాజకులును లేవీయులును సేవచేయవలసిన వంతుల పట్టీయును, యెహోవా మందిరపు సేవనుగూర్చిన పట్టీయును, యెహోవా మందిరపు సేవోపకరణముల పట్టీయును దావీదు అతనికప్పగించెను.

1dina 28:13 mariyu yaajakulunu laeveeyulunu saevachaeyavalasina vaMtula paTTeeyunu, yehOvaa maMdirapu saevanugoorchina paTTeeyunu, yehOvaa maMdirapu saevOpakaraNamula paTTeeyunu daaveedu atanikappagiMchenu.

1దిన 28:14 మరియు ఆ యా సేవా క్రమములకు కావలసిన బంగారు ఉపకరణములన్నిటిని చేయుటకై యెత్తు ప్రకారము బంగారమును, ఆ యా సేవా క్రమములకు కావలసిన వెండి ఉపకరణములన్నిటిని చేయుటకై యెత్తు ప్రకారము వెండిని దావీదు అతనికప్పగించెను.

1dina 28:14 mariyu aa yaa saevaa kramamulaku kaavalasina baMgaaru upakaraNamulanniTini chaeyuTakai yettu prakaaramu baMgaaramunu, aa yaa saevaa kramamulaku kaavalasina veMDi upakaraNamulanniTini chaeyuTakai yettu prakaaramu veMDini daaveedu atanikappagiMchenu.

1దిన 28:15 బంగారు దీపస్తంభములకును వాటి బంగారు ప్రమిదెలకును ఒక్కొక్క దీపస్తంభమునకును దాని ప్రమిదెలకును కావలసినంత బంగారమును ఎత్తు ప్రకారము గాను, వెండి దీపస్తంభములలో ఒక్కొక దీపస్తంభమునకును, దాని దాని ప్రమిదెలకును కావలసినంత వెండిని యెత్తు ప్రకారముగాను,

1dina 28:15 baMgaaru deepastaMbhamulakunu vaaTi baMgaaru pramidelakunu okkokka deepastaMbhamunakunu daani pramidelakunu kaavalasinaMta baMgaaramunu ettu prakaaramu gaanu, veMDi deepastaMbhamulalO okkoka deepastaMbhamunakunu, daani daani pramidelakunu kaavalasinaMta veMDini yettu prakaaramugaanu,

1దిన 28:16 సన్నిధిరొట్టెలు ఉంచు ఒక్కొక బల్లకు కావలసినంత బంగారమును ఎత్తు ప్రకారముగాను, వెండి బల్లలకు కావలసినంత వెండిని,

1dina 28:16 sannidhiroTTelu uMchu okkoka ballaku kaavalasinaMta baMgaaramunu ettu prakaaramugaanu, veMDi ballalaku kaavalasinaMta veMDini,

1దిన 28:17 ముండ్ల కొంకులకును గిన్నెలకును పాత్రలకును కావలసినంత అచ్చ బంగారమును, బంగారు గిన్నెలలో ఒక్కొక గిన్నెకు కావలసినంత బంగారమును ఎత్తు ప్రకారముగాను వెండి గిన్నెలలో ఒక్కొక గిన్నెకు కావలసినంత వెండిని యెత్తు ప్రకారముగాను,

1dina 28:17 muMDla koMkulakunu ginnelakunu paatralakunu kaavalasinaMta achcha baMgaaramunu, baMgaaru ginnelalO okkoka ginneku kaavalasinaMta baMgaaramunu ettu prakaaramugaanu veMDi ginnelalO okkoka ginneku kaavalasinaMta veMDini yettu prakaaramugaanu,

1దిన 28:18 ధూపపీఠమునకు కావలసినంత పుటము వేయబడిన బంగారమును ఎత్తు ప్రకారముగాను, రెక్కలు విప్పుకొని యెహోవా నిబంధన మందసమును కప్పు కెరూబుల వాహనముయొక్క మచ్చునకు కావలసినంత బంగారమును అతని కప్పగించెను.

1dina 28:18 dhoopapeeThamunaku kaavalasinaMta puTamu vaeyabaDina baMgaaramunu ettu prakaaramugaanu, rekkalu vippukoni yehOvaa nibaMdhana maMdasamunu kappu keroobula vaahanamuyokka machchunaku kaavalasinaMta baMgaaramunu atani kappagiMchenu.

1దిన 28:19 ఇవియన్నియు అప్పగించి యెహోవా హస్తము నామీదికి వచ్చి యీ మచ్చుల పనియంతయు వ్రాత మూలముగా నాకు నేర్పెను అని సొలొమోనుతో చెప్పెను.

1dina 28:19 iviyanniyu appagiMchi yehOvaa hastamu naameediki vachchi yee machchula paniyaMtayu vraata moolamugaa naaku naerpenu ani solomOnutO cheppenu.

1దిన 28:20 మరియు దావీదు తన కుమారుడైన సొలొమోనుతో చెప్పినదేమనగా నీవు బలముపొంది ధైర్యము తెచ్చుకొని యీ పని పూనుకొనుము, భయపడకుండుము, వెరవకుండుము, నా దేవుడైన యెహోవా నీతోకూడ నుండును; యెహోవా మందిరపు సేవనుగూర్చిన పనియంతయు నీవు ముగించువరకు ఆయన నిన్ను ఎంతమాత్రమును విడువకయుండును.

1dina 28:20 mariyu daaveedu tana kumaaruDaina solomOnutO cheppinadaemanagaa neevu balamupoMdi dhairyamu techchukoni yee pani poonukonumu, bhayapaDakuMDumu, veravakuMDumu, naa daevuDaina yehOvaa neetOkooDa nuMDunu; yehOvaa maMdirapu saevanugoorchina paniyaMtayu neevu mugiMchuvaraku aayana ninnu eMtamaatramunu viDuvakayuMDunu.

1దిన 28:21 దేవుని మందిర సేవయంతటికిని యాజకులును లేవీయులును వంతుల ప్రకారము ఏర్పాటైరి; నీ యాజ్ఞకు బద్ధులైయుండి యీ పనియంతటిని నెరవేర్చుటకై ఆ యా పనులయందు ప్రవీణులైనవారును మనఃపూర్వకముగా పనిచేయువారును అధిపతులును జనులందరును నీకు సహాయులగుదురు.

1dina 28:21 daevuni maMdira saevayaMtaTikini yaajakulunu laeveeyulunu vaMtula prakaaramu aerpaaTairi; nee yaaj~naku baddhulaiyuMDi yee paniyaMtaTini neravaerchuTakai aa yaa panulayaMdu praveeNulainavaarunu mana@hpoorvakamugaa panichaeyuvaarunu adhipatulunu janulaMdarunu neeku sahaayulaguduru.

BIBLE Nestam

*Disciples of JESUS*

# 1 dinavRttaaMtamulu

# adhyaayamu 29

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

1దిన 29:1 తరువాత రాజైన దావీదు సర్వసమాజముతో ఈలాగు సెలవిచ్చెను దేవుడు కోరుకొనిన నా కుమారుడైన సొలొమోను ఇంకను లేతప్రాయముగల బాలుడై యున్నాడు, కట్టబోవు ఆలయము మనుష్యునికి కాదు దేవుడైన యెహోవాకే గనుక ఈ పని బహు గొప్పది.

1dina 29:1 taruvaata raajaina daaveedu sarvasamaajamutO eelaagu selavichchenu daevuDu kOrukonina naa kumaaruDaina solomOnu iMkanu laetapraayamugala baaluDai yunnaaDu, kaTTabOvu aalayamu manushyuniki kaadu daevuDaina yehOvaakae ganuka ee pani bahu goppadi.

1దిన 29:2 నేను బహుగా ప్రయాసపడి నా దేవుని మందిరమునకు కావలసిన బంగారపు పనికి బంగారమును, వెండిపనికి వెండిని, యిత్తడిపనికి ఇత్తడిని, యినుపపనికి ఇనుమును, కఱ్ఱపనికి కఱ్ఱలను, గోమేధికపురాళ్లను, చెక్కుడురాళ్లను, వింతైన వర్ణములుగల పలువిధముల రాళ్లను, మిక్కిలి వెలగల నానావిధ రత్నములను తెల్లచలువరాయి విశేషముగా సంపాదించితిని.

1dina 29:2 naenu bahugaa prayaasapaDi naa daevuni maMdiramunaku kaavalasina baMgaarapu paniki baMgaaramunu, veMDipaniki veMDini, yittaDipaniki ittaDini, yinupapaniki inumunu, ka~r~rapaniki ka~r~ralanu, gOmaedhikapuraaLlanu, chekkuDuraaLlanu, viMtaina varNamulugala paluvidhamula raaLlanu, mikkili velagala naanaavidha ratnamulanu tellachaluvaraayi viSaeshamugaa saMpaadiMchitini.

1దిన 29:3 మరియు నా దేవుని మందిముమీద నాకు కలిగియున్న మక్కువచేత నేను ఆ ప్రతిష్ఠితమైన మందిరము నిమిత్తము సంపాదించియుంచిన వస్తువులు గాక, నా స్వంతమైన బంగారమును వెండిని నా దేవుని మందిరము నిమిత్తము నేనిచ్చెదను.

1dina 29:3 mariyu naa daevuni maMdimumeeda naaku kaligiyunna makkuvachaeta naenu aa pratishThitamaina maMdiramu nimittamu saMpaadiMchiyuMchina vastuvulu gaaka, naa svaMtamaina baMgaaramunu veMDini naa daevuni maMdiramu nimittamu naenichchedanu.

1దిన 29:4 గదుల గోడల రేకుమూతకును బంగారపు పనికిని బంగారమును, వెండిపనికి వెండిని పనివారు చేయు ప్రతివిధమైన పనికి ఆరువేల మణుగుల ఓఫీరు బంగారమును పదునాలుగువేల మణుగుల పుటము వేయబడిన వెండిని ఇచ్చుచున్నాను

1dina 29:4 gadula gODala raekumootakunu baMgaarapu panikini baMgaaramunu, veMDipaniki veMDini panivaaru chaeyu prativid hamaina

paniki aaruvaela maNugula Opheeru baMgaaramunu padunaaluguvaela maNugula puTamu vaeyabaDina veMDini ichchuchunnaanu

1దిన 29:5 ఈ దినమున యెహోవాకు ప్రతిష్ఠితముగా మనఃపూర్వకముగా ఇచ్చువారెవరైన మీలో ఉన్నారా?

1dina 29:5 ee dinamuna yehOvaaku pratishThitamugaa mana@hpoorvakamugaa ichchuvaarevaraina meelO unnaaraa?

1దిన 29:6 అప్పుడు పితరుల యిండ్లకు అధిపతులును ఇశ్రాయేలీయుల గోత్రపు అధిపతులును సహస్రాధిపతులును శతాధిపతులును రాజు పనిమీద నియమింపబడిన అధిపతులును కలసి

1dina 29:6 appuDu pitarula yiMDlaku adhipatulunu iSraayaeleeyula gOtrapu adhipatulunu sahasraadhipatulunu Sataadhipatulunu raaju panimeeda niyamiMpabaDina adhipatulunu kalasi

1దిన 29:7 మనఃపూర్వకముగా దేవుని మందిరపుపనికి పదివేల మణుగుల బంగారమును ఇరువదివేల మణుగుల బంగారపు ద్రాములను ఇరువదివేల మణుగుల వెండిని ముప్పదియారువేల మణుగుల యిత్తడిని రెండులక్షల మణుగుల యినుమును ఇచ్చిరి.

1dina 29:7 mana@hpoorvakamugaa daevuni maMdirapupaniki padivaela maNugula baMgaaramunu iruvadivaela maNugula baMgaarapu draamulanu iruvadivaela maNugula veMDini muppadiyaaruvaela maNugula yittaDini reMDulakshala maNugula yinumunu ichchiri.

1దిన 29:8 తమయొద్ద రత్నములున్నవారు వాటిని తెచ్చి యెహోవా మందిరపు బొక్కసముమీదనున్న గెర్షోనీయుడైన యెహీయేలునకు ఇచ్చిరి.

1dina 29:8 tamayodda ratnamulunnavaaru vaaTini techchi yehOvaa maMdirapu bokkasamumeedanunna gershOneeyuDaina yeheeyaelunaku ichchiri.

1దిన 29:9 వారు పూర్ణమనస్సుతో యెహోవాకు ఇచ్చియుండిరి గనుక వారు ఆలాగు మనఃపూర్వకముగా ఇచ్చినందుకు జనులు సంతోషపడిరి.

1dina 29:9 vaaru poorNamanassutO yehOvaaku ichchiyuMDiri ganuka vaaru aalaagu mana@hpoorvakamugaa ichchinaMduku janulu saMtOshapaDiri.

1దిన 29:10 రాజైన దావీదుకూడను బహుగా సంతోషపడి, సమాజము పూర్ణముగా ఉండగా యెహోవాకు ఇట్లు స్తోత్రములు చెల్లించెను మాకు తండ్రిగానున్న ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, నిరంతరము నీవు స్తోత్రార్హుడవు.

1dina 29:10 raajaina daaveedukooDanu bahugaa saMtOshapaDi, samaajamu poorNamugaa uMDagaa yehOvaaku iTlu stOtramulu chelliMchenu maaku taMDrigaanunna iSraayaeleeyula daevaa yehOvaa, niraMtaramu neevu stOtraarhuDavu.

1దిన 29:11 యెహోవా, భూమ్యాకాశములయందుండు సమస్తమును నీ వశము; మహాత్మ్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి; యెహోవా, రాజ్యము నీది, నీవు అందరిమీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొనియున్నావు.

1dina 29:11 yehOvaa, bhoomyaakaaSamulayaMduMDu samastamunu nee vaSamu; mahaatmyamunu paraakramamunu prabhaavamunu taejassunu ghanatayu neekae cheMduchunnavi; yehOvaa, raajyamu needi, neevu aMdarimeedanu ninnu adhipatigaa hechchiMchukoniyunnaavu.

1దిన 29:12 ఐశ్వర్యమును గొప్పతనమును నీవలన కలుగును, నీవు సమస్తమును ఏలువాడవు, బలమును పరాక్రమమును నీ దానములు, హెచ్చించువాడవును అందరికి బలము ఇచ్చువాడవును నీవే.

1dina 29:12 aiSvaryamunu goppatanamunu neevalana kalugunu, neevu samastamunu aeluvaaDavu, balamunu paraakramamunu nee daanamulu, hechchiMchuvaaDavunu aMdariki balamu ichchuvaaDavunu neevae.

1దిన 29:13 మా దేవా, మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము, ప్రభావముగల నీ నామమును కొనియాడుచున్నాము.

1dina 29:13 maa daevaa, maemu neeku kRtaj~nataastutulu chelliMchuchunnaamu, prabhaavamugala nee naamamunu koniyaaDuchunnaamu.

1దిన 29:14 ఈ ప్రకారము మనఃపూర్వకముగా ఇచ్చు సామర్థ్యము మాకుండుటకు నేనెంత మాత్రపువాడను? నా జనులెంత మాత్రపువారు? సమస్తమును నీవలననే కలిగెను గదా? నీ స్వసంపాద్యములో కొంత మేము నీకిచ్చియున్నాము.

1dina 29:14 ee prakaaramu mana@hpoorvakamugaa ichchu saamarthyamu maakuMDuTaku naeneMta maatrapuvaaDanu? naa januleMta maatrapuvaaru? samastamunu neevalananae kaligenu gadaa? nee svasaMpaadyamulO koMta maemu neekichchiyunnaamu.

1దిన 29:15 మా పితరులందరివలెనే మేమును నీ సన్నిధిని అతిథులమును పరదేశులమునై యున్నాము, మా భూనివాసకాలము నీడయంత అస్థిరము, స్థిరముగా ఉన్నవాడొకడును లేడు

1dina 29:15 maa pitarulaMdarivalenae maemunu nee sannidhini atithulamunu paradaeSulamunai yunnaamu, maa bhoonivaasakaalamu neeDayaMta asthiramu, sthiramugaa unnavaaDokaDunu laeDu

1దిన 29:16 మా దేవా యెహోవా, నీ పరిశుద్ధ నామముయొక్క ఘనతకొరకు మందిరమును కట్టించుటకై మేము సమకూర్చిన యీ వస్తు సముదాయమును నీవలన కలిగినదే, అంతయు నీదియైయున్నది.

1dina 29:16 maa daevaa yehOvaa, nee pariSuddha naamamuyokka ghanatakoraku maMdiramunu kaTTiMchuTakai maemu samakoorchina yee vastu samudaayamunu neevalana kaliginadae, aMtayu neediyaiyunnadi.

1దిన 29:17 నా దేవా, నీవు హృదయ పరిశోధనచేయుచు యథార్థవంతులయందు ఇష్టపడుచున్నావని నేనెరుగుదును; నేనైతే యథార్థహృదయము గలవాడనై యివి యన్నియు మనఃపూర్వకముగా ఇచ్చియున్నాను; ఇప్పుడు ఇక్కడనుండు నీ జనులును నీకు మనఃపూర్వకముగా ఇచ్చుట చూచి సంతోషించుచున్నాను.

1dina 29:17 naa daevaa, neevu hRdaya pariSOdhanachaeyuchu yathaarthavaMtulayaMdu ishTapaDuchunnaavani naenerugudunu; naenaitae yathaarthahRdayamu galavaaDanai yivi yanniyu mana@hpoorvakamugaa ichchiyunnaanu; ippuDu ikkaDanuMDu nee janulunu neeku mana@hpoorvakamugaa ichchuTa choochi saMtOshiMchuchunnaanu.

1దిన 29:18 అబ్రాహాము ఇస్సాకు ఇశ్రాయేలు అను మా పితరుల దేవా యెహోవా, నీ జనులు హృదయపూర్వకముగా సంకల్పించిన యీ ఉద్దేశమును నిత్యము కాపాడుము; వారి హృదయమును నీకు అనుకూలపరచుము.

1dina 29:18 abraahaamu issaaku iSraayaelu anu maa pitarula daevaa yehOvaa, nee janulu hRdayapoorvakamugaa saMkalpiMchina yee uddaeSamunu nityamu kaapaaDumu; vaari hRdayamunu neeku anukoolaparachumu.

1దిన 29:19 నా కుమారుడైన సొలొమోను నీ యాజ్ఞలను నీ శాసనములను నీ కట్టడలను గైకొనుచు వాటినన్నిటిని అనుసరించునట్లును నేను కట్టదలచిన యీ ఆలయమును కట్టించునట్లును అతనికి నిర్దోషమైన హృదయము దయచేయుము.

1dina 29:19 naa kumaaruDaina solomOnu nee yaaj~nalanu nee Saasanamulanu nee kaTTaDalanu gaikonuchu vaaTinanniTini anusariMchunaTlunu naenu kaTTadalachina yee aalayamunu kaTTiMchunaTlunu ataniki nirdOshamaina hRdayamu dayachaeyumu.

1దిన 29:20 ఈలాగు పలికిన తరువాత దావీదు ఇప్పుడు మీ దేవుడైన యెహోవాను స్తుతించుడని సమాజకులందరితో చెప్పగా, వారందరును తమ పితరుల దేవుడైన యెహోవాను స్తుతించి యెహోవా సన్నిధిని రాజు ముందరను తలవంచి నమస్కారము చేసిరి.

1dina 29:20 eelaagu palikina taruvaata daaveedu ippuDu mee daevuDaina yehOvaanu stutiMchuDani samaajakulaMdaritO cheppagaa, vaaraMdarunu tama pitarula daevuDaina yehOvaanu stutiMchi yehOvaa sannidhini raaju muMdaranu talavaMchi namaskaaramu chaesiri.

1దిన 29:21 తరువాత వారు యెహోవాకు బలులు అర్పించిరి. మరునాడు దహనబలిగా వెయ్యి యెద్దులను వెయ్యి గొఱ్ఱపొట్టేళ్లను వెయ్యి గొఱ్ఱపిల్లలను వాటి పానార్పణలతో కూడ ఇశ్రాయేలీయులందరి సంఖ్యకు తగునట్టుగా అర్పించిరి.

1dina 29:21 taruvaata vaaru yehOvaaku balulu arpiMchiri. marunaaDu dahanabaligaa veyyi yeddulanu veyyi go~r~rapoTTaeLlanu veyyi go~r~rapillalanu vaaTi paanaarpaNalatO kooDa iSraayaeleeyulaMdari saMkhyaku tagunaTTugaa arpiMchiri.

1దిన 29:22 ఆ దినమున వారు యెహోవా సన్నిధిని బహు సంతోషముతో అన్నపానములు పుచ్చుకొనిరి. దావీదు కుమారుడైన సొలొమోనునకు రెండవసారి పట్టాభిషేకముచేసి, యెహోవా సన్నిధిని అతని అధిపతిగాను సాదోకును యాజకునిగాను అభిషేకించిరి.

1dina 29:22 aa dinamuna vaaru yehOvaa sannidhini bahu saMtOshamutO annapaanamulu puchchukoniri. daaveedu kumaaruDaina solomOnunaku reMDavasaari paTTaabhishaekamuchaesi, yehOvaa sannidhini atani adhipatigaanu saadOkunu yaajakunigaanu abhishaekiMchiri.

1దిన 29:23 అప్పుడు సొలొమోను తన తండ్రియైన దావీదునకు మారుగా యెహోవా సింహాసనమందు రాజుగా కూర్చుండి వర్ధిల్లుచుండెను. ఇశ్రాయేలీయులందరును అతని యాజ్ఞకు బద్ధులైయుండిరి.

1dina 29:23 appuDu solomOnu tana taMDriyaina daaveedunaku maarugaa yehOvaa siMhaasanamaMdu raajugaa koorchuMDi vardhilluchuMDenu. iSraayaeleeyulaMdarunu atani yaaj~naku baddhulaiyuMDiri.

1దిన 29:24 అధిపతులందరును యోధులందరును రాజైన దావీదు కుమారులందరును రాజైన సొలొమోనునకు లోబడిరి.

1dina 29:24 adhipatulaMdarunu yOdhulaMdarunu raajaina daaveedu kumaarulaMdarunu raajaina solomOnunaku lObaDiri.

1దిన 29:25 యెహోవా సొలొమోనును ఇశ్రాయేలీయులందరి యెదుటను బహుగా ఘనపరచి, అతనికి ముందుగా ఇశ్రాయేలీయులను ఏలిన యే రాజునకైనను కలుగని రాజ్యప్రభావమును అతని కనుగ్రహించెను.

1dina 29:25 yehOvaa solomOnunu iSraayaeleeyulaMdari yeduTanu bahugaa ghanaparachi, ataniki muMdugaa iSraayaeleeyulanu aelina yae raajunakainanu kalugani raajyaprabhaavamunu atani kanugrahiMchenu.

1దిన 29:26 యెష్షయి కుమారుడైన దావీదు ఇశ్రాయేలీయులందరి మీద రాజైయుండెను.

1dina 29:26 yeshshayi kumaaruDaina daaveedu iSraayaeleeyulaMdari meeda raajaiyuMDenu.

1దిన 29:27 అతడు ఇశ్రాయేలీయులను ఏలిన కాలము నలువది సంవత్సరములు; హెబ్రోనులో ఏడు సంవత్సరములును, యెరూషలేములో ముప్పది మూడు సంవత్సరములును అతడు ఏలెను.

1dina 29:27 ataDu iSraayaeleeyulanu aelina kaalamu naluvadi saMvatsaramulu; hebrOnulO aeDu saMvatsaramulunu, yerooshalaemulO muppadi mooDu saMvatsaramulunu ataDu aelenu.

1దిన 29:28 అతడు వృద్ధాప్యము వచ్చినవాడై ఐశ్వర్య ప్రభావములు కలిగి, మంచి ముదిమిలో మరణమొందెను. అతని తరువాత అతని కుమారుడైన సొలొమోను అతనికి మారుగా రాజాయెను.

1dina 29:28 ataDu vRddhaapyamu vachchinavaaDai aiSvarya prabhaavamulu kaligi, maMchi mudimilO maraNamoMdenu. atani taruvaata atani kumaaruDaina solomOnu ataniki maarugaa raajaayenu.

1దిన 29:29 రాజైన దావీదునకు జరిగినవాటన్నిటినిగూర్చియు, అతని రాజరికమంతటినిగూర్చియు, పరాక్రమమునుగూర్చియు, అతనికిని ఇశ్రాయేలీయులకును దేశముల రాజ్యములన్నిటికిని వచ్చిన కాలములనుగూర్చియు,

1dina 29:29 raajaina daaveedunaku jariginavaaTanniTinigoorchiyu, atani raajarikamaMtaTinigoorchiyu, paraakramamunugoorchiyu, atanikini iSraayaeleeyulakunu daeSamula raajyamulanniTikini vachchina kaalamulanugoorchiyu,

1దిన 29:30 దీర్ఘదర్శి సమూయేలు మాటలనుబట్టియు, ప్రవక్తయగు నాతాను మాటలనుబట్టియు, దీర్ఘదర్శి గాదు మాటలనుబట్టియు వ్రాయబడియున్నది.

1dina 29:30 deerghadarSi samooyaelu maaTalanubaTTiyu, pravaktayagu naataanu maaTalanubaTTiyu, deerghadarSi gaadu maaTalanubaTTiyu vraayabaDiyunnadi.